Crime News

# దిక్రైమ్ న్యూస్

తెలుగు దినపత్రిక

ఆదివారం, జనవరి 05, 2025 | సంపుటి - 20 | సంచిక 99 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.





## విలేకరులు కావలెను

అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న దిక్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును

దిక్రైమ్ న్యూస్ తెలుగు దినపత్రిక

రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

వివరాలకు సంప్రదించండి 6305584064


## వణికిపోతున్న ఉత్తరాది రాష్ట్రాలు

దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు

ఆలస్యంగా 250 విమానాల రాకపోకలు



2

## చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి

ఫ్లూ లక్షణాలు ఉంటే మాస్క్ ధరించాల్సిందే



హైదరాబాద్ : చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఫ్లూ లక్షణాలు ఉన్నవారు మాస్క్ ధరించాలని వైద్యారోగ్య శాఖ సూచించింది. 2

## ఎస్సీ,ఎస్టీ,ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్

గ్రామాల నుంచి పట్టణలకు పెరిగిన వలసలు

గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉంది

గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : వెనకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోలేదని ప్రధాని మోడీ విమర్శించారు. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయిందన్నారు. సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉందని ప్రధాని నరేంద్ర మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిగతా 2లో



## తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం

ప్రాథమిక స్థాయి వరకు తెలుగులోనే బోధన

తెలుగులో కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు

సినిమా పేర్లు తెలుగులో ఉండాల్సిందే

ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కిషన్ రెడ్డి

మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలోనే విద్య ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో రెండో రోజు ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర తెచ్చిన కొత్త విద్యా విధానాన్ని రాష్ట్రాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్ : కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో జరగాలని డిమాండ్ చేశారు. సినిమాల పేర్లు కూడా తెలుగులోనే ఉండాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సమాఖ్య మహాసభలకు హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నిర్వహకులు సన్మానించారు. మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగలమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. పిల్లలతో రోజూ బాల సాహిత్యం చదివించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిజిటల్ విభాగంలో తెలుగు భాష క్రోఢీకరించి భావితరాలకు అందించాలన్నారు. డిజిటల్ రంగంలో మాతృ భాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలని పేర్కొన్నారు. మిగతా 2లో

## పోలవరంతో భద్రాచాలనికి ముప్పు

### ఐఐటి హైదరాబాద్ బృందంతో అధ్యయనం

బనకచర్లకు అనుమతులు లేవన్న అధికారులు

అవసరమైతే గోదావరి బోర్డుకు ఫిర్యాదు

ఉన్నతాధికారులతో సిఎం రేవంత్ సమీక్ష






హైదరాబాద్ :

పోలవరం ప్రాజెక్టు కారణంగా తెలంగాణపై పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ఐఐటీ హైదరాబాద్ బృందంతో అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ఐఐటీ హైదరాబాద్ బృందంతో సమన్వయం చేసుకునేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. భద్రాచలం ఆలయానికి ముప్పు ఏర్పడే అవకాశా లపైనా ఈ బృందం అధ్యయనం చేయనుంది. 2022లో వచ్చిన వరదల వల్ల భద్రాచలం ముంపునకు గురైందని, 27 లక్షల క్యూసె క్కుల వరద నీరు వచ్చిందని అధికారులు సీఎం దృష్టికి తసుకెళ్లారు. ఏపీ ప్రభుత్వం కొత్తగా బనకచర్ల ప్రాజెక్టు చేపడుతోందని..ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు వివరించారు. తెలంగాణ అభ్యంతరాలను ఏపీ సీఎస్‌కు తెలపాలని, అవసరమైతే గోదావరి బోర్డు, కేంద్ర జలశక్తిశాఖకు లేఖలు రాయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. 2లో

## బుద్ధభవన్ వేదికగా వినతుల స్వీకరణ

ఇకపై ప్రతి సోమవారం నగర ప్రజల నుంచి ఫిర్యాదులు

హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం



2

## చీటింగ్ అంటేనే కాంగ్రెస్



హైదరాబాద్ : కాంగ్రెస్ అంటేనే చీటింగ్ అని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పునాదులే మోసం మీద నిర్మించబడ్డాయని విమర్శించారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అర్ధ శతాబ్దం పాటు కాంగ్రెస్ పార్టీనే పాలించిందని గుర్తు చేశారు. మిగతా 2లో

## సీఎం రేవంత్‌రెడ్డి చెంపలేసుకొని క్షమాపణ చెప్పాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్



హైదరాబాద్ : అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి లాంటి వారికి కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఏం తెలుసునని, కాళేశ్వరం గురించి అవాక్కులు, చవాక్కులు మాట్లాడినందుకు తెలంగాణ ప్రజలకు చెంపలేసుకొని క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికి మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీల నీటి తరలింపునకు జలమండలి ఆమోదం తెలిపింది. ఈ ఆమోదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత విషం చిమ్మినా.. తెలంగాణ దాహం తీరుస్తోంది మన కాళేశ్వరం అని కేటీఆర్ పేర్కొన్నారు. మల్లన్నసాగర్ వద్దని నిరాహార దీక్షలు మీరు చేసినా 2లో

## మహిళల ఆర్థిక బలోపేతానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి

వ్యాపారాలకు వీలుగా వడ్డీలేని రుణాలు

మంత్రి సీతక్క వెల్లడి



రంగారెడ్డి : సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలని నిశ్చయించుకున్నారని మంత్రి సీతక్క తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తర్వాత మహిళల అభ్యున్నతికి ఆలోచిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డిదేనని అన్నారు. మహిళా సంఘాలకు 19 రకాల వ్యాపారాలు చేసుకోవడానికి వడ్డీ లేని రుణాలు మంజూరు చేశారని మంత్రి సీతక్క పేర్కొన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో మంత్రి సీతక్క పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ. 35 కోట్లతో పలు రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. మహిళ సాధికరితకు రూ. 80 కోట్ల నిధులు మంజూరు చేశారు. మంత్రి వెంట స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఉన్నారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళలు ఎదుగుతుంటే బీఆర్ఎస్ నాయకులు కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నారని దుయ్యబట్టారు. ఒక్క చీర ఇచ్చి వందల సార్లు చెప్పుకున్న ఘనత బీఆర్ఎస్ పార్టీ నాయకులది అని ఆరోపించారు. మిగతా 2లో

## చైనాలో హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తి

ఇప్పటివరకు రాష్ట్రంలో హెచ్‌ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదని వైద్యారోగ్య శాఖ తెలిపింది. జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నవారు సమూహాలకు దూరంగా ఉండాలని సూచించింది. హెచ్‌ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (అఆఅ) ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారిన పడే అవకాశాలు ఎక్కువ.

## వణికిపోతున్న ఉత్తరాది రాష్ట్రాలు

న్యూఢిల్లీ : చలి తీవ్రతకు ఉత్తర భారతం వణుకుతోంది. ఢిల్లీ సహా హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, బీహార్ రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. దీంతో దట్టమైన పొగ మంచు కమ్మేసింది. పొగమంచు కారణంగా విమాన, రైలు సర్వీసులకు ఆటంకం ఏర్పడింది. దట్టమైన పొగమంచు కారణంగా ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో విజిబిలిజీ జీరోకు పడిపోయింది. దీంతో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌కు రాకపోకలు సాగించే దాదాపు 250 విమానాలు ఆలస్యమయ్యాయి. 40 విమానాలను అధికారులు రద్దు చేశారు. మరికొన్నింటిని దారి మళ్లించినట్లు అధికారులు తెలిపారు. స్పైస్‌జెట్, ఇండిగో, ఎయిర్ ఇండియా సహా పలు విమానయాన సంస్థలు తమ ప్రయాణికులకు అడ్వైజరీ జారీ చేశాయి. ఇక కోల్‌కతా విమానాశ్రయంలో 40 విమాన సర్వీసులు ఆలస్యం అయ్యాయి. మరో ఐదు విమానాలను రద్దు చేసినట్లు ఫ్లైట్ మానిటరింగ్ ప్లాట్‌ఫాం ఫ్లైట్‌రాడార్ తెలిపింది. చండీగఢ్, అమృత్‌సర్, ఆగ్రా సహా ఉత్తరాదిలోని ఇతర విమానాశ్రయాల్లోనూ ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి. ఆయా విమానాశ్రయాల్లో విజిబిలిటీ జీరోగా నమోదైంది. మరోవైపు రైలు సర్వీసులకు కూడా తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రస్తుత సమాచారం ప్రకారం.. వివిధ ప్రాంతాల నుంచి ఢిల్లీకి వచ్చే 50కిపైగా రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. న్యూఢిల్లీ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ (22436) దాదాపు నాలుగు గంటల కంటే ఎక్కువ ఆలస్యంగా నడుస్తోంది. వారణాసి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ 14 గంటలు, మరో న్యూఢిల్లీ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఎనిమిది గంటల 17 నిమిషాలు, ఆనంద్ విహార్ టెర్మినల్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఏడు గంటలకు పైగా ఆలస్యంగా నడుస్తోంది. దట్టమైన పొగమంచు కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, లక్నో, ఆగ్రా, కర్నాల్, ఘజియాబాద్, అమృత్‌సర్, జైపూర్ సహా ఇతర ప్రాంతాల్లోని ప్రధాన నగరాల్లో దృశ్యమానత దారుణంగా పడిపోయింది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. పలు చోట్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది.

# ఎట్టకేలకు బాలికల ఆచూకీ లభ్యం

### ఉచిత బస్సు కావడంతో సరదాగా షికార్లు
### సెల్‌ఫోన్ ఆధారంగా ఆచూకీ గుర్తింపు

నిజామాబాద్ : అదృశ్యమైన నవీపేట బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినుల ఆచూకీ ఎట్టకేలకు లభించింది. సెల్‌ఫోన్ ఆధారంగా వారిని గుర్తించారు. దీంతో తల్లిదండ్రుడు ఊపిరి పీల్చుకున్నారు. ఉచిత ప్రయాణం కావడంతో ఆర్టీసీ బస్సు ఎక్కిన బాలికలు నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, కరీంనగర్ ప్రాంతాల్లో చక్కర్లు కొట్టారు. ఓ విద్యార్థిని వద్ద ఉన్న సెల్ ఫోన్ ఆధారంగా వారిని ట్రాక్ చేసిన పోలీసులు ఎట్టకేలకు కేసును ఛేదించారు. వారిని సురక్షితంగా కాపాడి తల్లిదండ్రులకు అప్పగించారు. కాగా, ఒకేసారి బాలికలు తప్పిపోవడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కేసును సవాల్‌గా తీసుకున్న నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై వినయ్ చాకచక్యంగా పరిష్కరించారు. నిజామాబాద్ జిల్లా నవీపేట మండల కేంద్రానికి చెందిన ముగ్గురు విద్యార్థినిలు స్థానికంగా ఉన్న బాలిక ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. నూతన సంవత్సరం కావడంతో పలు ప్రాంతాలకు వెళ్లి చూసొద్దామని ఆ ముగ్గురు స్నేహితురాళ్లు ఎ÷–లాన్ చేశారు. అనుకున్నదే తడవుగా ఈనెల 2న(గురువారం) ఉదయం పాఠశాలకు వెళుతున్నామని చెప్పి ఇంట్లో నుంచి వచ్చేశారు. ఆ తర్వాత పాఠశాలకు వెళ్లకుండా బోధన్ బస్సు ఎక్కి వెళ్లిపోయారు. అయితే స్కూల్‌కి రాకపోవడంతో పాఠశాల సిబ్బంది బాలికల తల్లిదండ్రులకు ఫోన్ చేసి విషయం చెప్పారు. ఉదయాన్నే బయలుదేరి పాఠశాలకు వచ్చారని తల్లిదండ్రులు చెప్పగా.. ఇక్కడికి రాలేదంటూ వారు సమాధానం ఇచ్చారు. మేరకు బాలికల కోసం వారివారి తల్లిదండ్రులు తీవ్రంగా గాలించారు. గురువారం సాయంత్రం వరకూ వారి ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. దీంతో అదృశ్యం కేసు నమోదు చేసిన పోలీసులు బాలికల కోసం తీవ్ర గాలింపు చర్యలు చేపట్టారు. మరోవైపు విద్యార్థులు పలు ప్రాంతాలను చుట్టేసేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని వాడుకున్నారు. ముందుగా వారు నవీపేట నుంచి బోధన్ వెళ్లారు. అనంతరం బోధన్ నుంచి నిజామాబాద్, కామారెడ్డి, ఆర్మూర్ ప్రాంతాలకు వెళ్లారు. అదే రోజు సాయంత్రం నవీపేటకు చేరుకున్నారు. అయితే మళ్లీ వాళ్లు ఆటోలో నిజామాబాద్ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఓ బాలిక మాత్రం తాను రానని చెప్పి ఇంటికి వెళ్లిపోయింది. ఇంటికి తాళం వేసి ఉండడంతో ఆ విద్యార్థిని తన స్నేహితురాళ్లకు ఫోన్ చేసింది. తాము నిజామాబాద్‌లో ఉన్నట్లు చెప్పగా తిరిగి అక్కడికి వెళ్లిపోయింది. అయితే బాలిక అక్కడికి వెళ్లే సరికి మిగతా ఇద్దరూ అక్కడ లేరు. దీంతో విద్యార్థిని నిజామాబాద్ బస్టాండ్‌లోనే ఉండిపోయింది. అప్పటికే వీరి కోసం గాలిస్తున్న పోలీసులకు ఈ చిన్నారి కనిపించింది. వెంటనే ఆమెను రక్షించి అసలేం జరిగిందంటూ ఆరా తీశారు. దీంతో జరిగిన విషయం పోలీసులకు చెప్పింది. బాలిక ఇచ్చిన సమాచారం ఆధారంగా మిగతా ఇద్దరి కోసం పోలీసులు గాలించారు. ఓ విద్యార్థిని వద్ద సెల్ ఫోన్ ఉన్నట్లు తెలుసుకుని దాన్ని ట్రాక్ చేశారు. దీంతో వారు కరీంనగర్ నుంచి నిజామాబాద్ వస్తున్నట్లు తెలుసుకున్నారు. శుక్రవారం సాయంత్రం వారు బస్టాండ్‌కు రాగానే అదుపులోకి తీసుకున్నారు. అయితే తాము గురువారం రాత్రంతా కరీంనగర్ బస్టాండ్‌లో ఉన్నట్లు విద్యార్థినిలు చెప్పారు. అనంతరం ముగ్గురికీ కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీసులు.. తల్లిదండ్రుల వద్ద వారిని చేర్చారు. దీంతో కథ సుఖాంతం అయ్యింది.

## తిరుమలలో ఏకాదశి ఏర్పాట్లు

### మైసూర్ తరహాలో లైటింగ్ ముస్తాబు

తిరుమల : వైకుంట ఏకాదశి సందర్భంగా ఈనెల 10 నుంచి తిరుమలలో ప్రారంభం కానున్న వైకుంఠ ద్వారా దర్శనానికి అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. ముందెన్నడూ లేనివిధంగా 9 రోజుల పాటు ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేయడంతో సామాన్య భక్తులకు పాటు సులభతరంగా వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు సన్నహాలు చేస్తున్నారు. ఈసారి ప్రసిద్ధ మైసూర్ దసరా ఉత్సవాలలో పుష్ప,విద్యుత్ దీపాలంకరణలు అందించే మైసూర్ నిపుణులు తిరుమల, తిరుపతిలలో విద్యుత్ , ప్రత్యేకమైన పౌరాణిక పాత్రలతో కూడిన పూల అలంకరణలు ఏర్పాటు చేయనున్నారు.ఏకాదశి పర్వదినంపై మాస్టర్ డాక్యుమెంట్‌ను రూపొందించారు. ఇది ప్రస్తుత భవిష్యత్తు సంవత్సరాలకు అవసరాలకు అనుగుణంగా పనిచేసేందుకు టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి సుదీర్ఘంగా సమీక్షించారు. తిరుపతి , తిరుమలలో ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీ, శ్రీవారి ఆలయంలో కైంకర్యాల నిర్వహణ, భక్తుల భద్రత, దర్శనం, వసతి, పార్కింగ్ సౌకర్యాలు, ట్రాఫిక్ నిర్వహణ, అన్నప్రసాదం, ఇతర ప్రధాన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో సీఈ సత్యనారాయణ, ఐటీ జీఎం శేషారెడ్డి, తిరుమల అడిషనల్ ఎస్పీ రామకృష్ణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్

దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజ సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలే గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయని చెప్పుకొచ్చారు. ఇక, మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ సర్కార్ కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేసేందుకు సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరం. ఇక, కరోనా సమయంలో భారత్‌లోని మారుమూల గ్రామల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇక, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను మారుమూల గ్రామాలకు అనుసంధానం చేశామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలిమెడిసిన్ సౌకర్యాలను పొందుతున్నారని చెప్పుకొచ్చారు. అలాగే, పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు, మౌలిక వసతులు అందిస్తున్నాం.. పీఎం-కిసాన్ పథకం ద్వారా, రైతులకు కేంద్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందిస్తుంది.. అలాగే, తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల వల్ల గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిపోయిందని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తంచేశారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో భారత్‌లోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొంటారని ప్రపంచ దేశాలు అనుమానం వ్యక్తంచేసినట్లు మోదీ పేర్కొన్నారు. కానీ తమ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుందన్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను గ్రామాలకు అనుసంధానించామని వెల్లడించారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలిమెడిసిన్ సౌకర్యాలను సైతం పొందుతున్నారన్నారు. పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు, మౌలిక వసతులు అందిస్తున్నామని మోదీ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల మూలంగా గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిందని వెల్లడించారు.

# బుద్ధభవన్ వేదికగా వినతుల స్వీకరణ

హైదరాబాద్ : ఇకపై ప్రతి సోమవారం నగర ప్రజల నుంచి ఫిర్యాదులు, సలహాలు స్వీకరించాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఫిర్యాదు చేసే ముందు పూర్తి ఆధారాలు, వివరాలతో రావాలని రంగనాథ్ సూచించారు. ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే 040-29565758, 040-29560596 నంబర్లను సంప్రదించాలన్నారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రంగనాథ్ వెల్లడించారు. ప్రభుత్వ పార్కులు, స్థలాలు, చెరువులకు సంబంధించి ఆక్రమణల పై నేరుగా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించనున్నారు. ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ప్రజావాణి నిర్వాహించనున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదుకు సంబంధిత ఆధారాలతో రావాలని హైడ్రా కమిషనర్ సూచించింది. మొదటగా వచ్చిన 50 మంది ఫిర్యాదుదారులకు టోకెన్స్ ఇచ్చి.. టోకెన్ ప్రకారం ఫిర్యాదులు స్వీకరిస్తామని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఇకపోతే హైదరాబాద్ మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కన్నెర్ర జేశారు. జీహెచ్ఎంసీ నోటీసులు, హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా అయ్యప్ప సొసైటీలోని వంద అడుగుల రోడ్డును ఆనుకొని 5 అంతస్తుల భవనాన్ని అక్రమంగా నిర్మిస్తున్నారంటూ హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో రంగనాథ్ అక్కడికి వెళ్లి పరిశీలించగా.. 684 గజాల స్థలంలో సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 5 అంతస్తుల్లో భవనం నిర్మాణంలో ఉంది. జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ అధికారులు ఇచ్చిన షోకాజు నోటీసులతో పాటు హైకోర్టు ఉత్తర్వులను పరిశీలించారు. అక్రమ కట్టడమని హైకోర్టు నిర్ధరించాక కూడా కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా భవనాన్ని నిర్మించడాన్ని హైడ్రా కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. పూర్తి వివరాలు పరిశీలించాక ఆ భవనంపై చర్యలు తీసుకుంటామని రంగనాథ్ స్పష్టం చేశారు. హైకోర్టు ఆర్డర్ ఆధారంగా గతేడాది మార్చిలో బిల్డింగ్ కొంతభాగాన్ని జీహెచ్ఎంసీ కూల్చేసింది. ఇవేవీ పట్టించుకోకుండా కొనసాగుతున్న ఈ బిల్డింగ్‌ను కూల్చేయాలని హైడ్రా నిర్ణయం తీసుకుంది.

# అనారోగ్యంతో తల్లి మృతి

### తట్టుకోలేక తనయుడి ఆత్మహత్య

హైదరాబాద్ : హైదరాబాద్ లాలాగూడ పీస్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. తల్లి మృతిని చూసి తట్టుకోలేక కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆరోగ్యం బాగా లేక తల్లి లక్ష్మి మృతి చెందింది. తల్లి మృతిని చూసి తట్టుకోలేక కుమారుడు అభినయ్ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తమ చావుకు ఎవరూ కారణం కాదంటూ సూసైడ్ లెటర్ రాశాడు. అయితే.. రెండు రోజులుగా తల్లి, కుమారుడి మృతదేహాలు గదిలోనే ఉన్నాయి. ఈ క్రమంలో.. దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. తల్లి, కుమారుడు లాలాగూడలో 8 సంవత్సరాల నుండి అద్దెకు నివాసం ఉంటున్నారు. కాగా.. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. శనివారం వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి.. లాలాపేటలోని వినోభానగర్ ప్రాంతానికి చెందిన లక్ష్మి(52) అభినయ్ (20) లు తల్లీకొడుకులు. వీరిద్దరు ఎనిమిది సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివాసముంటున్నారు. తల్లి కేన్సర్ పేషెంట్ కావడంతో ఆమె కుమారుడు అభినయ్ డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. తల్లి ఆనారోగ్యానికి మందుల ఖర్చుకు, కాలేజీ ఫీజుకై చేతికి దొరికిన పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మధ్యాహ్నం సమయంలో ఇంట్లో నుంచి దుర్వాసన వస్తుండడంతో ఇంటి యజమాని బ్రహ్మజీ సదరు ఇంటి తలుపులు ఎంత కొట్టినా ఎవ్వరూ కూడా తెరవకపోవడంతో స్థానిక లాలాగూడ పోలీసులకు సమాచారం అందించాడు బ్రహ్మజీ. యజమాని ఫిర్యాదుతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తలుపులు బద్దలుగొట్టి చూడగా.. అబినయ్ సీలింగ్ ఫ్యాన్ కు ఉరేసుకొని కనిపించాడు. లోపలికి వెళ్లి చూడగా బెడ్ రూమ్ లో తల్లి కూడా మరణించి ఉన్నట్లు గమనించారు పోలీసులు. ఈ క్రమంలో పోలీసులు ఇంటిని పరిశీలించగా మృతురాలు లక్ష్మికి సంబంధించిన మెడికల్ రిపోర్ట్ తో పాటు అభినయ్ రాసిన ఒక సూసైడ్ నోట్ కనిపించినట్లు తెలిపారు. అందులో 'నాకు మా అమ్మకు ఆరోగ్య సమస్యలున్నాయి. నాకు తండ్రి కూడా లేడు... మా బంధువుల కోసం వెతక్కండి. ఐ యామ్ సారీ' అని ఇంగ్లీష్ రాసుందని తెలిపారు పోలీసులు. కాగా, తల్లి లక్ష్మి అనారోగ్యంతో చనిపోవడంతో అది తట్టుకోలేక అబినయ్ ఆత్మహత్య చేసుకొని ఉంటాడని పోలీసులు బావిస్తున్నారు. వీరు మృతి చెంది రెండ్రోజులు కావచ్చని భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.

## ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిఆర్ఎస్ కుట్రలు

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ : ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు బిఆర్ఎస్ చేసిందని, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వీరి విషయంలో సిఎం రేవంత్ ఉదారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తానైతే క్షమించే వాడిని కాదన్నారు. ల÷తు భరోసా పథకం ప్రారంభించడంలో తమ ప్రభుత్వం నిబద్ధత చూపుతుంటే, కేటీఆర్ తన స్థాయిని దిగజార్చి అసభ్యకర వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి విషయంలో సీఎం రేవంత్ రెడ్డి సౌమ్యంగా వ్యవహరిస్తున్నారని, ఆ స్థానంలో తాను ఉంటే వారిని క్షమించేవాడిని కాదని ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణ రాజకీయ వ్యవస్థలో బీఆర్ఎస్ కుట్రలు జరిగినట్లు కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలను కూలగొట్టి, అధికారాన్ని సుస్థిరం చేసుకోవడంలో బీఆర్ఎస్ మాస్టర్ ప్లాన్ అమలు చేసినట్లు ఆరోపించారు. తన ప్రభుత్వానికి పచ్చ జెండా చూపిన ప్రజలు ఇప్పుడు ఆ కుట్రలపై ప్రశ్నిస్తారని రాజగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సంచలన వ్యాఖ్యలు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. బీఆర్ఎస్ నేతలు, ముఖ్యంగా కేసీఆర్, కేటీఆర్ పై చేసిన ఈ ఆరోపణలకు ప్రతిస్పందన ఎలా ఉంటుందనేది చూడాల్సి ఉంది. తెలంగాణ రాజకీయాల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం కక్షసాధింపుల రాజకీయాలకు దూరంగా ఉంటుందని స్పష్టం చేశారు. కానీ గతంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పక్షపాత చర్యలకు పాల్పడి, ప్రతిపక్షాలను పూర్తిగా క్షీణింపజేసే కుట్రలకు తెరతీసిందని ఆరోపించారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను ప్రలోభాలపాలుచేసి తమ పార్టీలోకి చేరుస్తూ ప్రజాస్వామ్య విలువలను తుంగతీసిందని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నేతలు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్నారని, వారికి ప్రజలు సమాధానం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని పేర్కొన్నారు. రానున్న కాలంలో బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్‌తోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి జైలు పాలవుతారని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ఢిల్లీ ఎన్నికల కోసం 29మందితో బిజెపి జాబితా

### సిఎం అతిషిపై బరిలో రమేశ్ బిధూరి

న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీ 29 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను విడుదల చేసింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషిపై కల్కాజీ స్థానం నుంచి ఆప్ అభ్యర్థి రమేష్ బిధూరిని బీజేపీ నిలబెట్టింది. ఈ జాబితాలో బీజేపీ న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానం నుంచి పర్వేష్ వర్మను బరిలోకి దింపింది. ఆప్ అభ్యర్థి అరవింద్ కేజ్రీవాల్‌పై పర్వేష్ వర్మ పోటీ చేయనున్నారు. ఈ స్థానంలో సందీప్ దీక్షిత్‌ను కాంగ్రెస్ బరిలోకి దింపింది. మరోవైపు దుష్యంత్ గౌతమ్ కరోల్ బాగ్ నుంచి, మంజిందర్ సింగ్ సిర్సా రాజౌరీ గా÷–డ్గ÷న్ నుంచి, కైలాష్ గెహ్లాట్ బిజ్వాసన్ నుంచి పోటీ చేయనున్నారు. కరోల్ బాగ్ నుంచి దుష్యంత్ గౌతమ్, రాజౌరీ గా÷–డ్గ÷న్ నుంచి మంజిందర్ సింగ్ సిర్సా, బిజ్వాసన్ నుంచి కైలాష్ గెహ్లాట్, గాంధీ నగర్ నుంచి అరవిందర్ సింగ్ లవ్లీ సహా పలువురికి టిక్కెట్లు ఇవ్వబడ్డాయి. ముఖ్యమంత్రి అతిషిపై కల్కాజీ స్థానం నుంచి కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు అల్కా లాంబా పోటీ చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ హైకమాండ్ శుక్రవారం ప్రకటించింది. అల్కా కాంగ్రెస్‌ను వీడి 2013లో ఆప్‌లో చేరి 2015లో చాందినీ చౌక్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే 2019లో మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. గత ఎన్నికల్లో చాందినీ చౌక్ నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ 48 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ముందుగా రెండు జాబితాలను విడుదల చేసి 47 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాపై జంగ్‌పురా నుంచి ఫర్హాద్ సూరీని కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించింది. కాగా, బీజేపీ సర్దార్ తర్విందర్ సింగ్ మార్వాను రంగంలోకి దించింది.

# పోలవరంతో భద్రాచాలనికి ముప్పు

ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ పైన పడే ప్రభావంపై ఐఐటీ హైదరాబాద్ టీంతో నివేదిక తయారు చేయించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేయాలని తెలిపారు. ఐఐటీ హైదరాబాద్ టీంతో కో ఆర్డినేషన్ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ పైన ఇటీవల ఏపీ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని తెలిపారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు తెలియజేశారు.

## తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం

'వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కథలు, వ్యాసాలు ఆడియో రూపంలో అందుబాటులో ఉన్నాయి. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించుకోవాలన్నారు. బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలి. పాలన, అధికార వ్యవహారాలు తెలుగులో జరగాలి. కొత్త సాంకేతికత, కార్యక్రమాలను మాతృభాషలోనే చేపట్టాలి. వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉంది. 70 శాతం ఆంగ్ల పదాలే ఉన్నాయి. మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి కనినిస్తోందని అన్నారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలో విద్య ఉండాలి. కేంద్రం తెచ్చిన కొత్త విధానాన్ని అమలు చేయాలి. ప్రాంతీయ భాష పరిరక్షణకు పెద్దల సహకారం కావాలి. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో ఉండాలి. కోర్టు తీర్పులు, సినిమాల పేర్లు తెలుగులో ఉండాలని కిషన్ రెడ్డి అన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చెంపలేసుకొని క్షమాపణ చెప్పాలి

నేడు మహనగర దాహార్తి తీరుస్తున్న వరప్రదాయిని మల్లన్నసాగర్ అని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనికి రాదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసినా.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇప్పుడైనా చెంపలేసుకొని తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పు అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. కాళేశ్వరం కూలిపోయిందని కాకమ్మ కథలు చెప్పావు. లక్ష కోట్ల నష్టం వాటిల్లిందని అబద్ధపు ప్రచారాలు చేశావు.. అధికారం కోసం కాళేశ్వరాన్ని నిందించినా.. నేడు ప్రజల దాహార్తి తీర్చే ఏకైక అస్త్రం కాళేశ్వరం అయిందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## మహిళల ఆర్థిక బలోపేతానికి సిఎం రేవంత్ రెడ్డి కృషి

రైతులకు 21 వేల కోట్లు రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో గుట్టలకు, రోడ్లకు రైతు బంధు ఇచ్చారు.. బీఆర్ఎస్ చేసిన అప్పుల వల్ల ప్రభుత్వం పై 24 వేల కోట్లు భారం పడిందని అన్నారు. మరోవైపు.. కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలపై బురద జల్లుతున్నరన్నారు. మహిళలు తలుచుకుంటే ఇంటినే కాదు, సమాజాన్ని, దేశాన్ని సైతం ఏలగలరని మంత్రి సీతక్క తెలిపారు.

## చీటింగ్ అంటేనే కాంగ్రెస్


కానీ పేదలకు చేసిందేమీ లేదని అన్నారు. ప్రతి దినం గడిచేందుకు పేదలు ప్రభుత్వాలపై ఆధారపడుతూనే ఉన్నారన్నారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్లను కూడా కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలో పాటు మైనార్టీలకు అనేక మోసపూరిత హామీలిచ్చిందని, ఈ వర్గాలను ప్రయోజకులుగా తీర్చిదిద్దలేదన్నారు. ప్రతి స్కామ్‌లో కాంగ్రెస్ హస్తం ఉంటుందని ఎద్దేవా చేశారు. అమృత్ గేట్ నుంచి కోల్ గేట్ వరకు అన్ని కుంభకోణాలే. ఈ స్కామ్‌లకు పాల్పడింది అగ్రవర్ణ ధనికులే కాదా అని ప్రశ్నించారు. కుంభకోణాలు చేసేందుకు నిరుపేదలను ఉపయోగించుకున్నా రన్నారు. అంబేద్కర్, జగ్జీవన్ రామ్, బీపీ మండల్, పీవీ నరసింహారావు, వీపీ సింగ్, షెల్జా, కాకా కాల్కేకర్‌తో పాటు జస్టిస్ మురలీధర్ రావు లాంటి వారిని మోసం చేసింది కాంగ్రెస్ పార్టీనే.. ఈ జాబితాలో ఇంకా ఎంతో మంది ఉన్నారన్నారు. ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. నేటి బీజేపీని సృష్టించడం వెనుకాల కాంగ్రెస్ పార్టీ నేతలే ఉన్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు.






ఎదురుదాడి రాజకీయాలు తప్ప మరేది కానరావడం లేదు. ఏపిలో కూడా జగన్ ఇదే తరహాలో విమర్శలకు దిగుతున్నారు. అధికారం కోల్పోయిన జగన్, కెసిఆర్ ఇద్దరు కూడా ఇప్పుడు తమ అవినీతి బయటపడకుండా, కేసులు ముందుకు రాకుండా తంటాలు పడుతున్నారు. అయితే ఇవేవీ ఆగే సూచనలు కనిపించడం లేదు. ఈ లోపు ఈ ఫార్ములా కార్ రేస్ కేటిఆర్‌కు ఉచ్చు బిగిస్తోంది. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణను అప్పులకుప్పగా చేసి పోయారు. అప్పులకు వడ్డీలు కట్టుకునే దుస్థితి ఇప్పుడు కాంగంరెస్‌కు చుట్టుకుంది. రైతుబంధు పేరుతో వేలకోట్లు దోచిపెట్టారు. ధరణి పేరుతో భూములన్నీ మాయం చేశారు. కాళేశ్వరంతో ప్రజాధనం వృధా చేశారు. ఇవన్నీ కూడా కళ్ల ముందు కనిపిస్తున్నాయి. కానీ ఇప్పుడు వాటిని వదిలి ఎదురుదాడి చేయడం, విమర్శలు చేయడం అలవాటుగా చేసుకున్నారు. బిసిల గురించి కవిత తదితరులంతా గగ్గోలు పెడుతున్న తీరు ప్రజల్లో అసహ్యం కలిగిస్తోంది. పదేళ్ల పాలనలో సర్వ వ్యవస్థలను భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్ కుటుంబం ఇప్పుడు నీతి వాక్యాలు వల్లిస్తోంది. హాస్టళ్ల గురించి మాట్లాడు తున్నారు. హాస్టళ్లు బాగు చేసివుంటే ఇప్పుడే ఎందుకు సమస్యలు వచ్చి పడ్డాయో బిఆర్ఎస్ నేతలు చెప్పాలి. ప్రాజెక్టులను పూర్తి చేస్తే నీటి సమస్యలు ఎందుకు వస్తున్నాయో కెసిఆర్ కుటుంబం చెప్పాలి. ఇప్పటికే పార్టీలో ఉన్న అనేకమంది నేతలు ఇక లాభం లేదని పక్కచూపులు చూస్తున్నారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో ప్రభుత్వానికి కూడా పెద్దగా కార్యక్రమాలు చేపట్టే వీలు లేకుండా పోయింది. అసెంబ్లీలో కెటిఆర్, హరీష్ రావులు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడి పరువు పోగొట్టుకుంటున్నారు. గతంలో విపక్ష కాంగ్రెస్‌కు అసలు మాట్లాడే అవకాశం ఇవ్వలేదన్నది మరచి పోయారు. ఇకపోతే ఇప్పుడు బిఆర్ఎస్‌ను బొందపెట్టడమే లక్ష్యంగ కాంగ్రెస్ బిజెపిలు




పావులు కదుపుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు కొందరు జారుకున్నారు. కెసిఆర్ కుటుంబ అవినీతిపై చర్చిస్తున్నారు. ఈ కార్ రేసింగ్‌లో ఇడి విచారణను కెటిఆర్ ఎదుర్కోవాల్సి ఉంది. అధికారంలో లేకున్నా ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా నిలబడి తిరిగి అధికారం దక్కించుకుంది. పదేళ్లు అధికారంలో ఉన్నా కుటుంబ పాలన వల్ల బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అనేక అక్రమాలను మూటకట్టుకుంది. అవే ఇప్పుడు యమపాశాలై వెన్నాడు తున్నాయి. ఓటమి తరవాత ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైసిపి ఒకే తరహా డ్రామాలు ఆడుతున్నాయి. ఎమ్మెల్యేలను లేదా ఎంపిలను లేదా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను చేర్చుకోవడంలో తెలంగాణలో పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు ఆధిపత్యం లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక సర్పంచ్ సీట్లు గెలిస్తేనే.రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేసీఆర్ రంగంలోకి దిగాలని కోరుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కీలకంగా వ్యవహరిస్తారని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. అసెంబ్లీ ద్వారా వచ్చిన అవకాశాన్ని కెసిఆర్ వదులుకున్నారు. రైతుల పార్టీ బీఆర్ఎస్ అని చెప్పేందుకు రైతుబంధు గురించి మాట్లాడుతున్నారు. కానీ అప్పనంగా ఖజానాను దోచిపెట్టి, అప్పులు చేసిన విషయాన్ని ఒపపుకోవడం లేదు. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని కెసిఆర్ ఎన్నికల ముందు యాత్ర ద్వారా చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. కాంగ్రెస్ పార్టీ గెలుపు అంతా సీఎం రేవంత్ రెడ్డి తన భుజాల మీద వేసుకుని 8 ఎంపి స్థానాలు గెలుచుకున్నారు. బిఆర్ఎస్‌ను పూర్తిగా దెబ్బతీసేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. అందుకే కాళేశ్వరం విచారణ సాగుతోంది. ఈ కార్ రేసింగ్‌లో ఇడి కూడా రంగంలోకి దిగింది. ఈ క్రమంలో గులాబీ పార్టీని నిలుపుకునేందుకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతారని అనుకుంటున్నా.. ఆయన సైలెంట్‌గా ఉన్నారు. ప్రత్యర్థి పార్టీ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారంటూ కాంగ్రెస్ మంత్రులు వ్యాఖ్యలు చేస్తున్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని బిజెపి, బిఆర్ఎస్‌లు ప్రచారం చేస్తున్నా అది పెద్దగా ప్రజలు పట్టించుకునే స్థియిలో లేదు. స్థానిక ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందని జోస్యం చెబుతోంది. అయితే ఈ మూడు పార్టీలు తమదైన శైలిలో మానసిక యుద్ధానికి తెర లేపాయి. ఎపిలో జగన్ ప్రభుత్వంలో బియ్యం కుంభకోణం కలకలం రేపుతోంది. పేదల బియ్యాన్ని అప్పనంగా బొక్కారు. అప్పులుచేసి వ్యవస్థలను భ్రష్టు పట్టించారు. ఇలాంటి నేతల కారణంగా ఆయా రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి.

# మునుపటి ఛరిష్మా మళ్లీ వచ్చేనా

**బిసి నినాదంతో బిఆర్ఎస్ యత్నం**

**స్థానిక ఎన్నికలు లక్ష్యంగా రాజకీయం**




హైదరాబాద్,జనవరి4 : బిఆర్ఎస్ బిసి నినాదం ఎత్తుకుంది. కవిత సవాళ్లు విసురుతోంది. ఇవి నిజమూనా..అయితే..రాజకీయాల నుంచి తప్పుకుంటానంటూ కవిత సవాళ్లు చేస్తోంది. దీంతో ఆమెపై కాంగ్రెస్ ఎదురుదాడి చేస్తోంది. పదేళ్లు బిసిలను దూరం పెట్టిన ఘనులని ఎదురుదాడితో కాంగ్రెస్ విమర్శలు చేస్తోంది. రానున్న స్థానిక ఎన్నికల్లో గెలిస్తేనే..బిఆర్ఎస్ నిలుస్తుంది. లేకుంటే ఇప్పుడున్న పరిస్థితి కన్నా దారుణంగా ఉంటుంది. అందుకే బిసి నినాదాన్ని ఎత్తుకుంది. పార్టీలో ఉండేవారు జరుకోకుండా ఉండాలన్న కసరత్తు చేస్తున్నారు. ఎదురుదాడితో పాటు, రైతు భరోసా, బిసి నినాదంతో ముందుకు సాగుతున్నారు. అయితే కెసిఆర్ మారోమారు రంగంలోకి దిగాలని కేడర్ కోరుకుం టోంది. ఉద్యమం నాటి కెసిఆర్‌ను చూస్తారని అంటు న్నా.. ఆయన పెద్దగా కదిలి రావడం లేదు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండదని, ఎన్నికల తరవాత గందరగోళం ఏర్పడుతుందని అంటున్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ, ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బిఆర్ఎస్ సిద్ధం చేస్తోంది. ప్రజల్ని మళ్లీ ఉద్యమ స్థాయిలో సిద్ధం చేయాలని కేటిఆర్ పట్టుదలగా ఉన్నారు. జనాల సమస్యలను దృష్టిలో పెట్టుకుని వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రులు కేటీయార్, హరీష్ రావులే అడపాదడపా జనంలోకి వెళుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని చూస్తుంటే బీఆర్ఎస్ అభ్యర్థులను జనాలు పట్టించుకుంటున్నట్లు లేదు. క్యాడర్ సహకారం లేకపోవడంతో నేతలు నిమిత్త మాత్రులుగా మగిలిపోతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తామన్న అంచనాలు తలకిందులు అయ్యాయి. దీంతో కారు క్యాడర్‌లో నిరూత్సాహం ఆవహించింది. దాన్ని పోగొట్టే ప్రయత్నంలో కేటీఆర్ పలు మీటింగ్‌లు పెట్టినా పెద్దగా ఫలితం రావడం లేదు. ఈ క్రమంలోనే స్థానిక ఎన్నికల తర్వాత రాష్ట్రంలో గందరగోళ రాజకీయాలు ఉంటాయని ఛోటామోటా నేతలు కార్యకర్తలకు సర్దిచెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలే సూచనలు ఉన్నట్లు చెపుతున్నారు. 104 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే బీజేపీ తన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసిందని, 64 స్థానాలున్న కాంగ్రెస్ ను కూల్చడం పెద్ద కష్టం కాదని సూత్రీకరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నేతలు కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని, రేవంత్ రెడ్డి బీజేపీలో చేరడం ఖాయమని ప్రచారం చేసారు. ఇదంతా చూస్తుంటే పార్టీ క్యాడర్ ను , లీడర్లను కాపాడుకోవడంతో పాటు కార్యకర్తలను కాపాడుకునే వ్యూహంతోనే బీఆర్ఎస్ నేతలు ఈ మైండ్ గేమ్ కు సిద్ధమయినట్లు తెలుస్తోంది.

ఎన్నికల్లో గెలవడానికి ఎలాంటి అస్త్రలనైనా ఉపయోగించేందుకు రాజకీయ పార్టీలు వెనుకాడవు. అయితే కాంగ్రెస్ పార్టీ కూలుతుందని బీజేపీ–బీఆర్ఎస్ నేతలు చెప్పడం రానున్న రోజుల్లో ఈ రెండు పార్టీల మైత్రికి ఇదేమైనా నాందియా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. బీజేపీకి ప్రధాన శత్రువు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ మాత్రమే. బీఆర్ఎస్ జాతీయ పార్టీగా రిజిస్టర్ అయినా దాని ప్రభావం జాతీయ రాజకీయాల్లో ఏ మాత్రం లేదు. కాబట్టి దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ కన్నా ప్రాంతీయ పార్టీలు ఉంటేనే బీజేపీకి లాభం. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు– మిత్రులు ఉండరన్న నానుడి బీజేపీ– బీఆర్ఎస్ కు వర్తిస్తుంది. అదే రీతిలో శత్రువు–శత్రువు మిత్రువు అన్న నానుడి కూడా ఈ రెండు పార్టీలకు వర్తిస్తుంది. ఎందుకంటే.. జాతీయ స్థాయిలో బీజేపీకి శత్రువు కాంగ్రెస్, రాష్ట్రస్థాయిలో బీఆర్ఎస్ కు శత్రువు కాంగ్రెస్. ఈ సూత్రం ప్రకారం... బీజేపీ– బీఆర్ఎస్ లు రానున్న రోజుల్లో కాంగ్రెస్‌ను గద్దె దింపే ప్రయత్నాలు చేసే అవకాశం లేకపోలేదు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ఈ రెండు పార్టీలు చేర్చుకుంటాయా లేక, బీఆర్ఎస్,బీజేపీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ చేర్చుకుని కౌంటర్ ఎటాక్ చేస్తుందా... అన్నది మాత్రం వేచిచూడాల్సిందే.

# ముక్కోటికి ఉత్తర ద్వార దర్శనం పవిత్రం



తిరుమల,జనవరి4 : ఈ ఏడాది ముక్కోటి ఏకాదశి జనవరి 10న వచ్చింది. ఆరోజున దాదాపు ప్రతి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేస్తారు. అంతే కాదు దగ్గరలో పుణ్య నదులు ఉంటే వాటిలో స్నానమాచరిస్తారు. అలా చేస్తే కోటి పుణ్యాల ఫలం దక్కుతుందని పురాణాలు చెబుతున్నాయి. సూర్య భగవానుడు ఉత్తరాయణ పుణ్య కాలానికి ముందు వచ్చే ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అంటారని పండితులు చెబుతున్నారు. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించిన తరువాత మకర సంక్రమణం మధ్యలో ముక్కోటి ఏకాదశి వస్తుంది. దీనినే వైకుంఠ ఏకాదశి అని కూడా అంటారు. ఆ రోజున అంటే జనవరి 10 వ తేదీన వైష్ణవ సంబంధ ఆలయాల్లో తెల్లవారుజామునే ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శించుకుంటారు. ముక్కోటి ఏకాదశి రోజున న వేకువజామునే లేచి, తలారా స్నానం చేసి.. ఉత్తర ద్వారం గుండా వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం సాంప్రదాయంగా వస్తోంది. హిందువులు ఆధ్యాత్మికమైన విషయాల్లో చాలా శ్రద్ధ చూపుతారు. పండుగలకు.. విశేషమైన రోజులలో ప్రత్యేకమైన పూజలు నిర్వహిస్తారు. ఇక ఏకాదశి రోజుల్లో విష్ణు సంబంధమైన ఆలయాలను సందర్శిస్తారు. ఇక ముక్కోటి ఏకాదశి అంటే వేరే చెప్పనక్కరలేదు. పురాణాల ప్రకారం మహావిష్ణువు గరుడ వాహనంపై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి వచ్చి భక్తుల కోర్కెలను తీరుస్తారు.

అందుకే ఈ ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏరాదశు లతో సమానమని పండితులు చెబుతారు. క్షీర సముద్రాన్ని మథించేటప్పుడు .. ఈ రోజునే హాలాహలం.. అమృతం పుట్టాయ ఆధ్యాత్మిక గ్రంథాల ద్వారా తెలుస్తుంది. పరమేశ్వరుడు.. హాలాహలం మింగి కంఠం దగ్గర ఉంచుకోగా... అమృతాన్ని దేవతలు అందరూ పంచుకున్నారు. అప్పటి నుంచి పరమేశ్వరుడి నీలకంఠేశ్వరుడు అని కూడా పిలవడం మొదలు పెట్టారు. విష్ణు పురాణం .. ప్రకారం.. మహా విష్ణువు ఆ రోజున వైకుంఠ ద్వారాలను తెరిచాడని పండితులు చెబుతున్నారు. ఇద్దరు రాక్షసులు.. మహా విష్ణువును దర్శించుకొనేందుకు ఎంతో కాలంగా ఆ ద్వారాల దగ్గర వేచి యున్నారట. ఆ రాక్షసులు పూర్వ జన్మలో చేసిన పాపాల వలన రాక్షసులుగా జన్మించారు. ఆ రాక్షసులు తమ పాపాలను నివృత్తి చేసి.. వైకుంఠ ప్రవేశం కల్పించాలని విష్ణుమూర్తిని కోరారు. అప్పుడు పుష్యమాసం ఏకాదశి రోజున వైకుంఠ ద్వారం తెరిచి.. వారికి ముక్తిని ప్రసాదించాడట. అందుకే ముక్కోటి ఏకాదశి రోజున వైకుంఠ ద్వారాన్ని తలపించే విధంగా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు.



# ఆర్థిక అభివృద్ధి విధానాలు మారాలి

**ఎన్‌డిఎ నేతలు కూడా చర్చించాలి**

**తీవ్ర ఆర్థిక ఒడిదుడుకుల్లో సగటు ప్రజలు**

**ఆదానీ వ్యవహారంపై నోరుమెదపని మోడీ**

న్యూఢిల్లీ,జనవరి4 :కొత్త ఏడాదిలో మరింత జోష్‌తో పనిచేస్తామని ప్రధాని ప్రకటించారు. సమిష్టిగా ముందుకు సాగుతున్నామని అంటున్నారు. అయితే ఎన్‌డిఎ పక్షాల దయాదాక్షిణ్యాల మీద మోడీ ప్రభుత్వం నడుస్తోంది. అవత కాంగ్రెస్ పార్టీ కూడా అవకాశం కోసం ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో ఎప్పుడు ఏమైనా జరగవచ్చు. మోడీ తన నిరంకుశ భావజాలం నుంచి బయటపడితేనే ఎన్‌డిఎ పక్షాలకు అనుకూలంగా ఉండగలరు. వివిధ రాష్ట్రాల్లో సమస్యలు, వాటి పనులు నెరవేర్చాల్సి ఉంటుంది. వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ తిరులేని నేతగా పాలన సాగించారు. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. ఆదానీ, అంబానీల సేవలె మునిగిపోయారనన్న విమర్శలు బలపడుతున్నాయి. తాజాగా ఆదానీ, సెబీ వ్యవహారంపై దుమారం రేగుతోంది. జెపిసి విచారణకు విపక్షాలు డిమాండ చేస్తున్నాయి. అయితే ఈ వ్యవహారాన్ని పెద్దగా పట్టించుకున్నట్లుగా కనిపించడం లేదు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నా మంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి. అయితే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 70 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉంది. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు.. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారుద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది.

# సంపాదకీయం

## ఎదురుదాడి రాజకీయాలు !

తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్‌కు ఇప్పుడు ఎదురుదాడి రాజకీయాలు తప్ప మరోటి కానరావడం లేదు. ఎపిలో కూడా జగన్ ఇదే తరహాలో విమర్శలకు దిగుతున్నారు. అధికారం కోల్పోయిన జగన్, కెసిఆర్ ఇద్దరు కూడా ఇప్పుడు తమ అవినీతి బయటపడకుండా, కేసులు ముందుకు రాకుండా తంటాలు పడుతున్నారు. అయితే ఇవేవీ ఆగే సూచనలు కనిపించడం లేదు. ఈ లోపు ఈ ఫార్ములా కార్ రేస్ కేటిఆర్‌కు ఉచ్చు బిగిస్తోంది. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణను అప్పులకుప్పగా చేసి పోయారు. అప్పులకు వడ్డీలు కట్టుకునే దుస్థితి ఇప్పుడు కాంగంరెస్‌కు చుట్టుకుంది. రైతుబంధు పేరుతో వేలకోట్లు దోచిపెట్టారు. ధరణి పేరుతో భూములన్నీ మాయం చేశారు. కాళేశ్వరంతో ప్రజాధనం వృధా చేశారు. ఇవన్నీ కూడా కళ్ల ముందు కనిపిస్తున్నాయి. కానీ ఇప్పుడు వాటిని వదిలి ఎదురుదాడి చేయడం, విమర్శలు చేయడం అలవాటుగా చేసుకున్నారు. బిసిల గురించి కవిత తదితరులంతా గగ్గోలు పెడుతున్న తీరు ప్రజల్లో అసహ్యం కలిగిస్తోంది. పదేళ్ల పాలనలో సర్వ వ్యవస్థలను భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్ కుటుంబం ఇప్పుడు నీతి వాక్యాలు వల్లిస్తోంది. హాస్టళ్ల గురించి మాట్లాడు తున్నారు. హాస్టళ్లు బాగు చేసివుంటే ఇప్పుడే ఎందుకు సమస్యలు వచ్చి పడ్డాయో బిఆర్ఎస్ నేతలు చెప్పాలి. ప్రాజెక్టులను పూర్తి చేస్తే నీటి సమస్యలు ఎందుకు వస్తున్నాయో కెసిఆర్ కుటుంబం చెప్పాలి. ఇప్పటికే పార్టీలో ఉన్న అనేకమంది నేతలు ఇక లాభం లేదని పక్కచూపులు చూస్తున్నారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో ప్రభుత్వానికి కూడా పెద్దగా కార్యక్రమాలు చేపట్టే వీలు లేకుండా పోయింది. అసెంబ్లీలో కెటిఆర్, హరీష్ రావులు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడి పరువు పోగొట్టుకుంటున్నారు. గతంలో విపక్ష కాంగ్రెస్‌కు అసలు మాట్లాడే అవకాశం ఇవ్వలేదన్నది మరచి పోయారు. ఇకపోతే ఇప్పుడు బిఆర్ఎస్‌ను బొందపెట్టడమే లక్ష్యంగ కాంగ్రెస్ బిజెపిలు పావులు కదుపుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు కొందరు జారుకున్నారు. కెసిఆర్ కుటుంబ అవినీతిపై చర్చిస్తున్నారు. ఈ కార్ రేసింగ్‌లో ఇడి విచారణను కెటిఆర్ ఎదుర్కోవాల్సి ఉంది. అధికారంలో లేకున్నా ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా నిలబడి తిరిగి అధికారం దక్కించుకుంది. పదేళ్లు అధికారంలో ఉన్నా కుటుంబ పాలన వల్ల బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అనేక అక్రమాలను మూటకట్టుకుంది. అవే ఇప్పుడు యమపాశాలై వెన్నాడు తున్నాయి. ఓటమి తరవాత ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైసిపి ఒకే తరహా డ్రామాలు ఆడుతున్నాయి. ఎమ్మెల్యేలను లేదా ఎంపిలను లేదా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను చేర్చుకోవడంలో తెలంగాణలో పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు ఆధిపత్యం లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక సర్పంచ్ సీట్లు గెలిస్తేనే.రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేసీఆర్ రంగంలోకి దిగాలని కోరుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కీలకంగా వ్యవహరిస్తారని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. అసెంబ్లీ ద్వారా వచ్చిన అవకాశాన్ని కెసిఆర్ వదులుకున్నారు. రైతుల పార్టీ బీఆర్ఎస్ అని చెప్పేందుకు రైతుబంధు గురించి మాట్లాడుతున్నారు. కానీ అప్పనంగా ఖజానాను దోచిపెట్టి, అప్పులు చేసిన విషయాన్ని ఒపపుకోవడం లేదు. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని కెసిఆర్ ఎన్నికల ముందు యాత్ర ద్వారా చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. కాంగ్రెస్ పార్టీ గెలుపు అంతా సీఎం రేవంత్ రెడ్డి తన భుజాల మీద వేసుకుని 8 ఎంపి స్థానాలు గెలుచుకున్నారు. బిఆర్ఎస్‌ను పూర్తిగా దెబ్బతీసేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. అందుకే కాళేశ్వరం విచారణ సాగుతోంది. ఈ కార్ రేసింగ్‌లో ఇడి కూడా రంగంలోకి దిగింది. ఈ క్రమంలో గులాబీ పార్టీని నిలుపుకునేందుకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతారని అనుకుంటున్నా.. ఆయన సైలెంట్‌గా ఉన్నారు. ప్రత్యర్థి పార్టీ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారంటూ కాంగ్రెస్ మంత్రులు వ్యాఖ్యలు చేస్తున్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని బిజపి, బిఆర్ఎస్‌లు ప్రచారం చేస్తున్నా అది పెద్దగా ప్రజలు పట్టించుకునే స్థియిలో లేదు. స్థానిక ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందని జోస్యం చెబుతోంది. అయితే ఈ మూడు పార్టీలు తమదైన శైలిలో మానసిక యుద్దానికి తెర లేపాయి. ఎపిలో జగన్ ప్రభుత్వంలో బియ్యం కుంభకోణం కలకలం రేపుతోంది. పేదల బియ్యాన్ని అప్పనంగా బొక్కారు. అప్పులుచేసి వ్యవస్థలను భ్రష్టు పట్టించారు. ఇలాంటి నేతల కారణంగా ఆయా రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి.

# సినిమాను రాజకీయాల్లోకి లాగిందెవరు?



రెండు మూడు రోజుల క్రితం ఒక తెలుగు సినిమా రంగ ప్రముఖుడు మాట్లాడుతూ.. సినిమాను రాజకీయాల్లోకి లాగొద్దని, కేటీఆర్ వ్యాఖ్యలు తనను బాధించాయని సెలవిచ్చారు. అల్లు అరెస్ట్ ఉదంతం, ఆ తర్వాతి పరిణామాలు, దానిచుట్టూ జరిగిన రాజకీయ సంవాదాలు గమనిస్తే సదరు ప్రముఖుడి మాటలు విడ్డూరంగా అనిపిస్తాయి. ప్రజలకు ఏమీ తెలియదని, తాము ఎంత చెప్తే అంతే అనుకుంటారని, ప్రజల జ్ఞాపకశక్తి స్వల్పమని అనుకుంటారేమో తెలియదు. కాబట్టి తమను రాజకీయాల్లోకి లాగవద్దని ఓ ప్రకటన ఇచ్చేశారు. ఆయన ప్రకటనలోని బేలతనాన్ని కాసేపు పక్కన పెడితే, ఈ సందర్భంగా అసలు సినిమాను రాజకీయాల్లోకి లాగిందెవరన్న ప్రశ్న ఉదయించక తప్పదు. ప్రత్యేకించి ఏపీ నుంచి నేటి వరకు సినిమాను రాజకీయం లాగిందా? లేదంటే రాజకీయమే సినిమాను లాగిందా? అన్నది ప్రశ్న. సినీ రాజకీయాల కోసం, అసలు రాజకీయాలను ఆలంబనగా చేసుకుని మనుగడ సాగించిదెవరన్న విషయం చర్చకు వస్తుంది. ఈ వ్యాసం ఎవరినో కించపరచాలనో, లేదంటే జరిగిన, జరుగుతున్న పరిణామాలకు ఏ ఒక్కరినో బాధ్యుల్ని చేయాలనో కాదు. సమకాలీనంగా జరుగుతున్న అంశాలకు సంబంధించి చరిత్ర, వర్తమాన ప్రభావాలు ఎలా ఉన్నాయని చెప్పడమే దీని ఉద్దేశం. స్వర్గీయ మహానటుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మొదలు నేటి పవన్‌కల్యాణ్ వరకు సినీరంగ రాజకీయ ప్రవేశం గురించిన విషయాలు సినిమాను రాజకీయంలోకి లాగిందెవరో విడమరచి చెప్తాయి. తమిళనాట సినిమా నటుల ప్రభావం రాజకీయాలపై గణనీయంగా ఉండేది. తెలుగునాట ఆ సంస్కృతి ఎన్టీఆర్‌తో బలంగా ప్రవేశించిందని అనడంలో అతిశయోక్తి లేదు. తెలుగు వారి ఆత్మగౌరవ పరిరక్షణ, ఢిల్లీ పెత్తనంపై చేసిన తిరుగుబాటును ప్రజలు స్వాగతించారు, ఆదరించారు. అక్కున చేర్చుకుని అధికారం అందించారు. రాజకీయ పార్టీ స్థాపించిన అతి తక్కువ కాలంలోనే తిరుగులేని ప్రజా నాయకుణ్ణి చేశారు. అయితే ఆ విజయానికి, అధికార అందలానికి దారులు పరచిన పెట్టుబడి మాత్రం సినీ గ్లామరే. ఆయన ఎన్నుకున్న అంశాలు ఇతరులెందరు ఎత్తుకున్నా ఆయన లాంటి విజయాన్ని అంత త్వరగా సాధించలేకపోయారనేది వాస్తవం. రాముడిగా, కృష్ణుడిగా, పౌరాణిక పాత్రలే కాక, సాధారణ గ్రామీణ యువకుడి నుంచి జమీందారుగా, తెరపై ఏ పాత్రవేసినా ఆయన చూపించిన విలక్షణత తెలుగు ప్రజల మనసుల్లో ఒక బలమైన ముద్రవేసుకొని పోయింది. ఒక మహోన్నతుడనే భావనను కలిగించింది. అదే భావన ఆయన రాజకీయ రంగప్రవేశం, విజయాలకు సోపానమైంది. సినిమాను, దాని ద్వారా వచ్చిన ప్రతిష్ఠను ప్రజల భావోద్వేగాలతో రంగరింపచేయడం ద్వారానే ఆయన ముఖ్యమంత్రి స్థానానికి చేరగలిగారనేది నిర్వివాదాంశం. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత కూడా ఆయన ఆంగికం, వాచకం మార్చుకోలేదు సరికదా ప్రసంగాల్లో, వ్యవహారికంలో నాటకీయతను మరువలేదు. ఆ తరువాతి కాలంలో ప్రజాకర్షక పథకాలతో, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పరిణమించిన అంశాలతో రాజకీయంగా ఉన్నతస్థానానికి చేరుకోగలిగారు. అది వేరు సంగతి. కానీ, నేటికీ ఆయనను స్మరించుకోవలసి వచ్చినపుడు తొలుత స్ఫురించేది మహానటుడు ఎన్టీఆర్ గానే. ఎన్టీఆరే కాదు, ఆ తరువాత చిరంజీవి, పవన్‌కల్యాణ్ పాక్షిక విజయాలు అందుకున్నా, మోహన్‌బాబు, దాసరి, జయసుధ, జయప్రద, రోజా, రామానాయుడు, మురళీమోహన్, బాబూమోహన్, కోట శ్రీనివాసరావు, కైకాల, కృష్ణంరాజు, నాగబాబు, తమిళనాట విజయకాంత్, శరత్‌కుమార్, కన్నడనాట రాజ్‌కుమార్, అంబరీష్, సుమలత ఇంకా అనేకమంది నటుల రాజకీయ ప్రవేశానికి సినిమా పెట్టుబడి అయింది. ఎన్టీఆర్ కాలంలో ఏఎన్నార్, కృష్ణలాంటి వాళ్లు రాజకీయంగా ఏదో ఒక పార్టీకి సన్నిహితంగా ఉన్నారు. కృష్ణ రాజకీయాల్లో క్రియాశీలంగా ఉన్నారు. 'నా పిలుపే ప్రభంజనం' వంటి రాజకీయమే ప్రధాన అంశంగా సినిమాల్ని తీశారు. మోహన్‌బాబు బీజేపీకి ప్రచారం చేశారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో తెలంగాణలో సినిమా పరిశ్రమ దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందింది. పాన్ ఇండియా సినిమాల నిర్మాణానికి హైదరాబాద్ కేంద్రమైంది. దానికి తగ్గ అన్ని హంగులనూ కేసీఆర్ ప్రభుత్వం సమకూర్చింది. ప్రపంచం దృష్టిని ఆకర్షించి కలెక్షన్ల రికార్డులను తిరగరాసిన ఒక 'బాహుబలి', ఆస్కార్ అందించిన ఒక 'ఆర్‌ఆర్‌ఆర్', జాతీయస్థాయిలో ప్రేక్షకులను సమ్మోహితులను చేసిన 'పుష్ప' లాంటి చిత్రాలను తెలుగు సినీ పరిశ్రమ అందించింది. కేసీఆర్ హయాంలో చిన్న వివాదాన్ని కూడా సినీ పరిశ్రమ ఎరుగదు. ప్రభుత్వ ప్రమేయం, పర్యవేక్షణ అవసరం మేరకు జరిగింది. కరోనా సమయంలోనూ కేసీఆర్ ప్రభుత్వం చిత్ర పరిశ్రమకు వెన్నుదన్నుగా నిలిచింది. తెలుగు మహాసభల నుంచి అనేక వేదికలపై సందర్భోచితంగా సినీ ప్రముఖులను గౌరవించుకున్నది. ఇండస్ట్రీ అవసరాల్ని తెలుసుకొని శక్తిమేర తీరుస్తూ వచ్చింది. అనవసర ప్రమేయం, ఉద్దేశపూర్వక ఒత్తిడిని ప్రోత్సహించలేదు. సినీ ప్రముఖుల మరణాల సమయంలోనూ ప్రాంతీయ భేదాలు చూపకుండా తన బాధ్యతను నిర్వర్తించింది. ముఖ్యంగా రాజకీయ పార్టీగా బీఆర్ఎస్ సినీ పరిచయాల్ని రాజకీయంగా వాడుకోలేదు. సినిమాను రాజకీయాల్లోకి లాగలేదు. ప్రత్యేక ఉద్యమ సందర్భం నుంచి నేటి వరకు సినిమా పరిశ్రమను ప్రాంత, భాష, యాస, భావభేదం లేకుండానే తెలంగాణ చూసింది. నటులెవరు? నిర్మాతలెవరు? దర్శకులు, ఎగ్జిబిటర్లు ఎవరనే వాటితో సంబంధం లేకుండా ఆదరించింది. సినిమాను సినిమాగా చూసింది. తెలంగాణ ఉద్యమానికి కారణమైన ఏ అంశాన్నీ సినిమా పరిశ్రమకు అన్వయించలేదు. ఆ దిశగా ఎటువంటి వివాదాలకు ఆస్కారమివ్వలేదు. తెలంగాణ ప్రాంతానికి చెందిన నటులు, కవులు, కళాకారులు కూడాఅదే పద్ధతిని అనుసరించారు తప్ప ప్రాంత పరమైన విషయాలను అవసరానికి వాడుకోలేదు. చిత్ర పరిశ్రమ గృహ నిర్మాణానికి సొంత జాగనిచ్చిన ప్రభాకర్‌రెడ్డి మొదలుకొని విలక్షణమైన విలనిజాన్ని పండించిన త్యాగరాజు, పౌరాణిక పాత్రలకు పేరుగాంచిన కాంతారావు, మాటలు, పాటల రచయితలు చంద్రబోస్, సుద్దాల అశోక్‌తేజ, మిట్టపల్లి సురేందర్, దర్శకులు శంకర్, సురేందర్‌రెడ్డి, వంశీ పైడిపల్లి, హరీశ్ శంకర్, బలగం వేణు ఇంకా అనేకమంది ఔత్సాహిక తెలంగాణ ప్రాంత నటీనటులు తెలుగు చలన చిత్రసీమకు తమశక్తిని ధారపోశారు, పోస్తున్నారు. తెలంగాణ గడ్డపై మొక్కగా స్థాపించబడి వటవృక్షాలై ఎదిగిన సారథి, అన్నపూర్ణ, రామానాయుడు, రామోజీ స్టూడియోల అభివృద్ధి ప్రస్థానాన్ని, తెలంగాణలో చిత్రపరిశ్రమ అభివృద్ధికి తలమానికం అనే భావించింది తప్ప ఇతరులవిగా భావించలేదు. ఇక, అల్లు అరెస్టు ఉదంతానికొస్తే రాష్ట్రంలోప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ స్పందించింది. అతడి స్థానంలో మరే నటుడున్నా అలాగే స్పందించేవాళ్లం. సంధ్య థియేటర్‌లో జరిగిన దుర్ఘటనలో నేరుగా ఆయనొక్కడికే సంబంధం లేకున్నా అరెస్టు చేసిన విధానాన్ని ప్రశ్నించాం. ఇది ఒక వ్యక్తి హక్కులకు భంగం కలిగిన విధానాన్ని, ప్రభుత్వ ఏకపక్ష విధానాన్ని ప్రశ్నించిన వ్యవహారంగానే చూడాలి. చనిపోయిన మహిళ పట్ల, ఇంకా దవాఖాన లో ఉన్న శ్రీతేజ్ పట్ల బీఆర్ఎస్ సానుభూతి వ్యక్తం చేసింది, పరామర్శించింది. ప్రభుత్వ బాధ్యతను గుర్తుచేసింది. విషయ తీవ్రతను సమాజం దృష్టికి తీసుకొచ్చిన తర్వాతే ప్రభు త్వం కార్యాచరణను వేగవంతం చేసిందనేది సుస్పష్టం. కానీ, ఘటనను మాత్రమే ప్రధానంగా చూపించి నటుడిని దోషిగా చూపించి వ్యవస్థాపరమైన లోపాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేసిందెవరు? జాతీయ మీడియా మొదలుకొని అసెంబ్లీ వరకు సదరు హీరోను మాత్రమే దోషిగా చిత్రీకరించే ప్రయత్నం చేసిందెవరు? ఏ రకమైన చర్చ లేకుండా అన్ని రకాల స్పెషల్ షోలు, ప్రోత్సాహకాలను రద్దు చేస్తామని మాట్లాడి పరిశ్రమ వర్గాల్లో ఆందోళనా భావాన్ని కలిగించిందెవ రు? ఎమ్మెల్యే నుంచి అన్ని స్థాయుల నా యకులు ఇదే అంశాన్ని అడ్డుగా పెట్టుకొని రాజకీయ వ్యాఖ్య లు చేసిందెవరు? చివరికి ఈ అం శంలో ప్రాంతీయ భేదాల్ని ప్రస్తావించిందెవరు? తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి మొన్నటి చిత్ర పరిశ్రమతో సమావేశం వరకూ ఎన్నడూ ప్రభుత్వ పెద్దల సముఖానికి రాని సినీ పెద్దలు పొలోమని సమూహంగా వచ్చారంటే దయచేసి సినిమాను రాజకీయాల్లోకి లాగొద్దని విన్నవించుకోవడానికేనా? మరిప్పుడు సినిమాను రాజకీయంలోకి లాగిందెవరు? ఈ విషయాలన్నీ నేడు ప్రజల్లో ఉన్నాయి. వీటన్నింటికీ కాలం సరైన రీతిలోసరైన సమాధానం చెప్తుంది. కేటీఆర్ బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా ఏడాది కాలం నుంచి ప్రభుత్వ తప్పుడు విధానాలను ప్రశ్నిస్తూ వస్తున్నారు. లగచర్ల గిరిజన సమస్యలైనా, ఆశా వర్కర్ల సమస్యలైనా, తెలంగాణ అస్తిత్వ అంశమైనా, ప్రతి వర్గానికి అండగా ఉండే ప్రయత్నం చేస్తున్నారు. అల్లు అర్జున్ విషయంలోనూ ప్రతిపక్షంగా హక్కులు, నిర్బంధం గురించే మాట్లాడారు తప్ప రాజకీయం చేయలేదు. విజ్ఞులమనుకొని కువిమర్శలు చేసే పెద్ద మనుషులు ఈ విషయం గమనిస్తే మంచిది. ప్రతిపక్ష బాధ్యత నిర్వహణను సదరు వ్యక్తులు గుర్తెరిగి మాట్లాడితే మంచిది. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. మారుతూ ఉంటుంది. స్థానాలు, బాధ్యతలు మారుతుంటాయనే వాస్తవం గ్రహిస్తే మంచిది.అందువల్ల అర్థం కావలసిన విష యం ఏమంటే%ా% సినిమాను బీఆర్ఎస్ పార్టీ రాజకీయాల్లోకి లాగలేదు, లాగే అవసరమూ లేదు.

## ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమలో భారీ పేలుడు

### పేలుడు ధాటికి ఒకరు మృతి... ఏడుగురికి తీవ్ర గాయాలు

యాదాద్రి భువనగిరి, జనవరి 4 (ఆర్ఎన్ఎ): యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట మండలంలో శనివారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. పెద్దకందుకూరులో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమలో సంభవించిన పేలుడు ధాటికి ఒకరు మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. మరో ఆరుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుడిని బచ్చన్నపేట్ గ్రామానికి చెందిన ఎం కనకయ్యగా గుర్తించారు. పరిస్థితి విషమంగా ఉన్న ప్రకాశ్‌ను మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. మిగతా కార్మికులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. ఎమర్జెన్సీ సైరన్‌తో పరిశ్రమ యాజమాన్యం కార్మికులను అప్రమత్తం చేసింది. దీంతో భయంతో కార్మికులు బయటకు పరుగులు తీశారు. బాధితుల కుటుంబాలు పరిశ్రమ వద్దకు చేరుకున్నారు. వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పేలుడుకు గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.




## తిప్పర్తిలో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

నల్లగొండ : నల్లగొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే చనిపోయారు. మిర్యాలగూడెం మండలం దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన గంధం శ్రీనివాస్ (33) నల్గొండ నుంచి మిర్యాలగూడ వైపు వెళ్తుండగా, అదే వైపు నుంచి వస్తున్న కారు మిర్యాలగూడ వైపు అతివేగంగా వెళతూ వెనుక నుంచి బైక్‌ను ఢీ కొట్టింది. అనంతరం కారు రోడ్డు పక్కన ఉన్న ఒక చెట్టును ఢీ కొట్టి ఆగిపోయింది. కారు నుజ్జునుజ్జు కాగా ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న శ్రీనివాస్ కొద్ది దూరంలో ఎగిరిపడి చనిపోయారు. కారులో ఉన్న మరో మహిళ సైతం కారులో నుంచి ఎగిరి పక్కనే ఉన్న పొలాల్లో పడి స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు.

## ముక్కోటికి ఉత్తర ద్వార దర్శనం పవిత్రం

తిరుమల : ఈ ఏడాది ముక్కోటి ఏకాదశి జనవరి 10న వచ్చింది. ఆరోజున దాదాపు ప్రతి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేస్తారు. అంతే కాదు దగ్గరలో పుణ్య నదులు ఉంటే వాటిలో స్నానమాచరిస్తారు. అలా చేస్తే కోటి పుణ్యాల ఫలం దక్కుతుందని పురాణాలు చెబుతున్నాయి. సూర్య భగవానుడు ఉత్తరాయణ పుణ్య కాలానికి ముందు వచ్చే ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అంటారని పండితులు చెబుతున్నారు. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించిన తరువాత మకర సంక్రమణం మధ్యలో ముక్కోటి ఏకాదశి వస్తుంది. దీనినే వైకుంఠ ఏకాదశి అని కూడా అంటారు. ఆ రోజున అంటే జనవరి 10 వ తేదీన వైష్ణవ సంబంధ ఆలయాల్లో తెల్లవారుజామునే ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శించుకుంటారు. ముక్కోటి ఏకాదశి రోజున న వేకువజామునే లేచి, తలారా స్నానం చేసి.. ఉత్తర ద్వారం గుండా వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం సాంప్రదాయంగా వస్తోంది. హిందువులు ఆధ్యాత్మికమైన విషయాల్లో చాలా శ్రద్ధ చూపుతారు. పండుగలకు.. విశేషమైన రోజులలో ప్రత్యేకమైన పూజలు నిర్వహిస్తారు. ఇక ఏకాదశి రోజుల్లో విష్ణు సంబంధమైన ఆలయాలను సందర్శిస్తారు. అందుకే ఈ ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏరాదశులతో సమానమని పండితులు చెబుతారు. క్షీర సముద్రాన్ని మథించేటప్పుడు .. ఈ రోజునే హాలాహలం.. అమృతం పుట్టాయ ఆధ్యాత్మిక గ్రంథాల ద్వారా తెలుస్తుంది. పరమేశ్వరుడు.. హాలాహలం మింగి కంఠం దగ్గర ఉంచు కోగా... అమృతాన్ని దేవతలు అందరూ పంచుకున్నారు. అప్పటి నుంచి పరమేశ్వరుడి నీలకంఠేశ్వరుడు అని కూడా పిలవడం మొదలు పెట్టారు. ఆ రాక్షసులు పూర్వ జన్మలో చేసిన పాపాల వలన రాక్షసులుగా జన్మించారు. ఆ రాక్షసులు తమ పాపాలను నివృత్తి చేసి.. వైకుంఠ ప్రవేశం కల్పించాలని విష్ణుమూర్తిని కోరారు. అప్పుడు పుష్యమాసం ఏకాదశి రోజున వైకుంఠ ద్వారం తెరిచి.. వారికి ముక్తిని ప్రసాదించాడట. అందుకే ముక్కోటి ఏకాదశి రోజున వైకుంఠ ద్వారాన్ని తలపించే విధంగా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు.



ఆధ్యాత్మికం

# ఏఐ వల్ల లాభమా.. నష్టమా..?



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. 2024లోఅత్యధికమందిలోఆసక్తి రేకెత్తిం చిన అధునాతన టెక్నాలజీ ఇదే. అనేక రంగాల్లో ప్రస్తుతం దీని ప్రాధాన్యత పెరుగుతోంది. ముఖ్యంగా వైద్య రంగంలో ఏఐ టూల్స్ అందుబాటులోకి రావడంతో ఆయా సేవల్లో క్వాలిటీ అండ్ స్పీడప్ పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. ఇక ఏఐ ఆధారిత రోబోలు, చాట్ బాట్స్ ఈతరం యువతకు అనేక అంశాల్లో నైపుణ్యాలు పెంచుకో వడానికి ఎంతో సహాయపడుతున్నాయి. కాగా ఈ సాంకేతిక పరిజ్ఞానం పై ఈ ఏడాది సోషల్ మీడియావేదికగా పాజిటివ్అండ్నెగెటివ్ చర్చలు కూడా జరిగాయి. అలాంటి కొన్ని అంశాలను ఇప్పుడు పరిశీలిద్దాం. ఏఐ వల్ల నష్టాలు?: ఏఐ వల్ల నష్టాలు తప్ప లాభం లేదని పలువురు సోషల్ మీడియా వేదికల్లో వాదించగా.. మార్పును స్వాగతించాల్సిందే. భవిష్యత్తులో మనకు ఎంతో మేలు చేస్తుందని ఇంకొందరు వాదించారు. ఏదైనా సరే మంచీ చెడూ రెండూ ఉంటాయని, మనం ఉపయోగించుకునే తీరునుబట్టి ఫలితం ఉంటుందని, ఏఐ కూడా అంతేనని నిపుణులు పేర్కొన్నారు. ఇక నష్టాల విషయానికి వస్తే.. సెలబ్రిటీలు, రాజకీయ ప్రముఖుల డీప్‌ఫేక్ వీడియోల క్రియేషన్, తప్పుడు ప్రచారం వంటివి 2024లో ఆందోళన కలిగించాయి. మన దేశంలోనూ పలు వివాదాలకు కారణమైంది. ప్రముఖ హీరోయిన్ రష్మిక మందన్న డీప్‌ఫేక్ వీడియో లీక్ కాగా, ఆ తర్వాత వరుసగా కత్రినా కైఫ్, సారా టెండూల్కర్‌కు కూడా చేదు అనుభవం ఎదురైంది. మహిళల ప్రైవసీకి భంగం కలిగించేలా ఈ టెక్నాలజీని కొందరు మిస్ యూజ్ చేశారు. అలాగే సైబర్ నేరగాళ్లు కూడా దీనిని యూజ్ చేసుకొని

## 2025లో ఏం జరగనుంది?

పలువురి ఖాతాలను ఖాళీ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా చూస్తే.. సౌత్ కొరియాలోని ఓ ప్లాంట్‌లో మనిషిని, కూరగాయల బుట్టను వేరు చేసి గుర్తించడంలో విఫలమైన రోబో సదరు వ్యక్తి మరణానికి కారణమైంది. ఇలా ఒకటో రెండో కాదు.. ప్రపంచ వ్యాప్తంగా చాలా సంఘటనలు జరిగాయి. అంతేకాకుండా కృత్రి మేధ కారణంగా భవిష్యత్తులో ఉద్యోగాలు పోతాయన్న ఆందోళన సైతం వ్యక్తం అయ్యాయి. ఏఐ వల్ల లాభాలు: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో వల్ల లాభాల విషయానికి వస్తే.. వైద్య రంగంలో రోగ నిర్ధారణలు, డయాగ్నస్టిక్ సేవల్లో వేగం, నాణ్యత వంటివి పెరిగాయి. అనేక రంగాల్లో ఏఐ టూల్స్ ద్వారా సేవలు సులభతరం అయ్యాయి. అదే సందర్భంలో ఈ టెక్నాలజీ కారణంగా ఏదైనా నష్టం వాటిల్లే అవకాశం ఉంటే దానిని నివారించేందుకు ఆయా టెక్నాలజీ సంస్థలు, నిపుణులు, ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. కాలిఫోర్నియా ప్రభుత్వం ఏఐని సెలబ్రిటీల డీప్‌ఫేక్ వీడియోలు, మానవాళికి ముప్పు కలిగించేలా తప్పుడు కంటెంట్ క్రియేట్ చేయడం వంటి వాటికి వినియోగించకుండా గట్టి నియంత్రణ చర్యలను చేపట్టింది. ఈ నియంత్రణ చట్టం ముసాయిదాపై ఆ దేశ గవర్నర్ సంతకం కూడా చేశారు. బ్రిటిన్‌లో మొదటిసారిగా ఏఐ సేఫ్టీ ఇన్‌స్టిట్యూట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆ దేశ ప్రధాని కూడా ప్రకటించారు. ఆ మధ్య ఇండియాలో కూడా ఏఐ సమ్మిట్ జరిగింది. ఇక్కడ కూడా లాభ నష్టాలపై చర్చలు జరిగాయి. భవిష్యత్ అంతా ఏఐదే!: కొన్ని నష్టాలు ఉన్నప్పటికీ అవి తాత్కాలికమని, వాటిని అధిగమించడం ద్వారా ఏఐ మానవాళికి మేలు చేస్తుందని టెక్నాలజీ నిపుణులు చెబుతున్నారు. 2024లోనే ఇది సంచలనం సృష్టించింది. 2025లో మరింత విస్తృతం కానుందని, భవిష్యత్ జాబ్ మార్కెట్ అంతా దీనిపై ఆధారపడి ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. పోటీ ప్రపంచంలో దూసుకుపోవాలంటే ఏఐ ఆధారిత స్కిల్స్ తప్పక అవసరం అవుతాయని అంటున్నారు. ఐటీ నుంచి డిఫెన్స్ వరకు, హాస్పిటాలిటీ నుంచి ఏవియేషన్ వరకు.. ఇప్పటికే ఏఐ హవా కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ ట్రెండ్ మరింత పెరుగుతుంది. కాగా ఏఐ టెక్నాలజీతో ఉద్యోగాలు ఊడుతాయన్న సందేహాలు, ఆందోళనలు కూడా ఉన్నప్పటికీ అలాంటిదేం జరగకపోవచ్చు.. అంటున్నారు నిపుణులు. ఎందుకంటే టెక్నాలజీని నియంత్రించేది మనుషులే కాబట్టి మానవ వనరుల స్థానాన్ని పూర్తిగా టెక్నాలజీ ఆక్రమిస్తుందన్నది కరెక్ట్ కాదు, ఏదో కొంత నష్టం ఉంటే ఉండవచ్చు తప్ప లాభాలే అధికంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఒక విధంగా చూస్తే ఏఐ బేస్డ్ స్కిల్స్ ఆధారంగానే భవిష్యత్తులో ఎంప్లాయిమెంట్ జనరేషన్ అధికంగా క్రియేట్ అయ్యే అవకాశం ఉందనే అంచనాలు కూడా ఉన్నాయంటున్నారు నిపుణులు. వీటికి డిమాండ్ పెరగొచ్చు: ఏఐ వినియోగం మరింత పెరగడం ద్వారా 2025లో టెక్నాలజీ రంగం కొత్త పుంతలు తొక్కనుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా 2029 నాటికి మనదేశంలో డేటా సైన్స్ వృద్ధిరేటు 3.38 బిలియన్ డాలర్లకు పెరగనుందనే అంచనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చిన్న స్టార్టప్ మొదలు కొని పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థల వరకు ఏఐ వంటి టూల్స్ వినియోగం పెరగనుంది. దీంతోపాటు డేటా సైన్స్ అనలిస్టుల అవసరం పెరగడంతో ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో సరికొత్త మోడల్స్, టెక్నిక్స్ క్రియేట్ చేసేందుకు అలాగే ఏఐ పరిశోధక శాస్త్రవేత్తల అవసరం ఏర్పడుతుంది. కాబట్టి జాబ్ మార్కెట్లో ఏఐ స్కిల్స్ ఉన్నవారికి ఉద్యోగాలు దొరుకుతాయి. అల్గారిథమ్‌లను అభివృద్ధి చేయడం, డెవలప్ అవుతున్న సాంకేతికతపై మరింత రీసెర్చ్ చేయడం, ప్రోటోటైప్‌లను డెవలప్ చేయడం వంటి యాక్టివిటీస్‌తో ఏఐ టెక్నాలజీని అవసరాలకు అనుగుణంగా మల్చుకోవడం వంటి సేవలు 2025లో పెరగనున్నట్లు అంచనాలు ఉన్నాయి. ఇందుకోసం ఏఐ నిపుణులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. అలాగే ఏఐ రీసెర్చ్ సైంటిస్టులకు, పలు సెక్టార్లలో ఏఐ స్పెషలిస్టులకు డిమాండ్ పెరగనుంది. ముఖ్యంగా ఏఐ మోడల్స్ డిజైనింగ్ అండ్ టెస్టింగ్, టూల్స్‌ను, సిస్టమ్‌లను సక్రమంగా, సమర్థవంతంగా ఉపయోగించడం, ఇతరులకు ట్రైనింగ్ ఇవ్వడం వంటి నైపుణ్యాలు గలవారికి భవిష్యత్ జాబ్ మార్కెట్లో ఫుల్ డిమాండ్ ఉండవచ్చు. అలాగే మెషిన్ లెర్నింగ్ ఇంజినీరింగ్, బిజినెస్ ఇంటెలిజెన్స్ అనలిస్టుల వంటి ఉద్యోగాలు 2025లో క్రియేట్ కానున్నాయి.

## పాఠశాలలకు ఆదివారాలు కాకుండానే తొమ్మిది సెలవులు




హైదరాబాద్, జనవరి 4 : కొత్త ఏడాది మొదటి నెలలోనే ఆదివారాలు కాకుండా ఏకంగా తొమ్మిది సెలవులు వచ్చాయి. హైదరాబాద్‌తోపాటు తెలంగాణలోని ఇతర జిల్లాల్లోని పాఠశాలలకు 2025 జనవరిలో తొమ్మిది సెలవులు ఉండబోతున్నాయి. పబ్లిక్ హాలీడేస్, పండగ సెలవులు, జయంతి వేడుకలు అన్నీ కలిపి ఏకంగా తొమ్మిది రోజులపాటు సెలవులు రావడంతో విద్యార్థులు ఉబ్బితబ్బిపోతున్నారు. తెలంగాణ క్యాలెండర్ ప్రకారం జనవరి నెలలో నాలుగు సాధారణ సెలవులు ఉన్నాయి. నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1న, భోగి పండగ నేపథ్యంలో జనవరి 13న, సంక్రాంతి సందర్భంగా జనవరి 14, గణతంత్ర దినోత్సవం నేపథ్యంలో జనవరి 26న సెలవులు ఉన్నాయి. ఈ సెలవుల్లో హైదరాబాద్‌తోపాటు తెలంగాణలోని ఇతర జిల్లాల్లోని అన్ని పాఠశాలలు మూసివేయనున్నారు. ఆదివారాలు, సాధారణ సెలవులు కాకుండా మరో మూడు ఆప్షనల్ హాలిడేస్‌ని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. హజ్రత్ అలీ జయంతి సందర్భంగా జనవరి 14న, కనుము నేపథ్యంలో జనవరి 15న, షబ్-ఎ-మెరాజ్ జన్మదినం సందర్భంగా జనవరి 25న ఆప్షనల్ హాలీడేస్ ఇచ్చింది. అలాగే సెకండ్ సాటర్ డే సందర్భంగా మరో సెలువు విద్యార్థులకు ఇవ్వనున్నారు. జనవరి 14న హజ్రత్ అలీ పుట్టినరోజు సెలవుదినం కాగా, అదే రోజు సంక్రాంతి పండగ వచ్చింది. అయితే తెలంగాణలోని అన్ని పాఠశాలలు ఆప్షనల్ హాలీడేస్ ప్రకారం మూసివేయరు. షబ్-ఎ-మెరాజ్ జయంతికి మైనారిటీ పాఠశాలలకు మాత్రమే సెలవు ఇవ్వనున్నారు. దీంతో ఆదివారాలు కాకుండా ఏకంగా 9 రోజులు విద్యార్థులకు సెలవులు వచ్చినట్లు అయ్యింది. ఇన్నేసి సెలవులు ఉండడంతో విద్యార్థులు ఎగిరి గంతేస్తున్నారు.

## ఫార్ములా ఈ కార్ రేసు కేసులో అధికారులకు మళ్లీ పిలుపు

### 8,9 తేదీల్లో రావాలని ఆదేశం

హైదరాబాద్, జనవరి 4 : ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ విచారణ నిమిత్తం అధికారులకు మళ్లీ పిలుపునిచ్చింది. ఈనెల 8, 9 వ తేదీల్లో బీఎల్ఎన్‌రెడ్డి, అరవింద్‌కుమార్‌లకు రావాల్సిందిగా పిలిచింది. అయితే తమకు కొంత సమయం కావాలని, రెండు, మూడు వారాలపాటు సమయం కావాలని అధికారులు కోరారు. దీంతో ఈనెల 8, 9 తేదీల్లో తప్పకుండా హాజరుకావాలని ఈడీ నోటీసులు పంపింది. కాగా ఫార్ములా ఈ కారు రేసు కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి గురువారం ఈడీ విచారణకు హాజరు కాలేదు. తనకు కొంత సమయం కావాలని ఆయన ఈ మెయిల్ ద్వారా ఈడీ అధికారులను కోరారు. దీనికి వారు సానకూలంగా స్పం దించి.. మరోసారి పిలుస్తామని జవాబు ఇచ్చారు. శుక్రవారం విచారణకు హాజరు కావాల్సిన సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ కూడా తాను రాలేనని, మరో తేదీ ఇవ్వాలని కోరారు. దీంతో ఆయనను కూడా మరో రోజు విచారణకు పిలుస్తామని అధికారులు తెలిపారు. ఫార్ములా-ఈ కారు రేసు వ్యవహారంలో ఏసీబీ కేసులో కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పు రిజర్వ్‌లో ఉంది. ఆ తీర్పు వచ్చిన తర్వాత విచారణకు హాజరయ్యే విషయంపై నిర్ణయం తీసుకోవాలని బీఎల్ఎన్ రెడ్డి, అరవింద్ కుమార్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. కేటీఆర్‌ను ఈ నెల 7న హాజరు కావాలని ఈడీ ఇప్పటికే సమన్లు జారీ చేసింది. హైకోర్టు తీర్పు తర్వాతే... కేటీఆర్ విచారణకు హాజరవుతారా లేదా అనే విషయం తేలే అవకాశం ఉంది.

# కోర్టు ఆదేశాలూ బేఖాతర్!



**కౌంటర్ అఫిడవిట్ల దాఖలులో కేంద్ర, రాష్ట్రాల అలసత్వం**
**కాలపరిమితి లేకపోవడంతో జాప్యం**
**న్యాయస్థానాల్లో పేరుకుపోతున్న కేసులు**
**జరిమానాలు విధించినా లెక్కచేయని వైనం**

న్యూఢిల్లీ : దేశంలోని న్యాయస్థానాలలో పెండింగ్ కేసుల సంఖ్య కొండలా పెరిగిపోతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులోనూ, వివిధ రాష్ట్రాల హైకోర్టులలోనూ అనేక కేసులు నమోదవుతుంటాయి. వీటిపై ఆయా న్యాయస్థానాలు ప్రభుత్వాల నుండి సమాధానాలు కోరడం పరిపాటి. వాటిని సమర్పించడంలో అటు కేంద్రం, ఇటు రాష్ట్రాలు అలసత్వం ప్రదర్శిస్తూ జాప్యం చేస్తుండ డంతో న్యాయస్థానాలలో కేసులు పేరుకుపోతున్నాయి. పెండింగ్ కేసులలో సగానికి పైగా కేంద్రానికి వ్యతిరేకంగా దాఖలైనవే ఉం టున్నాయి. ప్రభుత్వానికి లేదా ప్రభుత్వ సంస్థకు వ్యతిరేకంగా ఏదైనా కేసు వస్తే న్యాయస్థానాలు ముందుగా వాటి విచారణార్హతను నిర్ణయి స్తాయి. పిటిషన్‌ను విచారణకు స్వీకరిస్తే ప్రభుత్వానికి నోటీసు జారీ చేస్తారు. ప్రతివాదిగా ఉండే ప్రభుత్వం కానీ, ప్రభుత్వ సంస్థ కానీ ఆ పిటిషన్‌పై స్పందించి కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయా ల్సి ఉంటుంది. అందులో తన వాదనలను బలంగా వినిపించి, కేసును తిప్పికొట్టేందుకు ప్రయత్నించాలి. కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడానికి ప్రభుత్వానికి చట్టంలో ఎలాంటి కాలపరిమితిని నిర్ణయిం చలేదు. ఈ వెసులుబాటునే కేంద్రం, రాష్ట్రాలు తమకు అనుకూలంగా మార్చుకుంటూ అఫిడవిట్ సమర్పించకుండా జాప్యం చేస్తున్నాయి. **పరిపాటిగా మారిన ఉల్లంఘనలు:** కేసును బట్టి సమాధానాన్ని దాఖలు చేసేందుకు కోర్టులు సహజంగా ప్రభుత్వానికి నాలుగు నుండి ఎనిమిది వారాల సమయం ఇస్తుంటాయి. ఆ రోజుకు కేసుపై తదుపరి విచారణ జరుగుతుంది. వివిధ న్యాయస్థానాలు, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కాలపరిమితిపై సొంతగా నిబంధనలు రూపొందించుకున్నాయి. కౌంటర్ అఫిడవిట్ సమర్పించేందుకు అదనపు సమయం కూడా కోరే అవకాశం ఉంది. దానికీ నిర్దిష్ట గడువు అంటూ ఏదీ లేదు. విచారణ తేదీకి కనీసం మూడు రోజుల ముందు సమాధానాలు సమర్పించాలని సుప్రీంకోర్టు 2013లో రాష్ట్ర ప్రభుత్వాలను, ప్రభుత్వ సంస్థలను ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం కానీ, రాష్ట్ర ప్రభుత్వాలు కానీ న్యాయస్థానం విధించిన గడువును ఉల్లంఘించడం పరిపాటిగా మారింది. లోపం ఎక్కడ జరుగుతోందో, ఉల్లంఘనకు కారణమేమిటో తెలుసుకొని దిద్దుబాటు చర్యలు చేపట్టేందుకు న్యాయస్థానాలు కానీ, ప్రభుత్వాలు కానీ ప్రయత్నించడం లేదు. అఫిడవిట్లు సమర్పించడంలో సంవత్సరాల తరబడి జాప్యం జరుగుతుండడంతో రాజకీయంగా సున్నితమైన, ముఖ్యమైన కేసులు సుప్రీంకోర్టులో పెద్ద సంఖ్యలో పెండింగులో ఉన్నాయి. **ప్రార్థనా స్థలాల చట్టంపై:** ఉదాహరణకు ప్రార్థనా స్థలాల చట్టాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన కేసుపై రెండు వారాలలో వైఖరిని అఫిడవిట్ రూపంలో తెలియజేయాలంటూ 2022 సెప్టెంబరులో కేంద్రాన్ని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. అప్పటి నుండి ఇప్పటివరకూ కేంద్రం అఫిడవిట్ సమర్పించలేదు. గత డిసెంబర్ 12న కేసు విచారణకు వచ్చినప్పుడు ప్రభుత్వానికి న్యాయస్థానం మరో నాలుగు వారాల సమయం ఇచ్చింది.

**సహనం నశిస్తోందన్న సుప్రీం:** సామాజిక భద్రతా ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ యాప్ ఆధారిత రవాణా కార్మికుల భారతీయ సమాఖ్య దాఖలు చేసిన పిటిషన్‌పై 2022 ఫిబ్రవరిలో సమాధానాల కోసం వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలకు సుప్రీంకోర్టు నాలుగు వారాల సమయం ఇచ్చింది. వలస కార్మికుల సమస్యలకు సంబంధించిన ఈ కేసు విచారణ 2020లోనే ప్రారంభమైంది. వారికి రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ కార్డులు ఇవ్వాలంటూ 2021లో సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కేంద్రం కానీ, రాష్ట్రాలు కానీ నేటి వరకూ అఫిడవిట్లు సమర్పించలేదు. దీనిపై గత అక్టోబరులో 'మాలో సహనం నశిస్తోంది' అని సుప్రీంకోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది.

**సీరియల్ తరహాలో సెబీ దర్యాప్తు:** అదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలను 2023 మేలోగా విచారించాలంటూ సెబీని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీనిపై మరో ఆరు వారాల సమయం ఇవ్వాలని గత ఏప్రిల్‌లో సెబీ కోరింది. దీనిపై మేలో స్పందించిన సుప్రీంకోర్టు ఆగస్ట్ 14వ తేదీ వరకూ సమయం ఇచ్చింది. అప్పుడు కూడా సెబీ మరో పదిహేను రోజుల గడువు అడిగింది. అయినా ఎంతకీ సెబీ తన నివేదికను సమర్పించకపోవడంతో గత సంవత్సరం జనవరి 3న తుది తీర్పు ఇచ్చింది. మూడు నెలల్లో దర్యాప్తు ముగించాలని సెబీని అందులో ఆదేశించింది. ఆ నివేదిక నేటికీ బహిర్గతం కాలేదు. అసలు విచారణ ముగుస్తుందా లేదా అనేది కూడా తెలియడం లేదు. **కోర్టు ధిక్కరణ చర్యలేవి?:** 2021 ఐటి నిబంధనలను సవాలు చేస్తూ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై 2021 జూలై నాటికి కౌంటర్ అఫిడవిట్ సమర్పించాలని కేంద్రాన్ని కోర్టు ఆదేశించింది. కానీ ప్రభుత్వం 2022 ఫిబ్రవరి 24న కానీ దానిని దాఖలు చేయలేదు. తన ఆదేశాలను ధిక్కరించినందుకు రాష్ట్ర ప్రభు త్వాలు, ప్రభుత్వ సంస్థలపై చర్య తీసుకునే అధికారం న్యాయస్థానానికి ఉన్నా, ఇప్పటివరకూ అలాంటి చర్యలు తీసుకున్న సందర్భాలు దాదాపు లేవు. అదే సమయంలో సకాలంలో స్పందించని ప్రైవేటు సంస్థలు, వ్యక్తులపై న్యాయస్థానాలు చర్యలు తీసుకున్న ఉదంతాలు కోకొల్లలు. దీనిని అలుసుగా తీసుకోవడం వల్లనే ప్రభుత్వాలు సంవత్సరాల తరబడి సమాధానాలు ఇవ్వకుండా దాటవేస్తున్నాయి.


**జరిమానాలతో సరి:** ప్రాథమిక విధులు అమలయ్యేలా చూడాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై కౌంటర్ అఫిడవిట్లు సమర్పించడానికి 2022 నవంబరులో కేంద్ర, రాష్ట్రాలకు సుప్రీంకోర్టు తుది అవకాశం ఇచ్చింది. కానీ నేటికీ అతీగతీ లేదు. కోర్టు ధిక్కరణ చర్యలకు బదులు న్యాయస్థానాలు స్వల్ప మొత్తంలో జరిమానాలు విధించి వదిలేయడాన్ని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అలుసుగా తీసుకుంటున్నాయి. 2022 నవంబరులో ఓ కేసులో కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు రూ.25 వేల జరిమానా విధించింది. అదే ఏడాది జనవరిలో మరో కేసులో ఏడున్నర వేల రూపాయల ఫైన్ వేసింది. 2017 జనవరిలో ఓ కేసుకు సంబంధించి ప్రధాని కార్యాలయం, కేంద్ర హెూం శాఖకు అలహాబాద్ హైకోర్టు ఐదు వేల రూపాయల జరిమానా విధించింది. 2016 అక్టోబరులో ఢిల్లీ ఆరోగ్య మంత్రికి సుప్రీంకోర్టు రూ.25 వేల జరిమానా వేసింది. ఇవన్నీ సకాలంలో సమాధానాలు ఇవ్వనందుకు, అఫిడవిట్లు సమర్పించనందుకు వేసిన శిక్షలే. వీటిని కేంద్రం కానీ, రాష్ట్రాలు కానీ ఏ మాత్రం ఖాతరు చేయడం లేదు. జరిమానాలు చెల్లించి చేతులు దులుపుకుంటున్నాయి. న్యాయస్థానాలు తీవ్రంగా అభిశంసించినా, చీవాట్లు పెట్టినా, ఆగ్రహం వ్యక్తం చేసినా అటు కేంద్రానికి కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలకు కానీ కనీసం చీమ కుట్టినట్లు అయినా లేదు.

## బెదిరించి టీడీపీ సభ్యత్వాలు నమోదు

### గుడివాడ అమర్నాథ్

విశాఖపట్నం, జనవరి 4 : టీటీడీ సభ్యత్వ నమోదుపై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పలు విమర్శలు గుప్పించారు. ముచ్చెర్ల గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదుపై అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. బెదిరించి, మభ్యపెట్టి ప్రజల నుంచి టీడీపీ సభ్యత్వాన్ని నమోదు చేశారని వ్యాఖ్యలు చేశారు. ఆ గ్రామంలో టీడీపీ తప్ప వేరేపార్టీలు లేవా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యత్వంపై దొంగలెక్కలు చెబుతున్నారని అన్నారు. ప్రజలకు తెలియకుండానే వారి ఆధార్ కార్డులు తీసుకుని సభ్యత్వాలు నమోదు చేశారని విమర్శించారు. ముచ్చెర్ల గ్రామంలో వందకు వంద శాతం టీడీపీ సభ్యత్వం నమోదు అనేది పచ్చి అబద్ధం అని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. గ్రామంలో 1400 మంది ప్రజలు టీడీపీ సభ్యత్వం నమోదయిందని చెప్తున్నారని.. కొన్ని చోట్ల బెదిరించి సభ్యత్వం నమోదు చేశారని ఆరోపించారు. ముచ్చెర్ల గ్రామంలో వైఎస్ఆర్సీపీ బలంగా ఉంది..ఈ గ్రామంలో వైసీపీతో పాటు జనసేన, బీజేపీ పార్టీలు లేవా అని ప్రశ్నించారు. ముచ్చర్ల గ్రామంలో సర్పంచ్, ఎంపీటీసీ వైసీపీ గెలుచుకుందన్నారు. సంక్షేమ పథకాలు ఇస్తామని చెప్పి టీడీపీ నేతలు ప్రజలు వద్ద నుంచి ఆధార్ కార్డులు తీసుకొని టీడీపీ సభ్యత్వం నమోదు చేశారని వ్యాఖ్యలు చేశారు. 100 శాతం సభ్యత్వం జరిగిందని మంత్రి లోకేష్ ముచ్చెర్ల గ్రామానికి ఎలా వస్తారని ప్రశ్నించారు

## అనకాపల్లి, ఆనందపురం రోడ్లకు లైన్ క్లియర్



విశాఖపట్టణం, జనవరి 4: వైజాగ్ వాసులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. ఎన్నో ఏళ్లుగా వైజాగ్ వాసుల ఎదురు చూపులకు నేటి ప్రకటనతో తెరపడింది. విశాఖపట్నం జిల్లాలోని ఔఊ-516అలో అనకాపల్లి ? ఆనందపురం ఔఊ-16 కారిడార్‌ను షీలానగర్ జంక్షన్‌కు కలుపుతూ రహదారిని అభివృద్ధి చేసేందుకు కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ప్రకటన విడుదల చేశారు. విశాఖపట్నం జిల్లాలోని ఔఊ-516అలో అనకాపల్లి ? ఆనందపురం ఔఊ-16 కారిడార్ ఉంది. ఈ రహదారిలో నిరంతరం వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. అయితే దగ్గరలోని షీలానగర్ జంక్షన్‌కు 6 లైన్ల రహదారిని విస్తృత పరచాలని ఎప్పటి నుండో డిమాండ్ వినిపిస్తోంది. ఈ రహదారిని అభివృద్ధి పరచడం ద్వార, వైజాగ్ పోర్టుకు వెళ్లే వాహనాలు అతి త్వరగా తమ గమ్యానికి చేరుకుంటాయి. ఈ విషయాన్ని ఏపీ ప్రభుత్వం, కేంద్రం దృష్టికి తీసుకెళ్లింది. దీనితో తాజాగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ప్రకటన జారీ చేశారు. విశాఖపట్నం పరిధిలోని అనకాపల్లి ? ఆనందపురం ఔఊ-16 కారిడార్‌ను షీలానగర్ జంక్షన్‌కు కలుపుతూ 6 లైన్ల హైవే నిర్మాణం కోసం ?963.93 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. 12.66 కి.మీ విస్తరించి ఉన్న ఈ ప్రాజెక్ట్ సబ్బవరం గ్రామానికి తూర్పు వైపున ప్రారంభమై షీలానగర్ జంక్షన్‌లోని ప్రస్తుత పోర్టు రోడ్డులో గెయిల్ కార్యాలయం దగ్గర ముగుస్తుందన్నారు. ఈ రహదారి అభివృద్ధి చేయడం ద్వార, ట్రాఫిక్ అంతరాయాలను అధిగమించడం సాధ్యమవుతుందన్నారు. షీలానగర్ ? ఆనందపురం ట్రాఫిక్‌ను వేరు చేయడం ద్వారా విశాఖపట్నం పోర్టుకు కనెక్టివిటీ గణనీయంగా పెంచుతుందని

ది క్రైమ్ న్యూస్

ఆదివారం 5 జనవరి 2025


# అన్నదాతలను వంచిస్తున్న ప్రభుత్వాలు !



వ్యవసాయ సంక్షోభాన్ని అధ్యయనం చేసి, అన్నదాతలను గట్టెక్కించే ప్రయత్నాలు ఏవీ ముందుకు రావడం లేదు. హామీలన్నీ అటకెక్కుతున్నాయి. ఎన్నికల ముందు అన్ని పార్టీలు అన్నదాతల గురించి, వారి సమస్యల గురించి చర్చిస్తారు. అందమైన అబద్దాలను ఇంపుగా చెబుతారు. గద్దెనెక్కాక యధావిధిగా మర్చిపోతున్నారు. అందుకే దేశంలో వ్యవసాయరంగం లాభసాటిగా లేకుండా పోతోంది. రైతులకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కిస్తున్నాయి. మద్దతు ధరల విధానం సక్రమంగా అమలు కావడం లేదు. దగాపడుతున్న అన్నదాతను ఆదుకునే ప్రయత్నాలు కేవలం కంటితుడుపు చర్యగానే ఉన్నాయి. సకాలంలో ఎరువుల అందవు. విత్తనాల కొరత యధావిధిగా ఉండనే ఉంటుంది. ఎరువులు, నకిలీ విత్తనాలు, మార్కెట్లో మోసాలను తట్టుకుని మనకు అన్నం పెడుతున్న రైతన్న విషయంలో ఏ ప్రభుత్వం అయినా న్యాయం చేయడం లేదు. నిలదీస్తే వారిని నిలువరిస్తున్నారు. దేశంలో గత మూడు దశాబ్దాల్లో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఇటీవల సుప్రీంకోర్టు తనకందిన అధికారిక నివేదిక నుంచి పేర్కొంది. నివేదికలకెక్కని చావులను కూడా పరిగణన లోకి తీసుకుంటే ఈ ఆత్మహత్యల లెక్క ఏడు లక్షలకు పైబడే ఉంటుందని పరిశీలకుల అంచనా. వ్యవసాం ఒక ప్రధాన జీవన రంగంగా సాగుతున్న దేశంలో రైతుల పరిస్థితి ఇంత దుర్భరంగా ఉండడం చాలా బాధాకరం. కేంద్ర ప్రభుత్వం రైతుల కష్టాలను తీర్చకపోగా ఎరువుల ధరలను పెంచి, సహకార వ్యవస్థలను, మార్కెట్టు యార్డులను నిర్వీర్యపర్చి మరిన్ని ఇక్కట్లకు గురి చేస్తోంది. కేంద్రంలోని బిజెపి తాను అమలు చేస్తామని అనేకసార్లు వల్లించిన కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి తదితర 11 డిమాండ్లతో ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల ఆందోళన కొనసాగుతోంది. రైతు నాయకుడు జగ్జిత్‌సింగ్ దల్లేవాల్ నవంబరు 26వ తేదీన నిరాహార దీక్ష చేపట్టి నెలరోజులు గడిచిపోయినా కేందప్రభుత్వ పెద్దల్లో కనీస చలనం లేకపోవటం శోచనీయం. ఎండనక వాననక ఆరుగాలం చెమటోడ్చి కష్టించే అన్నదాతలకు ప్రకృతి వైపరీత్యాలతో ఎదురయ్యే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. వాటికి అదనంగా దళారుల మోసాలు, మార్కెట్ ధర పతనాలు, రవాణా భారాలూ చేరి, కష్టాలూ కన్నీళ్లే దిగుబడులుగా వ్యవసాయాన్ని వ్యయభరితంగా మార్చేశాయి. ఈ దుర్భర స్థితి నుంచి రైతును రక్షించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కష్టాలను మరింత పెంచుతు న్నాయి తప్ప, భరోసాగా నిలవటం లేదు. మోసకారి విధానాలతో అన్నదాతల ఉసురు పోసుకోవటం పాలకులకు పరిపాటిగా మారింది. రైతు దేశానికి వెన్నెముక అంటూ ఉపన్యాసాలు ఊదరగొట్టే ప్రభుత్వాలు ఆ వెన్నెముకను కర్కశంగా విరిచేసే చేతలకు తెగిస్తున్నాయి. చేసిన శ్రమకు, ఉత్పత్తికి కనీసంలో కనీసంగా ఖరీదు కట్టటం అనేది ఒక సాధారణ న్యాయం. కానీ, ఈ సాధారణ న్యాయం దశాబ్దాల తరబడి రైతులకు అందటం లేదు. పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్న అంశానికి చట్టబద్ధత కల్పించటం ఇంకా ఎండమావిగానే ఉంది. వ్యవసాయరంగం సంక్షోభం నుంచి బయటపడటానికి గతంలో స్వామినాథన్ కమిషన్ కొన్ని సిఫార్సులు చేసింది. పంటలకు మద్దతు ధరను ఇవ్వాలని, సింగిల్ యూనిట్ ప్రాతిపదికన పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని, రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని, మార్కెట్ సదుపాయాలు పెంచాలని సూచనలు చేసింది. దశాబ్దం క్రితం వరకూ అధికారంలోకి రాక ముందు బిజెపి బలంగా వినిపించిన ఎన్నికల వాగ్దానాల్లో ఇవన్నీ ఉన్నాయి. గద్దెనెక్కాక ఆ హామీలను ఆవలకు విసిరేసి, రైతులకు పంగనామాలు పెట్టే పనికి సమాయత్తమైంది! ఉన్న రాయితీలను తీసేసి, మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి, కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే దుస్సాహసానికి ఒడిగట్టింది. వాటిని వెనక్కి తీసుకోవాలని లక్షలాదిమంది రైతులు నెలల తరబడి, ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక పోరాటం చేశారు. తప్పని పరిస్థితుల్లో మోడీ క్షమాపణలు చెప్పి, ఆ చట్టాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ, ఆ తరువాత ఈ మూడేళ్లలో రైతులను ఉద్ధరించే చర్య ఒక్కటంటే ఒక్కటీ చేపట్టలేదు. ఏడాదికి మూడు విడతలుగా విదిల్చే రూ.6 వేల సహాయాన్నే గొప్ప ఉపకారంగా మోడీ పరివారం చెప్పుకుంటోంది. అలాంటి అరకొర విదిలింపులతో దేశ వ్యవసాయ రంగానికి ఒరిగేది ఏమీ ఉండదు. రైతు సమస్యలపై అధ్యయనం చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇటీవల విడుదల నివేదిక కూడా దీనినే స్పష్టం చేస్తోంది. కనీస మద్దతు ధరకు గ్యారంటీ, రుణమాఫీ, పిఎం కిసాన్ నిధుల రెట్టింపు, బ్జడెట్లో వ్యవసాయరంగ వాటా పెంపు వంటి ప్రతిపాదనలు చేసింది. మోడీ ప్రభుత్వం తాను చెప్పుకుంటున్నట్టు రైతులకు ఇప్పటికే చాలా మేళ్లు చేసివుంటే– కొత్తగా ఈ ప్రతిపాదనలు ఎందుకు? రైతాంగం పట్ల కత్తి కట్టినట్టు వ్యవహరించే ధోరణికి బిజెపి ప్రభుత్వం ఇకనైనా స్వస్తి పలకాలి. రైతుల న్యాయమైన డిమాండ్లను తక్షణం నెరవేర్చాలి. భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే ఉదారవాద ఆర్థిక విధానాలను విడనాడాలి. రైతు నిశ్చింతగా ఉండటానికి, వ్యవసాయ రంగం నిలబడటానికి ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలి. వీటి విషయంలో ఖచ్చితమైన నిబంధనలు రావాలి. అప్పనంగా రైతుల న ఉంచి భూములను లాక్కోవడం, వారికి అరకొరగా విదిల్చడం చేస్తున్నారు. మద్దతు ధరలు, ఎరువుల విధానం, మార్కెట్ల బలోపేతం వంటివన్నీ సక్రమంగా జరగాలి. భూములను అప్పనంగా గుంజుకునే విధానం పోవాలి. లాఠీఛార్జీలు చేయడం, వారిని రోడ్డెక్కించే బరితెగింపు పనులు ఇకముందు సాగకుండా చూడాలి. పారిశ్రామిక వేత్తలకు భూములు కావాలంటే బహిరంగ వేలంలో కొనుగోలు చేసుకునేలా కఠిన చట్టాలు తీసుకుని రావాలి. ఇలా చేస్తే తప్ప అన్నదాత మనుగడ సాగదు.

## ప్రభుత్వ రిజిస్ట్రేషన్ లేకుండా ఆస్పత్రులు నడిపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

### డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు..



జమ్మికుంట డిసెంబర్ 4 :శుక్రవారం నాడు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, డాక్టర్ చందు, జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రుల రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న లలిత డెంటల్, బిట్లాస్ డెంటల్, మమత డెంటల్, పి ఆర్ కె డెంటల్, దుర్గ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లను పరిశీలించడం జరిగింది పరిశీలన లో భాగంగా ప్రభుత్వ నిబంధనలు ప్రకారం అనుమతి పత్రాలను వార్డులను మరియు పేషెంట్స్ కు అందిస్తున్న సేవలు వారికి కల్పిస్తున్న సౌకర్యాలు గురించి పరిశీలించారు , పేషెంట్స్ కు సరైన సౌకర్యాలు కల్పించాలని వారిని ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరాదని ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించకూడదని ప్రభుత్వ నిబంధనలకు లోబడి వైద్యం అందించాలని, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ లేకుండా ఆస్పత్రులు నడిపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆసుపత్రి ప్రతినిధులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు..



# తమ్మినేని దారెటు




శ్రీకాకుళం, : మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం పవన్ నో చెప్పారా? జనసేనలో చేరికకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదా? అందుకే తమ్మినేని వెనక్కి తగ్గారా? వైసీపీలో కొనసాగుతానన్న ప్రకటన అందులో భాగమేనా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఇటీవల ఆమదాలవలస అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జిగా.. కొత్త నేతను నియమించారు జగన్. తన కుమారుడికి ఆ పదవి ఇవ్వాలని కోరారు తమ్మినేని. కానీ జగన్ ఓ ద్వితీయ శ్రేణి నేతకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. అప్పటినుంచి పార్టీకి దూరంగా ఉన్నారు తమ్మినేని. పార్టీ కార్యక్రమాల్లో సైతం పాల్గొనడం లేదు. ఇటీవల ఆయన కుటుంబంతో సహా జనసేన లో చేరతారని ప్రచారం పెద్ద ఎత్తున నడిచింది. కానీ ఉన్నట్టుండి తమ్మినేని తాను వైసీపీలోనే కొనసాగుతానని చెప్పడం విశేషం.సందిగ్ధతలో పడిపోయారు సీనియర్ నాయకుడు తమ్మినేని. టిడిపిలో ఒక వెలుగు వెలిగిన ఈ నాయకుడు తర్వాత కష్టాలు ఎదుర్కొన్నారు. జగన్ పుణ్యమా అని స్పీకర్ అయ్యారు. కానీ ఇప్పుడు ఆయన రాజకీయ జీవితానికి ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యాయి.అయితే తమ్మినేని ఒకటి ఆశిస్తే.. జనసేన నుంచి మరో రిప్లయ్ వచ్చింది. తమ్మినేని సీతారాం తెలుగుదేశం పార్టీలోనే ఎదిగారు. పార్టీ ఆవిర్భావం నుంచి 2009 వరకు కొనసాగారు. తరువాత ప్రజారాజ్యంలో చేరారు. ఆ పార్టీ కాంగ్రెస్లో విలీనమైన తర్వాత తెలుగుదేశంలోకి తిరిగి వచ్చారు. కొద్దిరోజుల పాటే ఆ పార్టీలో కొనసాగారు. వైసీపీ ఆవిర్భావం తర్వాత జగన్ వెంట అడుగులు వేశారు. కానీ ఇప్పుడు జగన్ ఆమదాలవలస అసెంబ్లీ నియోజకవర్గ బాధ్యతల నుంచి తప్పించడంతో మనస్థాపానికి గురయ్యారు. టిడిపిలో చేరేందుకు అవకాశం లేకపోవడంతో జనసేనలో చేరడానికి సిద్ధమయ్యారు. అయితే గత ఐదు సంవత్సరాలుగా స్పీకర్ గా ఉన్న తమ్మినేని వ్యవహార శైలిపై అనేక రకాల అభ్యంతరాలు ఉన్నాయి. ఈ విషయంలో చంద్రబాబు నుంచి అభ్యంతరాలు వెళ్లడంతో పవన్ సైతం పునరాలోచనలో పడ్డారు. అందుకే తమ్మినేని చేరికకు బ్రేక్ పడినట్లు ప్రచారం నడుస్తోంది.అయితే ఎట్టి పరిస్థితుల్లో ఆమదాలవలస అసెంబ్లీ టికెట్ ఈసారి తమ్మినేని కుటుంబానికి ఇచ్చే అవకాశం లేదు. కేవలం పెద్దన్న పాత్ర మాత్రమే పోషించాలని జగన్ స్పష్టంగా చెప్పినట్లు సమాచారం. అయితే ఇప్పుడు అనవసరంగా పార్టీ మారడం ఎందుకన్న అభిప్రాయంతో తమ్మినేని ఉన్నారు. కానీ కుటుంబ సభ్యులు మాత్రం వైసీపీలో కొనసాగకూడదని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే తమ్మినేని వైసీపీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నా.. ఐ కమాండ్ నుంచి ఎటువంటి స్పందన లేదు. తమ్మినేని వదులుకోవడానికి వైసిపి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టమైంది. అదే సమయంలో పవన్ నుంచి సైతం గ్రీన్ సిగ్నల్ రాకపోవడంతో తమ్మినేని ఇరకాటంలో పడినట్టు కనిపిస్తున్నారు. అందుకే వైసీపీలోనే కొనసాగుతానని చెప్పినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# కల్లు, గీత కార్మికులకు 340 షాపులు

ఒంగోలు, : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఏపీలో గీత కులాలకు మద్యం దుకాణాలను కేటాయించేందుకు రంగం సిద్ధమైంది. మద్యం దుకాణాల కేటాయింపులో గీత కులాలకు ఇస్తామన్న హామీ నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. మద్యం షాపుల్లో గీత కులాలకు 10 శాతం షాపులు కేటాయించాలని, ఇందుకు సంబంధించి వారం రోజుల్లో నోటిఫికేషన్ విడుదల చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.రాష్ట్రంలో మొత్తం 3,396 మద్యం షాపులు ఉండగా ఇందులో 10 శాతం అంటే 340 షాపులు గీత కులాలకు ఇవ్వనున్నారు. గౌడ, శెట్టి బలిజ, ఈడిగ, గామల్ల, కలాలీ, శ్రీసాయన, శెగిడి, గౌండ్ల, బలిజ, యాత, సోంది వంటి కులాలకు 10 శాతం రిజర్వేషన్ కింద షాపులు కేటాయిస్తారు. షాపులను అక్కడ ఉన్న ఆయా కులాల సంఖ్య ఆధారంగా వారికి కేటాయిస్తారు.ఒక్కొక్కరు ఎన్ని షాపుల కోసం అయినా ఫీజు చెల్లించి ధరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఒక వ్యక్తికి ఒకటే షాపు కేటాయిస్తారు. ఈ షాపుల కాలపరిమితి 2026 సెప్టెంబర్ 30 వరకు ఉంటుంది. దీనిపై ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిన అధికారులు... ఆ వివరాలను సిఎం ముందు ఉంచారు. అన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి నోటిఫికేష్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారుమద్యం రిటైల్ షాపులకు ఇచ్చే మార్జిన్ ను కూడా పెంచుతూ ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు మద్యం షాపులకు 10.5 శాతం మార్జిన్ ఇస్తున్నారు. దీని వల్ల తాము నష్టపోతున్నామని, మార్జిన్ పెంచాలని యజమానులు కోరుతున్నారు. ఈ విషయంలో వాస్తవ పరిస్థితులను పరిశీలించిన ప్రభుత్వం మార్జిన్ ను తెలంగాణలో ఇచ్చినట్లు ఇక్కడ కూడా 14 శాతం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంది.మరోవైపు రూ. 99కి మద్యం అందుబాటులోకి తేవడం, 21 శాతం అమ్మకాలు వీటిపైనే సాగుతున్నాయని... దీని వల్ల అనుకున్న స్థాయిలో ఆదాయం రావడం లేదని అధికారులు వివరించారు. రాష్ట్రంలో 72 శాతం అమ్మకాలు జరిగే 20 మద్యం బ్రాండ్ల రేట్లను తెలంగాణతో పోల్చినప్పుడు ఒక్క బ్రాండ్ తప్ప 19 బ్రాండ్ల మద్యం ఎపిలోనే తక్కువ రేటు ఉందని అధికారులు వివరించారు. ప్రతి సంవత్సరం మద్యం అమ్మకాలు పెరుగుతాయని... అయితే తక్కువ రేట్లకే మద్యం అమ్మకం వల్ల ప్రభుత్వానికి ఆశించిన స్థాయి ఆదాయం లభించడం లేదని అధికారులు తెలిపారు.ఆదాయం తగ్గినా తక్కువ రేటుకే మద్యం అన్ని చోట్లా అందుబాటులో ఉండేలా చూడాలని సిఎం అధికారులను ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్రంలో బెల్ట్ షాపుల విషయంలో కఠినంగా ఉండాలని సిఎం సూచించారు. మద్యం తయారీ, సరఫరా, సేల్స్ ను టెక్నాలజీ సాయంతో పర్యవేక్షించి... నిబంధనల ఉల్లంఘన జరగకుండా చూడాలని సిఎం ఆదేశించారు.హోలోగ్రామ్ ద్వారా ఎక్కడ తయారైన మద్యాన్ని ఎక్కడ అమ్ముతున్నారు అనేది కూడా తెలుసుకోవాలని.... స్టాక్ వివరాలను తెలుసుకుని తప్పు జరిగితే చర్యలు తీసుకోవాలని సిఎం అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఆదాయం కోల్పోయినా పర్వాలేదని ప్రజలకు మంచి జరగాలి అని ఈ మద్యం విధానం తీసుకువచ్చామని . దీన్ని దృష్టిలో పెట్టుకుని ఇతర రాష్ట్రాల మద్యం, నకిలీ మద్యం రాకుండా చూడాల్సిన అవసరం ఉందని సిఎం ఆదేశించారు. ఈ 6 నెలల్లో బెల్ట్ షాపుల మీద 8,842 కేసులు బుక్ చేశామని.... 26 వేల లీటర్లు సీజ్ చేశామని అధికారులు చెప్పగా.... బెల్ట్ షాపుల విషయంలో ఉపేక్షించవద్దని.... వారికి మద్యం అమ్మిన షాపుల పైనా చర్యలు తీసుకోవాలని సిఎం సూచించారు. మద్యం అక్రమ తయారీని అరికట్టేందుకు, బెల్ట్ షాపు లు నియంత్రణకు, మద్యం వల్ల కలిగే అనర్థాలను వివరించేందుకు నవోదయం 2.0 పేరుతో జనవరి నుంచి ప్రత్యేక కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు అధికారులు తెలిపారు.అక్రమంగా మద్యం వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి చర్యల ద్వారా వారి జీవితాల్లో మార్పులు తెచ్చే విధంగా కార్యక్రమాలు చేపట్టనన్నట్లు అధికారులు తెలిపారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన సమీక్షకు మంత్రి కొల్లు రవీంద్ర, ఆబ్కారీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందడి



## వైకుంఠ ద్వారదర్శనం కోసం ఏర్పాట్లు

తిరుమల,జనవరి3 : తిరుమలలో జనవరి 10 నుండి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి విచ్చేసే యాత్రికుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి చెప్పారు. తిరుమలలోని పలు ప్రాంతాలను అదనపు ఇఒ, జెఇఒ వీరబ్రహ్మం, జిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు, సివిఎస్వో శ్రీధర్‌తో కలిసి పరిశీలించారు.

అనంతరం మీడియాతో అదనపు ఇఒ మాట్లాడుతూ.. వైకుంఠ ద్వార దర్శనానికి విచ్చేసే యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టిటిడి అధికారులు, విజిలెన్స్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో శ్రీవారి దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. జనవరి 10, 11, 12వ తేదీలలో అధిక సంఖ్యలో యాత్రికులు రానున్న నేపథ్యంలో అధికారులతో చర్చించి పూర్తి స్థాయిలో ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు.

దర్శనానికి విచ్చేసే విఐపిలకు వారికి అందించే పాసులలోనే దర్శన సమయం, పార్కింగ్ ప్రాంతం, ప్రవేశ, నిష్క్రమణ గేట్ల వివరాలు పొందిపరిచనున్నట్లు తెలిపారు.

విఐపిలు, యాత్రికులు తమకు కేటాయించిన సమయం ప్రకారం మాత్రమే దర్శనానికి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యాత్రికులు తమ పాదరక్షలను గదులలో, వారి వాహనాలలో వదలి రావాలన్నారు. అధిక రద్దీ నేపథ్యంలో తోటి యాత్రికులకు ఇబ్బంది లేకుండా పారిశుద్ధ్యాని పాటించాలని, వ్యర్థాలను టిటిడి ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలోనే వేయాలని కోరారు.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

,గోదావరిఖని : గోదావరిఖని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం నాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆవరణంలో సావిత్రిబాయి పూలే జయంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జై కిసాన్ ఓజో మాట్లాడుతూ యువత సావిత్రిబాయి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సావిత్రిబాయి మహిళా లోకానికి ఆదర్శమని కోయాడా రు.జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓజో. పూలే చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాల్ సాంబశివరావు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ జి సుబ్బారావు. డాక్టర్ శారద, సవిత , కిరణమై, ఉషారాణి ,శ్రీదేవి, స్రవంతి, డాక్టర్ నరేష్, డాక్టర్ సురేష్ డాక్టర్ శంకరయ్య, డాక్టర్ రామకృష్ణ, కిరణ్ సారయ్య, అజయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఆ' సమస్యపై బహిరంగ చర్చ అవసరం..

కొన్ని విషయాలు చాలా చిన్నవిగా కనిపిస్తాయి. కానీ ఆరోగ్యపరంగా వాటి పరిణామాలు మాత్రం చాలా తీవ్రంగా ఉంటాయి. ముఖ్యంగా మహిళల విషయంలో ఇవి చాలా ప్రభావం చూపిస్తుంటాయి. అలా పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు అంతంతమాత్రమే ఉన్నచోట వారు పడే ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఇటీవల రైల్వే బోర్డుకు మహిళా లోకో పైలట్లు రాసిన లేఖలో ఇది స్పష్టమైంది. 'పేలవమైన పని పరిస్థితులు తమ ఆరోగ్యానికి హాని కలిగించాయని, సరైన మరుగుదొడ్లు లేక యుటిఐ, గర్భస్రావాలకు కూడా కారణమయ్యాయ'ని ఆ ఉద్యోగినులు ఆవేదనతో రాసిన లేఖ చర్చకు దారితీసే అంశం. తాము ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి ఎదురైన అనుభవాలు వారి మాటల్లోనే తెలుసుకుందాం. మీనా (పేరు మార్చబడింది) మధ్యప్రదేశ్ వాసి. అసిస్టెంట్ లోకోపైలట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తోంది. 2021 మే నెలలో విధుల్లో ఉండగానే ఆమెకు పొట్టకింద భాగంలో విపరీతమైన నొప్పి వచ్చింది. మొదట్లో అది మామూలు గ్యాస్ నొప్పని ఆమె అశ్రద్ధ చేసింది. అంతకుముందు చాలాసార్లు తను ఆ నొప్పిని భరించింది. కానీ ఈసారి అలా లేదు. దీంతో డాక్టరుని కలిసింది. అక్కడ ఆమెకి ఓ చేదు నిజం తెలిసింది. 'డాక్టర్లు మొదట నాకు పెయిన్‌కిల్లర్‌లు ఇచ్చారు. అయితే సోనోగ్రఫీ చేయించుకోమని సూచించారు. నేను మొదట ఇది గ్యాస్ నొప్పని భావించాను. ఒకవేళ అదీ కాకపోతే యూరిన్ ఇన్‌ఫెక్షన్ ఉంటుందని అనుకున్నాను. కానీ ఆ రెండు జరగలేదు. సోనోగ్రఫీ పరీక్షలో నా కిడ్నీ పక్కన పెద్ద చీముగడ్డ తయారైందని తేలింద'ని ఆమె చెప్పింది. వెంటనే దానికి చికిత్స తీసుకోకపోతే, ఆ గడ్డ పగిలి, అంతర్గత అవయవాలు దెబ్బతింటా యని డాక్టర్లు మీనాకి చెప్పారు. సిక్ లీవ్ తీసుకుని ఆపరేషన్ చేయించుకుంది. సకాలంలో తెలుసుకోవడం వల్ల పెద్ద ప్రమాదం నుండి బయటపడ్డావని డాక్టరు అన్నారు. యూరినరీ ట్రాక్ ఇన్‌ఫెక్షన్ వల్లే గడ్డ ఏర్పడినట్లు తెలుసుకున్న మీనా పని ప్రదేశంలో తను, తనలాంటి వారు పడే ఎన్నో ఇబ్బందులపై మాట్లాడారు.

నీళ్లు తక్కువ తాగేవాళ్లం: గూడ్సు ట్రైన్ లోకో పైలట్‌గా మీనా సుదీర్ఘ పని గంటలు పనిచేస్తున్నారు. 'బ్రేక్ లేకుండా 12 గంటలు పనిచేయాలి. ఈ సమయంలో మా సిబ్బందిలో ఎవరమూ వాష్‌రూమ్ ఉపయోగించుకునేవాళ్లం కాదు. యూరిన్ రాకుండా





ఉండేందుకు నీళ్లు తక్కువ తాగేవాళ్లం. ఒకవేళ వెళ్లాల్సివచ్చినా, బలవంతంగా ఆపుకునేవాళ్లం. ఇలా చాలా సార్లు జరిగింది. ఇలా చేయడం వల్లే నేను ఇంత అనారోగ్యానికి గురయ్యాను. అయితే ఈ సమస్య నా ఒక్కదానిదే కాదు' అంటున్నారు ఆమె.

ప్లాట్‌ఫామ్, రన్నింగ్‌రూమ్‌లోనే..: ఉత్తరప్రదేశ్‌కి చెందిన సమీరా తాను ఎదుర్కొన్న సమస్యల గురించి ఇలా చెబుతోంది. 'సాధారణంగా చాలా ట్రైన్లలో వాష్‌రూమ్ క్యాబిన్లు ఉండవు. ఒకవేళ ఉన్నా వాటిల్లో ఎక్కువ గంటలు నీటి సౌకర్యం ఉండదు. స్టేషన్లో కూడా మాకోసం స్పెషల్ వాష్‌రూమ్‌లు లేవు. అర్జంటుగా వెళ్లాల్సివచ్చినప్పుడు మేము స్టేషను ప్లాట్‌ఫామ్ లేదా రన్నింగ్ రూమ్ వరకు వెళతాం. అక్కడికి చేరుకోవడానికి సుమారు 5 నిమిషాలు పడుతుంది' అని అంటోంది. 30 ఏళ్ల సమీర వివాహిత. పిల్లలను కనాలని ప్లాన్ చేసుకుంటోంది. ఈ సమయంలోనే ఆమె మొదటిసారి గర్భం దాల్చింది. పుట్టబోయే పండంటి బిడ్డ కోసం ఎన్నో కలలు కంది. అయితే విపరీత పనిగంటలు, ఒత్తిడి వల్ల మూడు నెలలకే ఆమె తన బిడ్డను కోల్పోయింది. ఇది ఒకటి, రెండు సార్లు కాదు. వరుసగా నాలుగైదు సార్లు జరిగింది. ఈ బాధ ఆమెని మానసికంగా కుంగదీసింది. ఇప్పుడు ఆరోసారి గర్భందాల్చినా ఆమె తీవ్ర భయందోళనల మధ్యే విధులకు హాజరవుతోంది.

ప్రత్యేక సదుపాయాలు లేవు: లోకోపైలట్ జూహీ కూడా తన అనుభవాన్ని ఇలా చెబుతోంది.. 'పని ప్రదేశంలో మరుగుదొడ్ల సమస్య ప్రతి మహిళా ఎదుర్కొనే సాధారణ సమస్య. ఒక్క మరుగుదొడ్లే కాదు, ఏ పని చేయాలన్నా వారి శక్తికి మించి పనిచేయాల్సి వస్తుంది. మాల్స్, హొటల్స్, హాస్పిటల్స్, బట్టల దుకాణాలు వంటి తదితర సంస్థల్లో పనిచేసే మహిళల కోసం అక్కడ ప్రత్యేక సదుపాయాలంటూ ఏమీ ఉండవు. మా క్యాబిన్ నుండి కిందకి దిగడానికి మేము నిచ్చెనలు ఉపయోగించాల్సి వస్తుంది. అవి నేల నుండి చాలా ఎత్తుకి బిగించబడి ఉంటాయి. దీంతో మేము 3 నుండి 4 అడుగుల దూరం కిందికి, పైకి దుమకాల్సి వస్తుంది. ఒక్కోసారి గూడ్సు ట్రైను ప్లాట్‌ఫారమ్ దగ్గర ఆగదు. అప్పుడు మా బాధ మరింత పెరుగుతుంది' అని చెప్పిన జూహీ, గతేడాది తన క్యాబిన్ నుండి కిందికి దిగుతూ కాలు జారి పడిపోయింది. భుజాలకి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స తీసుకుని విధుల్లో చేరినా లోకోపైలట్‌గా పనిచేసే శక్తి లేక ఆఫీసుపని చేస్తానని అభ్యర్థించింది. అయితే చాలా తక్కువ కాలంలోనే తిరిగి విధుల్లోకి చేరమని ఆమెపై ఒత్తిడి ఎక్కువైంది. ఈ పరిస్థితినే ఆమె తన మాటల్లో ఇలా చెబుతోంది.'చాలా మంది మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడాలని కోరుకుంటారు. కానీ పని చేసే చోట సరైన మౌలిక సదుపాయాలు లేక నానా యాతనలు పడతారు. మహిళలు పనిచేసే ప్రతి రంగంలోనూ ఆమెకంటూ ప్రత్యేక వసతులు కల్పించడం కనీస బాధ్యత' అని జూహీ తన ఆవేదనను వ్యక్తపరిచారు. ఇండియన్ రైల్వేస్‌లో మహిళా లోకోపైలట్లు 2000 మందికి పైగా ఉన్నారు. వీరిలో అనారోగ్యంతో చికిత్స తీసుకుంటున్న వారిలో అత్యధికులు యూరినరీ ఇన్‌ఫెక్షన్ల సమస్యతో బాధపడుతున్న వారేనని ఓ ప్రముఖ మీడియా సంస్థ చేసిన సర్వేలో తేలింది. అపరిశుభ్ర వాతావరణం వల్ల యూరిన్ ఇన్‌ఫెక్షన్, యుటెరన్ ఫైబ్రాయిడ్స్, అధిక రక్తపోటు, గర్భస్రావాలు తరచూ ఈ లోకోపైల ట్లు ఎదుర్కొంటున్నట్లు కూడా నివేదికలో స్పష్టమైంది. మీనా, సమీర, జూహీ.. మాత్రమే పని ప్రదేశంలో సమస్యలు ఎదుర్కొనడం లేదు. ఏ రంగమైనా, ఏ స్థాయి ఉద్యోగమైనా ప్రతి మహిళా కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. కానీ ఎక్కడో కొన్ని చోట్ల మాత్రమే ఆ సమస్యలు వెలుగులోకి వస్తాయి. సమస్యలపై స్పందించడంలో ఈ మహిళలు ఒకడుగు ముందుకు వేశారు. వీరు వేసిన బాట ఎంతోమందికి ఆదర్శం.

## డిఎన్టి హాస్టల్ పునః ప్రారంభానికి చర్యలు తీసుకోవాలి

**మండలంలో మోడల్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేయాలి**

**బీసీ బాలికల వసతి గృహ ఏర్పాటు చేయాలి**

:దేవనకొండ జనవరి 4: మండలంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి ఒక చర్యలు తీసుకుని విద్యారంగ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు మధు, భాస్కర్ లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం దేవనకొండ కు వచ్చిన ఎంపీ పంచలింగాల బస్తిపాటి నాగరాజును ఏఐఎస్ఎఫ్ మండల ప్రతినిధి బృందం కలిసి విద్యారంగ సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ... మండలంలో విద్యారంగ అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మండలనీలోని 44 గ్రామాలకు కేంద్రబిందువైన దేవనకొండ నందు హాస్టల్ వసతి లేక విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే దుస్థితి దాపురించిందని అన్నారు. జిల్లాలోని అన్ని మండలాలలో మోడల్ స్కూల్ ఉన్నప్పటికీ దేవనకొండలో ఇప్పటివరకు మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేయలేదన్నారు. మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తే మెరుగైన విద్య ఇక్కడ ప్రాంత పేద విద్యార్థులకు అందుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలో బాలిక విద్య ప్రోత్సహించడంలో భాగంగా బీసీ బాలికల వసతిగృహాన్ని ఏర్పాటు చేసి బాలిక విద్యకు పెద్దపీట వేయాలన్నారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్య వైఖరి కారణంగా దేవనకొండ మండలం విద్యాభివృద్ధిలో చాలా వెనుకబాటుకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారము లో ఉన్న కూటమి ప్రభుత్వం దేవనకొండ మండల విద్యారంగ అభివృద్ధి పట్ల ప్రత్యేక చొరవ తీసుకొని మండలంలో డిఎన్టి హాస్టల్ పునఃప్రారంభించడానికి తగు చర్యలు తీసుకోవాలని, అలాగే మండలంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని, బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని, అంతేకాకుండా యువకులు, విద్యార్థులు, వయోజన వృద్ధులు వారి అవసరార్థం క్రీడా ప్రాంగణనీ కోసం స్థలం కేటాయించాలని వారు ఎంపీని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు సురేంద్ర, రవితేజ, రవీంద్ర, భరత్, తేజ, నాగరాజు, వీరేంద్ర, సుధాకర్, రఫీ, శంకర్, రామంజి తదితరులు పాల్గొన్నారు.

# హోమ్ మంత్రి పీఏ పై వేటు

విజయవాడ, జనవరి 4,: హోం మంత్రి అనిత పీఏ జగదీశ్‌పై వేటు.. అసలేం జరిగిందంటే.. ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత వద్ద ప్రైవేటు పీఏగా పనిచేస్తున్న సంధు జగదీష్‌పై వేటు పడింది. అవినీతి ఆరోపణల నేపథ్యంలో జగదీష్‌ను ఆ పోస్టు నుంచి తొలగించారు. ఇక, బదిలీలు, పోస్టింగులు, సిఫార్సుల కోసం జగదీష్ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా సెటిల్‌మెంట్ దందాలు కూడా చేస్తున్నారని కూడా పలువురు ఆరోపించారు. జగదీష్ వ్యవహారంపై ప్రభుత్వానికి, టీడీపీ అధిష్టానానికి ఫిర్యాదులు అందాయి. దీంతో జగదీష్ వేటు పడింది.ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత వద్ద ప్రైవేటు పీఏగా పనిచేస్తున్న సంధు జగదీష్‌పై వేటు పడింది. అవినీతి ఆరోపణల నేపథ్యంలో జగదీష్‌ను ఆ పోస్టు నుంచి తొలగించారు. వివరాలు.. వంగలపూడి అనిత వద్ద జగదీష్ ప్రైవేటు పీఏగా పనిచేస్తున్నారు. అయితే జగదీష్‌పై పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. బదిలీలు, పోస్టింగులు, సిఫార్సుల కోసం అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా సెటిల్‌మెంట్ దందాలు కూడా చేస్తున్నారని కూడా పలువురు ఆరోపిస్తున్నారు. పాయకరావుపేట నియోజకర్గంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు అనితను కలవడానికి వెళ్లిన సమయంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే మంత్రి అనిత తర్వాత తానే అన్నట్టుగా జగదీష్ వైఖరిపై టీడీపీ క్యాడర్ సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అయితే జగదీష్‌పై ఎన్ని ఆరోపణలు, విమర్శలు వచ్చినప్పటికీ హోం మంత్రి అనిత మాత్రం వాటిని పట్టించుకోలేదు.

# ఏపీలో వైరల్ అవుతున్న సోషల్ మీడియా క్యాంపెయిన్స్

గుంటూరు, : సోషల్ మీడియాపై ఏపీ సర్కార్ నయా ప్రచారాన్ని ప్రారంభించింది. సోషల్ మీడియాను మంచికి వాడుదామంటూ భారీ హోర్డింగ్‌లతో ప్రజలకు పిలుపు ఇస్తుంది. మరోవైపు సినీ సెలబ్రిటీలు కూడా రంగంలోకి దిగి ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాను మంచి కోసమే ఉపయోగించుకోవాలని, అంతే తప్పా తప్పుడు ప్రచారంతో ఇతరుల పట్ల ద్వేషం ప్రదర్శించొద్దని కోరుతున్నారు.సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ప్రచారం, విద్వేష, విషపూరిత రాతలు వద్దని కోరుతోంది. చెడు పోస్టులు చేయొద్దని విజ్ఞప్తి చేస్తోంది. అసత్య ప్రచారాలకు, దూషణలకు స్వస్తి పలుకుదామంటూ ప్రజలకు పిలుపు ఇస్తోంది. సోషల్ మీడియాపై ప్రజలను, నెటిజన్లను చైతన్యపరిచేలా పోస్టులు చేయాలని సూచిస్తోంది. సోషల్ మీడియాను మంచికి వాడుదాం అంటూ పలు నగరాల్లో భారీ హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు వెలిశాయి. అలాగే ఆటోలపై పోస్టర్లు అతికించి ప్రచారం చేస్తోన్నారు. చెడు వినొద్దు, చెడు చూడొద్దు, చెడు మాట్లాడవద్దు అనే గాంధీజీ సూక్తి కాన్సెప్ట్‌తో సోషల్ మీడియాపై క్యాంపెయిన్ చేస్తోంది.త్రీ మంకీస్ బొమ్మకు ఫోర్త్ మంకీ చేర్చి చెడు పోస్టులు వద్దంటూ ఆసక్తికరంగా హోర్డింగులు ప్రభుత్వం పెట్టింది. పోస్ట్ నో ఈవిల్ (చెడు పోస్టు వద్దు) పేరుతో నాలుగో మంకీ బొమ్మతో భారీ హోర్డింగ్‌ల ఏర్పాటు చేశారు. మేక్ సోషల్ మీడియా ఎ పాజిటివ్ ఎక్స్‌పీరియన్స్ పేరుతో ప్రధాన కూడళ్లలో హోర్డింగ్స్ పెట్టారు. సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ప్రచారం చేయవద్దని, విద్వేష, విషపూరిత రాతలు వద్దంటూ ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాను మంచికి, పాజిటివ్ అంశాలకు వేదికగా మార్చుదామని అనే స్లోగన్‌తో పిలుపు ఇస్తున్నారు.విజయవాడ-గుంటూరు దారిలో తాడేపల్లి హైవే వద్ద భారీ హోర్డింగ్‌ల పెట్టారు. రాజధాని అమరావతితో పాటు తిరుపతి, విశాఖపట్నం వంటి నగరాల్లో ఫ్లెక్లీలు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. అందరికీ అర్థమయ్యేలా ఆంగ్లం, తెలుగు భాషల్లో వీటిని ప్రదర్శించారు. సోషల్ మీడియాలో విష ప్రచారాన్ని, వ్యక్తిత్వ హననాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం, ఈ తరహా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇప్పటికే బూతులు, మార్ఫింగ్‌లతో పోస్టుల పెట్టిన వారిపై ఇప్పటికే ప్రభుత్వం కఠిన చర్యలకు దిగింది. సోషల్ మీడియాపై ప్రజలను, నెటిజన్లను చైతన్యపరిచేలా తాజాగా క్యాంపెయిన్ నిర్వహిస్తోంది.ఈ క్యాంపెయిన్‌లో హీరో, హీరోయిన్ సినీ ప్రముఖులు భాగస్వామ్యం అయ్యారు. శ్రీలీల, అడవి శేషు, అఖిల్ తదితర నటీనటులు కూడా ప్రచారం చేస్తున్నారు. హీరోయిన్ శ్రీలీల వీడియో విడుదల చేశారు. "లైక్స్ కోసం, వ్యూస్ కోసమని తప్పుడు వార్తాలను ప్రచారం చేయొద్దు. మీ వ్యూస్ కోసం ఇంకొకరిని యూజ్ చేసుకోవద్దు. అసత్య ప్రచారాలకు దూరంగా ఉందాం. సామాజిక బాధ్యత వహిద్దాం" అంటూ పేర్కొన్నారు.హీరో నిఖిల్ విడుదల చేసిన వీడియోలో "మనం ఒక వస్తువు కొనేటప్పుడు ఎలాగైతే ఎక్స్‌పైర్ డేట్ చూస్తాం. కానీ సోషల్ మీడియాలో పోస్టు చేసేటప్పుడు అది నిజమా? కాదా? అని ఎందుకు చెక్ చేయం. ఎందుకంటే ఏమవుతుందిలే అనే క్యాజువల్‌గా తీసుకుంటాం. కానీ మీరు సరదాగా షేర్ చేసే ఆ ఫేక్ న్యూస్ కొన్ని జీవితాలను నాశనం చేస్తోంది. కనుక మీరు న్యూస్ షేర్ చేసేముందు, అది నిజమా? కాదా? అని ఒకసారి చెక్ చేసుకోండి. సోషల్ మీడియాను పది మందికి ఉపయోగపడేలా వాడుదాం. అంతేతప్ప ఇబ్బందిపెట్టేలా కాదు" అంటూ పేర్కొన్నారు.నటుడు అడవి శేషు విడుదల చేసిన వీడియోలో "ఏమవుతుందిలే అనుకుని ఒక అమ్మాయి పోస్టు కింద చెడ్డ కామెంట్ పెడితే, అది చదివి వారు ఆందోళన చెందుతారు. ఏం కాదులే అనుకుని ఫేక్ న్యూస్ షేర్ చేస్తే, అదే నిజమని చాలా మంది అనుకుంటారు. సో కాస్త ఆలోచిద్దాం. బాధ్యతగా ఫేక్ న్యూస్ షేర్ చేయొద్దు. చెడ్డ కామెంట్లు పెట్టొద్దు" అని అన్నారు. మరోవైపు జనసేన పార్టీ కూడా సోషల్ మీడియా వేదికగా క్యాంపెయిన్ నిర్వహిస్తోంది.ఉద్యమం చేస్తున్నది ఎవరు: అందరికీ అర్థమయ్యేలా ఆంగ్లం, తెలుగు భాషల్లో వీటిని ఏర్పాటు చేశారు.సోషల్ మీడియాను మంచి కోసం వాడుదాం అంటూ ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ ద్వారా చైతన్యం తెచ్చేందుకు వీటిని ఏర్పాటు చేసినట్లుగా తెలుస్తోంది. చిన్న చిన్న పోస్టర్లు కాదు ఏకంగాపెద్ద పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఈ ఫ్లెక్సీలు చర్చనీయాంశం అవుతున్నాయి. సోషల్ మీడియా వల్ల జరుగుతున్న అనర్థాలు.. మంచి కోసం ఎలా ఉపయోగించుకోవాలన్న చర్చ కూడా వస్తోంది. ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే.. వీటిని ఎవరు ఏర్పాటు చేశారనేదానిపై మాత్రం స్పష్టత లేదు. సినిమా తారలతోనూ ప్రచారం చేయిస్తున్నారు. సలహాలు, నీతులు ఉరకనే చెబుతారు. భారీ హోర్డింగ్‌లకు వేలల్లో వసూలు చేస్తారు ఇలా అన్ని సిటీల్లో వేయాలంటే లక్షలు ఖర్చవుతుంది. అయినా ఎవరూ ఖర్చు పెట్టి చెప్పరు. కానీ ఏపీలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల విషయంలో ఎవరి పేర్లు లేవు. ప్రభుత్వం ఏర్పాటు చేసి ఉంటే జారీ చేసిన వారు సమాచార, ప్రచార సంబంధాల శాఖ అని వేసుకునేవారు. కానీ అలా వేయలేదు. ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేసి ఉంటే అంత ఖర్చుపెట్టి పబ్లిసిటీ చేసుకోవడం లేదు.


# భారత రాష్ట్రసమితి వర్సెస్ భారత జాతీయ కాంగ్రెస్..

## బస్తీ మే సవాల్...

హైదరాబాద్, జనవరి 4,: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు మహేష్ గౌడ్ గురువారం బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు, ఎమ్మెల్సీ కవితకు సవాల్ విసిరారు. బీసీలపై కపటప్రేమను చూపుతున్న కవిత, ముందుగా తన ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు.హైదరాబాద్ పీసీసీ కార్యాలయంలో మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ బీసీలను వంచించడమే కాకుండా, వారికి న్యాయంగా అందాల్సిన నిధులను ఏ ఒక్క సంవత్సరంలో కూడా ఖర్చు చేయకుండా వారిని నిట్టనిలువునా ముంచిందని విమర్శించారు. ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత బీసీలపై కపట ప్రేమ చూపుతూ కల్వకుంట్ల కుటుంబం వారిపై మొసలికన్నీరు కారుస్తోందన్నారు.బీసీలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ మాత్రమే చేయగలదన్న మహేష్ గౌడ్, అధికారం పోయిన తర్వాత బీఆర్ఎస్ కు బీసీలు గుర్తుకొచ్చారన్నారని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసి వారి గొంతు కోసింది బీఆర్ఎస్ అన్నారు. లిక్కర్ స్కాంలో మరకంటించుకున్న ఎమ్మెల్సీ కవిత దాన్ని పోగొట్టుకోవడంతో పాటు బీఆర్ఎస్ పార్టీలో ఆమెకు ప్రాధాన్యత తగ్గడంతో ఎటూ పాలుపోని ఆమె, రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడం కోసం ఇప్పుడు బీసీల పేరిట కపట నాటకం మొదలు పెట్టారని సీరియస్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్




పార్టీ అధ్యక్షులుగా బీసీ నేతను ఏర్పాటు చేయడం సాధ్యపడుతుందా..? మీ ప్రభుత్వ హయాంలో మంత్రులుగా బీసీలకు ఎంత ప్రాధాన్యతిచ్చారో బహిరంగ రహస్యమేనని విమర్శించారు మహేష్ గౌడ్. మీ పాలనలో బీసీలను అడుగడుగున అణగదొక్కిన మీరు, ఇప్పుడు బీసీ జపం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందన్నారు. బీసీల పేరుతో ధర్నా చేయాలని నిర్ణయించిన మీకు టీపీసీసీ అధ్యక్షులుగా కొన్ని ప్రశ్నలను సంధిస్తున్నానని, మీరు వీటికి సరైన సమాధానం కవిత చెప్పాలన్నారు. ప్రశ్నలు ఇవే..: కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రస్తుతమున్న రిజర్వేషన్లను 23 శాతం నుండి 42 శాతానికి పెంచడం కోసం చర్యలు తీసుకొని, అందులో భాగంగా సమగ్ర కుటుంబ సర్వే చేపడుతున్నాం. బీసీలకు రిజర్వేషన్లు పెంచడం ద్వారా పంచాయతీలు, మున్సిపాల్టీల్లో కొత్తగా 23,973 మంది బీసీలకు ప్రాతినిథ్యం లభించే అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టినందుకు ధర్నా చేస్తున్నారా..? స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణకు చర్యలు చేపడుతున్నందుకు ధర్నా చేస్తున్నారా..? స్థానిక సంస్థల్లో బీసీలకు కల్పించాల్సిన రిజర్వేషన్ల శాతాన్ని నిర్ధారించడానికి గాను ప్రజా ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలో కమిటీని నియమించినందుకు ధర్నా చేస్తున్నారా..?. జనాభా ప్రాతిపదికన బీసీలకు అన్ని రంగాల్లో న్యాయం జరిగేందుకు రాష్ట్రంలో కులగణన చేపట్టినందుకు ధర్నా చేస్తున్నారా..? గత బీఆర్ఎస్ పాలనతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సంక్షేమ బడ్జెట్ను 2971.32 కోట్ల రూపాయలకు పెంచినందుకు ధర్నా చేస్తున్నారా..? కాంగ్రెస్ ప్రభుత్వం గీతన్నల ఆవేదనను గుర్తించి తాడి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ధర్నా చేస్తున్నారా..? గీతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం కాటమయ్య రక్షణ కార్మక్రమాన్ని ప్రారంభించినందుకు ధర్నా చేస్తున్నారా..? బీసీ సామాజిక వర్గానికి సంబంధించి 10 సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేసినందుకు ధర్నా చేస్తున్నారా..? ఎమ్బీసీ కార్పొరేషన్కు రూ.400 కోట్లు కేటాయించినందుకు ధర్నా చేస్తున్నారా..? మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల్లోని వివిధ విభాగాల్లో 5136 మంది ఉద్యోగులను నూతనంగా నియమించినందుకు ధర్నా చేస్తున్నారా..? బీసీ హాస్టళ్లకు పక్కా భవనాల నిర్మాణాల్లో భాగంగా ఇప్పటికే 20 నిర్మాణాలకు కోసం 100 కోట్ల రూపాయలను కేటాయించినందుకు ధర్నా చేస్తున్నారా..? గురుకులాల్లో డైట్ కాస్మోటిక్ చార్జీలు 40 శాతానికి పెంచినందుకు ధర్నా చేస్తున్నారా..? 28 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నూతనంగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నందుకు ధర్నా చేస్తున్నారా..? బీసీ కార్పొరేషన్ కు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 73 కోట్ల రూపాయలను కేటాయించినందుకు ధర్నా చేస్తున్నారా..? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటుందని, ఓర్వలేని రాజకీయాలు వద్దన్నారు. బీసీల అభివృద్ధి కోసం పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన చర్యలు, ప్రస్తుతం ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో చేపట్టిన చర్యలపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. బీసీల కోసం మరింత ప్రయోజనకరంగా ఉండేలా సలహాలు, సూచనలు ఇవ్వాల్సింది పోయి ధర్నా చేపట్టడం దురదృష్టకరమని మహేష్ గౌడ్ అన్నారు. మరి కవిత వీటికి ఏం సమాధానం ఇస్తారో వేచిచూడాలి.




# ప్రపంచంలోని అంధులందరికీ అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన శాస్త్రీయ వాది, మేధావి

# లూయిస్ బ్రెయిలీ

## -నేడు ఆయన జయంతి మరియు ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం

ప్రపంచంలోని అంధులందరికీ అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన శాస్త్రీయ వాది, మేధావి లూయిస్ బ్రెయిలీ... ఆయన ఫ్రాన్స్ దేశంలో పారిస్ నగరానికి 20 మైళ్ళ దూరంలోనున్న మారుమూలలో నున్నటువంటి రాన క్రూవె గ్రామంలో మౌనిక్ సైమన్ దంపతులకు జనవరి 4, 1809లో జన్మించారు. దారిద్ర్య రేఖకు మైళ్ళ దూరంలోనున్న నిరుపేద కుటుంబం, మౌనిక్ సైమన్ దంపతులకు ముగ్గురు సంతానంలో చివరి వాడే లూయిస్ బ్రెయిలీ. మౌనిక్ సైమన్ దంపతులు వృత్తిరీత్యా చర్మకారులు. లెదర్ ఉపయోగించి జీన్లు, రకాల సామాగ్రి తయారుచేసి చుట్టుపక్క ఊళ్లల్లో అమ్ముకుంటూ పోషణ సాగించేవారు. లూయిస్ బ్రెయిలీ చాలా చురుకైనవాడు. మూడు సంవత్సరాల వయసున్నప్పుడే వాళ్ళ అన్న పుస్తకాలు చదివేవాడు. తన తండ్రితో ఒక రోజు గుర్రపు జీన్లు తయారుచేసుకునే వాళ్ళ షాపుకు వెళ్ళాడు. అక్కడున్న పదునైన చువ్వ, కత్తులతో తండ్రిని అనుకరిస్తున్నాడు. తండ్రి కూడా పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఈసారి మాత్రం పదునైన కత్తి నాన్నను అనుకరిస్తూ ఉన్న క్రమంలోనే ఎగిరి వచ్చి ఒక కంటిలో గుచ్చుకుంది. స్థానిక హాస్పిటల్‌లో వైద్యునికి తల్లిదండ్రులు చూపించారు. బీదరికం కారణంగా మంచి వైద్యం అందిచ లేకపోవడంతో కంటిచూపు మొత్తం పోయింది. మొదట ప్రమాదానికి గురైన కన్ను కొంత కాలానికే ఇన్‌ఫెక్షన్ అయి రెండవ కంటిచూపు తన 5వ ఏట పూర్తిగా కోల్పోయి అంధత్వానికి దారితీసింది. అందరిలాగానే తన కొడుకు చదువుకోవాలనే ఆశయంతో మౌనిక్ సైమన్ దంపతులు లూయిస్ బ్రెయిలిని అక్క అన్నతో పాటుగా వారి గ్రామంలో నున్న పాఠశాలకు పంపించారు. ఆ పాఠశాలలో బ్రెయిలీ కనబరిచిన అద్భుత ప్రతిభను గమనించిన తన తండ్రి చెక్కపై మేకుల అక్షరాల రూపంలో బిగించి వాటిని తాకడం ద్వారా బ్రెయిలీకి అక్షర జ్ఞానం కలిగించాడు. చదువుకోవాలనే పట్టుదలను తన తెలివితేటల్ని చూసి ఉపాధ్యాయులే ఆశ్చర్యానికి గురైయ్యేవారు. ప్రపంచంలో మొదటగా 1784లో వాలంటీస్ హవే చేత ప్రారంభం అయిన అంధుల పాఠశాలలో పుస్తకాలు అన్నీ కాగితంపై మేకులతో ఉబ్బెత్తుగా చేసి అంధులు తడిమడం ద్వారా గుర్తుపట్టేట్లు చేసి విద్యాబోధన చేసేవారు. ఈ పుస్తకాలు పెద్దగా బరువుగా ఖరీదైనవిగా ఉండడంవల్ల వీటి ద్వారా విద్యాభ్యాసం సాధ్యపడేది కాదు. దీనితో సంతృప్తి చెందనటువంటి లూయిస్ బ్రెయిలి 1821లో చార్లెస్ బార్ బెరియన్ అను సైన్యాధికారి రూపొందించినటువంటి పాఠశాలలో రహస్య డీకోడ్ భాష ద్వారా సైనికులకు 12 చుక్కలతో మాత్రమే శిక్షణను ఇచ్చేవాడు. బార్ బెరియన్ పాఠశాలలో చేరి 12 చుక్కల లిపితో కొంత కాలం చదువుకొనసాగింది. దానితో సంతృప్తి చెందకుండా దానిపై అనేక పరిశోధనలు చేయడం ప్రారంభించాడు. దాదాపు 11 సంవత్సరాల పరిశోధనల అనంతరం 1832లో అభివృద్ధి చెందిన సరళ పద్ధతిలో చుక్కల లిపిని కనుగొన్నాడు. ఈ లిపికి బ్రెయిలి పేరు మీదగానే నామకరణం చేయడం మూలంగా బ్రెయిలీ లిపి అని పేరు వచ్చింది. లూయిస్ బ్రెయిలీ మేధాశక్తికి బహుమతిగా నేషనల్ స్కూల్ ఫర్ ది బ్లైండ్ నందు ప్రొఫెసర్ పోస్టుకు 1833లో ఎంపికయ్యారు. లూయిస్ బ్రెయిలి విద్యార్థులకు హిస్టరి, ఆల్‌జిబ్రా, చరిత్ర పాఠ్యాంశాలు బోధించేవారు. 1831లో 6 చుక్కల లిపిని కనుగొన్నప్పటికి కూడా ప్రశాంతంగా ఉండకుండా నిరంతరం శ్రమిస్తూ 1839లో సున్నితమైన సులభతరమైన డెకాపాయింట్ అను కొత్త పద్ధతిని ఉపయోగించి పేపరుపై రంధ్రాలు సులభంగా చేసే పద్ధతిని కనిపెట్టి బ్రెయిలీ లిపిని అభివృద్ధి పరిచాడు. లూయిస్ మంచి సంగీత విద్వాంసుడు. ఇతను 1834 – 1839 వరకు ఫ్రాన్స్ దేశంలోనున్న చర్చిల్లో సంగీత ప్రదర్శనలు ఇచ్చేవాడు. వాలంటీస్ హాలే చనిపోయిన తర్వాత అనంతరం వచ్చిన అంధుల పాఠశాల ప్రిన్సిపల్‌గా వచ్చినటువంటి డాక్టర్ అలెగ్జాండర్ ఫ్రాన్సిస్, లూయిసను చరిత్ర పుస్తకాన్ని మొత్తం బ్రెయిలి లిపిలోకి అనువాదం చేసినందుకు తన ఉద్యోగం నుంచి తీసేసాడు. లూయిస్ బ్రెయిలీ కనిపెట్టిన లిపి ప్రస్తుతమున్న కంప్యూటర్ భాషకు వీలుగా రూపొందించబడిందంటేనే లూయిస్ బ్రెయిలీ ముందు చూపు ఎంతో అర్థమవుతుంది. బ్రెయిలీ లిపి కనుగొనబడిన తర్వాత సమాచార రంగంలో అంధులకు విప్లవాత్మకమైన మార్పు వచ్చింది. లూయిస్ బ్రెయిలీ చనిపోయిన తర్వాత ఆయన గొప్పతనాన్ని గుర్తించిన ప్రపంచ దేశాలు తన పేరు మీద పోస్టల్ స్టాంపులు, కరెన్సీ విద్యా సంస్థలకు, పట్టణాలకు పేర్లను పెట్టుకుంటున్నాయి. మన దేశంలో రెండు రూపాయల కాయిన్‌ను, యుఎసఎ ఒక డాలరును, ఫ్రాన్స్, జర్మనీ ప్రపంచ వ్యాపితంగా చెల్లుబాటయ్యే పోస్టల్ స్టాంపును విడుదల చేసింది. మానసిక సామర్థ్యానికి వైకల్యం అడ్డుకాదని ఆత్మవిశ్వాసం ఉంటే ఏదైనా సాధించవచ్చునని అంధుడై అంధుల కోసం ప్రస్తుతం ఉన్న కంప్యూటర్ పరిజ్ఞానానికి అనుకూలంగా చిన్ననాటి నుంచి అనారోగ్యం సమస్యలతో బాధపడుతున్న లూయిసను ట్యుబరిక్యులోస్ అను మహమ్మారి వ్యాధి పట్టిపీడించడంతో 1852లో తన సొంత గ్రామం అయిన క్రూవెలో ప్రాణాలు విడిచాడు. లూయిస్ బ్రెయిలీ చనిపోయిన రెండు సంవత్సరాల అనంతరం లిపి ప్రాచుర్యంలోకి వచ్చింది. యూరప్‌లో 1873 అనంతరం లిపి విస్తరించింది

# గీత కార్మికులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తా

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

కమాన్ పూర్ 4 పాలకుర్తి మండలం రానాపూర్ కన్నాల ఎలుకలపల్లి గ్రామాల గీత కార్మికులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తారని మంథని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి పుట్ట మధు అన్నారు. శుక్రవారం పాలకుర్తి మండలం లోని రానాపూర్ శివారులోని ఈత వనంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో వంటవార్పును నిర్వహించారు. ముందుగా ఎన్ టి పి సి యాజమాన్యం తొలగించిన ఈతవనాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పుట్ట మధు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న రానాపూర్ కన్నాల ఎలుకలపల్లి గ్రామాల గౌడ కులస్తులకు ఎన్టిపిసి వారు చెట్లను తొలగించడం వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొంది అని మధు అన్నారు. ఎన్టిపిసి సంస్థ వారు ఇప్పటికైనా మానవతా దృక్పథంతో వారి పొట్టలు కొట్టకుండా ఈత వనాన్ని తొలగించకూడదని అన్నారు. దీనికిగాను ప్రభుత్వం కూడా చొరవ తీసుకొని గీత కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. వందలాది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో గీత కార్మికులకు పెద్దదిక్కుగా ఉన్న ఈత చెట్లను తొలగిస్తే వారికి జీవనోపాధి లేకుండా పోతుందని వారి కుటుంబాలు రోడ్డున పడే దుస్థితి నెలకొందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు అధికారులు జోక్యం చేసుకొని ఈ గౌడ కులస్తులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు రాష్ట్ర అధ్యక్షుడు మల్లన్న. గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంజి గౌడ్. మోగు దెబ్బ జిల్లా అధ్యక్షుడు బిందె నాగభూషణం రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ఎరుకల రాజయ్య ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఉంద్రా శంకర్ మాదిగ పర్యావరణ వేత్త. ఉమామహేశ్వరరావు గౌడ సంఘం అధ్యక్షుడు వేగలోపు రాజయ్య గౌడ్. నాగుల నారాయణ గౌడ్ ఉపాధ్యక్షుడు. గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఆడెపు శ్రీనివాస్. మాజీ సర్పంచ్ బాలసాని స్వరూప కుమార్ గౌడ్. మల్కా రామస్వామి. సముద్రాల కనకయ్య గౌడ్. బాలకోని కుమార్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్. సముద్రాల కనకయ్య. నేరెళ్ల శ్రీనివాస్. కోల నరస గౌడ్ ఎలకలపల్లి మాజీ సర్పంచ్ రాజ్ కుమార్. సర్పంచ్ రాజు నాయక్ జీడి నగర్ ఎంపీటీసీ బండారి కిరణ్ కన్నాల మాజ ఎంపీటీసీ అతిక్ జీనగర్ మాజీ సర్పంచ్ సూర సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరాం ఘర్ బ్రిడ్జి ప్రారంభానికి ముహూర్తం

హైదరాబాద్, జనవరి 4, : హైదరాబాద్‌లోని ఆరాంఘర్ నుండి జూ పార్క్ వరకు నిర్మించిన ఫ్లైఓవర్ ప్రారంభ తేదీ వాయిదా పడింది. దీంతో ట్రాఫిక్ కష్టాల నుంచి ఉపశమనం పొందేందుకు హైదరాబాద్ వాసులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఫ్లైఓవర్ ప్రారంభమైతే.. ఆరాంఘర్– బహదూర్‌పురా మధ్య ట్రాఫిక్ కష్టాలు తప్పనున్నాయి. ఈ ఫ్లైఓవర్ నిర్మాణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించారు. ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని స్థానికులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది ఈ ప్రాంతంలో ట్రాఫిక్‌ను తగ్గిస్తుందని అంటున్నారు. ఫ్లైఓవర్ ప్రారంభం అయితే.. కొన్ని సంవత్సరాలుగా ఉన్న గుంతల రోడ్డు నుండి ఉపశమనం లభిస్తుందని చెబుతున్నారు. మొదట డిసెంబర్ 3, 2024న ప్రారంభించాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. అయితే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీన్ని ప్రారంభించాలని అనుకున్న తర్వాత.. వాయిదా వేశారు. మళ్లీ ఎప్పుడు అనేది ఇంకా ప్రకటించలేదు. ఈ ఫ్లైఓవర్ 4.04 కిలోమీటర్లు ఉంది. ఇది హైదరాబాద్‌లోని రెండో పొడవైన ఫ్లైఓవర్‌గా నిలిచింది. ఆరు లేన్లలో దీన్ని నిర్మించారు. రెండు వైపులా రాకపోకలు సాగించవచ్చు. ఆరాంఘర్ ఫ్లైఓవర్ ప్రారంభించిన తర్వాత.. హైదరాబాద్‌లోని అనేక కీలక ప్రాంతాలలో ట్రాఫిక్ రద్దీ తగ్గనుంది. ముఖ్యంగా ఆరాంఘర్, శాస్త్రిపురం, కాలాపత్తర్, దారుల్ ఉలూమ్, శివ్రాంపల్లి, హసన్‌నగర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ కష్టాలు తగ్గనున్నాయి. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం నగర అభివృద్ధికి ఒక నిదర్శనం అని అధికారులు చెబుతున్నారు. ఇది నగరాన్ని ఆధునికంగా మార్చడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల ఈ ప్రాంతంలోని సామాజిక, ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయని భావిస్తున్నారు. ఈ ఫ్లైఓవర్‌ను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వ్యూహాత్మక రహదారి అభివృద్ధి పథకం (ఎస్సార్‌డీపీ)లో భాగంగా నిర్మించారు

# బటన్ నొక్కుడెప్పుడు

## వివిధ వర్గాల నుంచి ప్రశ్నలు

విజయవాడ, జనవరి 4 : గత ప్రభుత్వంలో అలవాటయిన బటన్ నొక్కే కార్యక్రమం కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత లేదు. 2019 నుంచి 2024 వరకూ అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బటన్ నొక్కడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు. కానీ చంద్రబాబు ప్రాధాన్యతలు వేరు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందచేయాలనుకుంటున్నారు తప్పించి నేరుగా డబ్బులు వారి ఖాతాల్లో నగదు జమ చేసేందుకు పెద్దగా సుముఖత చూపరు. అందుకే గత ఏడు నెలల నుంచి బటన్ నొక్కడం అనేది లేదు. జనాల ఖాతాల్లో కూడా నగదు కనపడటం లేదు. కేవలం పింఛనుదారులకు మినహా ఇప్పటి వరకూ ఆర్థిక సాయాన్ని కూటమి ప్రభుత్వం అందించింది లేదనే చెప్పాలి. అందుకు రాష్ట్ర ఖజానా కూడా ఒక కారణమని అధికార పార్టీ చెబుతుందిగత ప్రభుత్వంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ దాదాపు నెలలో ఒకటి రెండు సార్లు ఎవరో ఒకరికి బటన్ నొక్కి నగదును నేరుగా వారి ఖాతాల్లో జమ చేసేవారు. వారికి ఆర్థికంగా ఇవి ఉపయోగపడేవి. అమ్మఒడి, వసతి దీవెన, చిరు వ్యాపారులు, చేనేతలు, మత్స్యకారులు ఇలా అన్ని సామాజికవర్గాల వారికి కూడా క్యాలెండర్ ను రూపొందించుకుని మరీ నగదును జమ చేసేవారు. తమకు ఈ డబ్బులు గ్యారంటీగా వస్తాయని భావించేవారు. సంక్రాంతి పండగను హుషారుగా ఆనందంగా జరుపుకునే వారు. కానీ గడిచిన ఏడు నెలల నుంచి రూపాయి కూడా బ్యాంకు అకౌంట్ లో పడకపోవడంతో ఒకింత అసంతృప్తితో ఉన్నారన్నది వాస్తవం. బ్యాంకు ఖాతాల్లో నగదు లేక ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారు...

గత ప్రభుత్వం అప్పులు చేసి వెళ్లిందని, ఖజానా ఖాళీ చేసి వెళ్లిందని అధికార పార్టీ నేతలు చెబుతున్నప్పటికీ దానిని ప్రజలు నమ్మే పరిస్థితి కనిపించడం లేదు. ఎందుకంటే తమకు అవన్నీ అనవసరం. తమకు అవసరమైనది నగదు. అది అందనప్పుడు అభివృద్ధి, సంక్షేమం అంటూ ప్రకటనలు తమకు కూడు బెడతాయా? ని ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతలు వేరుగా ఉండటంతోనే ప్రజలకు తొలి రెండు నెలల్లోనే అర్థమయింది. చంద్రబాబు అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ప్రయారిటీ ఇస్తారు. ఆ రెండు దీర్ఘకాలంలో సంపదను సృష్టిస్తాయని ఆయన బలంగా నమ్ముతున్నారు. అప్పుడు ఆర్థికంగా పేదలు బలపడతారని భావిస్తున్నారు. కానీ జనం మాత్రం అలా అనుకోవడం లేదు. తమకు ఎలాంటి నగదు ఇవ్వకపోవడమేంటని కొందరు ఎమ్మెల్యేలను, ప్రజాప్రతినిధులను నిలదీసే పరిస్థితికి గ్రామాల్లో వచ్చిందని అంటున్నారు. ఉత్తరాంధ్రకు చెందిన ఒక ఎమ్మెల్యే అయితే గ్రామస్తులకు నచ్చచెప్పలేక వెనుదిరిగారు. ప్రభుత్వం పాలసీ ప్రకారం వెళుతుంది. రహదారులు బాగాలేకున్నా, రాష్ట్రానికి రాజధానికి లేకున్నా వారికి ఫరక్ పడదు. తమకు అలవాటుగా మారిన నగదు బ్యాంకు ఖాతాల్లో కనిపించకపోయే సరికి ఆ ఫ్రస్టేషన్ ను ప్రజా ప్రతినిధులపై చూపిస్తున్నారంటున్నారు. అయితే ఏడు నెలలే అయినందున ప్రభుత్వం తన ప్రాధాన్యతలను అమలు చేస్తుందని, గతంలో జగన్ కూడా అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలల తర్వాతనే పథకాలు అమలు చేశారని, తాము కూడా అంతేనని అధికార పార్టీ నేతలు చెబుతున్నారు. మొత్తం మీద కూటమి పార్టీ పాలనపై మాత్రం తమకు నగదు బదిలీ చేయడం లేదన్న అసంతృప్తి మాత్రం గ్రామాల్లో స్పష్టంగా కనిపిస్తుందంటున్నారు,గత ప్రభుత్వంలో అలవాటయిన బటన్ నొక్కే కార్యక్రమం కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత లేదు. 2019 నుంచి 2024 వరకూ అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బటన్ నొక్కడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు. కానీ చంద్రబాబు ప్రాధాన్యతలు వేరు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందచేయాలనుకుంటున్నారు తప్పించి నేరుగా డబ్బులు వారి ఖాతాల్లో నగదు జమ చేసేందుకు పెద్దగా సుముఖత చూపరు. అందుకే గత ఏడు నెలల నుంచి బటన్ నొక్కడం అనేది లేదు. జనాల ఖాతాల్లో కూడా నగదు కనపడటం లేదు. కేవలం పింఛనుదారులకు మినహా ఇప్పటి వరకూ ఆర్థిక సాయాన్ని కూటమి ప్రభుత్వం అందించింది లేదనే చెప్పాలి. అందుకు రాష్ట్ర ఖజానా కూడా ఒక కారణమని అధికార పార్టీ చెబుతుంది. గతంలో అలవాటయి... గత ప్రభుత్వంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ దాదాపు నెలలో ఒకటి రెండు సార్లు ఎవరో ఒకరికి బటన్ నొక్కి నగదును నేరుగా వారి ఖాతాల్లో జమ చేసేవారు. వారికి ఆర్థికంగా ఇవి ఉపయోగపడేవి. అమ్మఒడి, వసతి దీవెన, చిరు వ్యాపారులు, చేనేతలు, మత్స్యకారులు ఇలా అన్ని సామాజికవర్గాల వారికి కూడా క్యాలెండర్ ను రూపొందించుకుని మరీ నగదును జమ చేసేవారు. తమకు ఈ డబ్బులు గ్యారంటీగా వస్తాయని భావించేవారు. సంక్రాంతి పండగను హుషారుగా ఆనందంగా జరుపుకునే వారు. కానీ గడిచిన ఏడు నెలల నుంచి రూపాయి కూడా బ్యాంకు అకౌంట్ లో పడకపోవడంతో ఒకింత అసంతృప్తితో ఉన్నారన్నది వాస్తవం. బ్యాంకు ఖాతాల్లో నగదు లేక ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారు. గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసిందన్నా... గత ప్రభుత్వం అప్పులు చేసి వెళ్లిందని, ఖజానా ఖాళీ చేసి వెళ్లిందని అధికార పార్టీ నేతలు చెబుతున్నప్పటికీ దానిని ప్రజలు నమ్మే పరిస్థితి కనిపించడం లేదు. ఎందుకంటే తమకు అవన్నీ అనవసరం. తమకు అవసరమైనది నగదు. అది అందనప్పుడు అభివృద్ధి, సంక్షేమం అంటూ ప్రకటనలు తమకు కూడు బెడతాయా? ని ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతలు వేరుగా ఉండటంతోనే ప్రజలకు తొలి రెండు నెలల్లోనే అర్థమయింది. చంద్రబాబు అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ప్రయారిటీ ఇస్తారు. ఆ రెండు దీర్ఘకాలంలో సంపదను సృష్టిస్తాయని ఆయన బలంగా నమ్ముతున్నారు. అప్పుడు ఆర్థికంగా పేదలు బలపడతారని భావిస్తున్నారు. గ్రామాల్లో నిలదీత మొదలు... కానీ జనం మాత్రం అలా అనుకోవడం లేదు. తమకు ఎలాంటి నగదు ఇవ్వకపోవడమేంటని కొందరు ఎమ్మెల్యేలను, ప్రజాప్రతినిధులను నిలదీసే పరిస్థితికి గ్రామాల్లో వచ్చిందని అంటున్నారు. ఉత్తరాంధ్రకు చెందిన ఒక ఎమ్మెల్యే అయితే గ్రామస్తులకు నచ్చచెప్పలేక వెనుదిరిగారు. ప్రభుత్వం పాలసీ ప్రకారం వెళుతుంది. రహదారులు బాగాలేకున్నా, రాష్ట్రానికి రాజధానికి లేకున్నా వారికి ఫరక్ పడదు. తమకు అలవాటుగా మారిన నగదు బ్యాంకు ఖాతాల్లో కనిపించకపోయే సరికి ఆ ఫ్రస్టేషన్ ను ప్రజా ప్రతినిధులపై చూపిస్తున్నారంటున్నారు. అయితే ఏడు నెలలే అయినందున ప్రభుత్వం తన ప్రాధాన్యతలను అమలు చేస్తుందని, గతంలో జగన్ కూడా అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలల తర్వాతనే పథకాలు అమలు చేశారని, తాము కూడా అంతేనని అధికార పార్టీ నేతలు చెబుతున్నారు. మొత్తం మీద కూటమి పార్టీ పాలనపై మాత్రం తమకు నగదు బదిలీ చేయడం లేదన్న అసంతృప్తి మాత్రం గ్రామాల్లో స్పష్టంగా కనిపిస్తుందంటున్నారు.

# సీబీఐ విచారణకు అనుమతి అవసరం లేదు

న్యూఢిల్లీ, జనవరి 4: దేశంలోని 10 రాష్ట్రాలకు సుప్రీం కోర్టు షాక్ ఇచ్చింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) విచారణకు రాష్ట్రాల సమ్మతి అవసరం లేదని స్పష్టం చేసింది. ఈ రాష్ట్రాల్లో తెలంగాణ, పంజాబ్, జార్ఖండ్, కేరళ, మిజోరం, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మేఘాలయ, తమిళనాడు ఉన్నాయి. సీబీఐకి రాష్ట్రాల ఎంట్రీలో ఆ రాష్ట్రాల జనరల్ కన్సెంట్ అవసరం లేదని తెలిపింది. అవినీతి కేసులో ఇద్దరు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై సీబీఐ దర్యాప్తును రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును న్యాయమూర్తులు సీటీ రవికుమార్, రాజేష్ బిందాల్‌లతో కూడిన ధర్మాసనం జనవరి 2న కొట్టివేసింది. పోస్టింగ్ స్థలంతో సంబంధం లేకుండా, పై వాస్తవ పరిస్థితులను బట్టి వారు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు/కేంద్ర ప్రభుత్వ అండర్‌టేకింగ్ ఉద్యోగులు అని, అలాగే అవినీతి నిరోధక చట్టం ప్రకారం తీవ్రమైన నేరాలకు పాల్పడ్డారని బెంచ్ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై సీబీఐ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడంతో ఈ కేసు వచ్చింది. అయితే రాష్ట్రంలో సీబీఐ దర్యాప్తు చేయాలంటే ఆయా రాష్ట్ర ప్రభుత్వాల నుండి అనుమతి తీసుకోవాల్సి ఉండేది. ఈ నిబంధన తెలంగాణ, జార్ఖండ్, పంజాబ్, కేరళ, మిజోరం, బెంగాల్, చత్తీస్ గఢ్, రాజస్థాన్, మేఘాలయ, తమిళనాడు రాష్ట్రాలలో అమలులో ఉంది.

# ఆ మూడింటిపైనే ఆశలు

విజయవాడ,జనవరి 4,: రాష్ట్ర విభజన జరిగి 2014 తర్వాత ముఖ్యమంత్రి అయిన తర్వాత నుంచి కేవలం మూడు అంశాలనే ఎక్కువగా ప్రస్తావిస్తున్నారు. నాడు ఐదేళ్లలో ఆ మూడు పనులు పూర్తి చేయలేకపోయారు. అందులో ఒకటి రాజధాని అమరావతి. రెండోది పోలవరం. మూడోది నదుల అనుసంధానం. ఇప్పుడు 2024లోనూ అవే సబ్జెక్టులు ఏపీ చుట్టూ తిరుగుతున్నాయి. కాదు.. కాదు.. చంద్రబాబు వాటిని ఏమాత్రం మర్చిపోలేదు. వాటి వెనక పడుతున్నారు. ఆ మూడింటి గురించే ఎక్కువగా ప్రస్తావిస్తుంటారు. ? వేదిక ఎక్కడయినా... ఏ సభలో ఆయన ప్రసంగించినా... అది వేదిక ఎక్కడయినా.. ఏపీలోనైనా.. విదేశాల్లోనైనా ఈ మూడు అంశాలు ప్రస్తావనకు రాకుండా ఆగవు. అయితే ఈసారి మాత్రం అమరావతిపై కొంత అడుగులు వేస్తున్నట్లే కనిపిస్తుంది. ఎక్కడ పట్టినా ఆయన అమరావతి గురించి మాత్రమే ప్రస్తావిస్తున్నారు. రాజధాని నిర్మాణం పూర్తయితే సంపద దానంతట అదే పెరుగుతుందని ఆయన భావిస్తున్నారు. కానీ మళ్లీ హైకోర్టు, అసెంబ్లీ భవనాల నిర్మాణాలను చేపడుతున్నారు. అలాగే రహదారుల నిర్మాణం కూడా పూర్తి కావాలని సంకల్పించారు. ఈ నెలలోనే పనులను ప్రారంభించేందుకు సిద్ధమవుతారు. ప్రతిష్టాత్మకమైన సంస్థలను అమరావతికి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అక్కడే ఆయన ఐదు ఎకరాలను కొనుగోలు చేసి ఇంటి నిర్మాణం చేపడతానని ప్రకటించి ఇక్కడి భూములకు హైప్ తెచ్చే ప్రయత్నంచేశారు.. ఇక పోలవరం పనులను కూడా ఈ నెలలోనే ప్రారంభించాలని రెడీ అవుతున్నారు. ఇటీవల పోలవరం ప్రాజెక్టును సందర్శించి సమీక్ష చేసిన అనంతరం ఆయన జనవరి నెల నుంచి పనులు ప్రారంభించాలని అధికారులకు టైం బౌండ్ కార్యక్రమాన్ని కూడా నిర్దేశించారు. పోలవరం నిర్మాణ పనులను ఈసారైనా పూర్తిచేయగలరా? అన్న అనుమానం టీడీపీ నేతల్లోనే వ్యక్తమవుతుంది. ఎందుకంటే భారీ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావాలంటే కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో సహకారం కావాల్సి ఉంటుంది. నిర్వాసితులకు పరిహారం, పునరావాసం వంటివి కల్పించాల్సి ఉంటుంది. వీటన్నింటినీ అధిగమించుకుని ఈ టర్మ్ లో దానిని పూర్తిచేయగలిగితేనే చంద్రబాబుకు రాజకీయంగా ఇబ్బందులుండవు మరోవైపు నదుల అనుసంధానం గురించి కూడా పదే పదే ప్రస్తావిస్తుంటారు. గోదావరి నది నీటిని రాష్ట్ర మంతటా నింపి ఆయకట్టు పెంచాలన్నది ఆయన ఆకాంక్ష. దానికి జలహారతి అని పేరు పెట్టారు.

# ఎగరని 'ఫ్లెమింగో'



## 'ఫీడ్' లేక..తగ్గిన సందడి..
## ఏడేళ్లలో 15 వేలపైనే తగ్గిన పక్షులు
## ఆహారం లేక పులికాట్ సరస్సుపై ఆధారం
## నేలపట్టు పండుగపై ప్రభుత్వ నిర్లక్ష్యం

తిరుపతి : విదేశాల నుంచి సంతాన ఉత్పత్తి కోసం రెండు నెలలు సుదూర ప్రాంతం ప్రయాణించి తిరుపతి జిల్లా దొరవారిసత్రం సమీపంలోని నేలపట్టుకు చేరుకుంటాయి ఫ్లెమింగో పక్షులు. అయితే, ఆదరించాల్సిన ప్రభుత్వం వాటి పట్ల గత ఏడేళ్లుగా నిర్లక్ష్యం వహిస్తుండడంతో పక్షుల రాక సంఖ్య తగ్గింది. 2017-18లో దాదాపు 40 వేల వివిధ రకాల పక్షులు నేలపట్టుకు విచ్చేసి సందడి చేసేవి. వాటికి ఆహారం సరిగ్గా లేకపోవడం, అనువైన గూడు ఏర్పాటు చేయకపోవడంతో ఏటా తగ్గుతూ వచ్చాయి. ఈ ఏడాది పక్షుల సంఖ్య 25,275కు తగ్గిపోయింది. దాదాపు 15 వేల పక్షులు తగ్గాయని వైల్డ్‌లైఫ్ అధికారులు తెలిపారు. సెప్టెంబర్‌లో నేలపట్టుకు చేరుకున్న పక్షులు గూళ్లలో గుడ్లు పెట్టి తమ పిల్లల్ని పొదిగించుకుని, కొంత పెద్దయిన తరువాత తిరిగి ఆయా ప్రాంతాలకు వెళ్లిపోవడం ఆనవాయితీ. ప్రభుత్వం చేపపిల్లల్ని సైతం వదలకపోవడంతో పులికాట్ సరస్సుకు వెళ్లి చేపలు, నత్తలు, రొయ్యలు తెచ్చుకొని తమ పిల్లల్ని పోషించుకుంటున్నాయి. ఫ్లెమింగో పండుగ నిర్వహణకు రూ.6 కోట్ల నుంచి రూ.8 కోట్లు ప్రకటించాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ప్రతిపాదన పంపించగా ప్రభుత్వం నుంచి గ్రీన్‌సిగల్ రాలేదు. దీంతో ఈ నెల 10 నుంచి మూడు రోజులపాటు జరగాల్సిన ఫ్లెమింగో పండుగను వాయిదా వేస్తున్నట్లు చెప్పినా, ఇంకా తేదీలను ఖరారు చేయకపోవడం గమనార్హం. నైజీరియా, సైబేరియా, బర్మా, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా, పాకిస్తాన్, కెజికిస్తాన్, నేపాల్, ఖాట్మండ్ తదితర దేశాల నుంచి ఈ వలస పక్షులు తిరుపతి జిల్లా నేలపట్టుకు వస్తుంటాయి. సెప్టెంబర్ నుంచి ఈ ప్రాంతానికి వచ్చి సంతాన ఉత్పత్తి చేసుకుని తిరిగి మార్చి, ఏప్రిల్‌లో తిరిగి వెళుతుంటాయి. ఎనిమిది నెలల పాటు ఆ దేశాల్లో మంచు విపరీతంగా ఉండి నీళ్లు గడ్డ కట్టుకుపోయి ఉండడంతో ఆహారం కోసం మన దేశానికి వలస వస్తాయి. ప్రస్తుతం పెలికాన్లు 16 వేలు, నత్తగుల్ల కొంగలు 5 వేలు, తెల్లకంకనాయులు 1,150, తెడ్డుముక్కు కొంగలు 175, నీటికాకులు 3 వేలు వచ్చి ఉన్నాయి. ఫారెస్టు వైల్డ్‌లైఫ్ అధికారులు పెట్టిన గూళ్ల ప్రకారం వీటిని లెక్కిస్తుంటారు. ఒక గూడులో ఆడ, మగ పక్షులు, నాలుగు పిల్లలు ఉంటాయి. ఈ ప్రకారం లెక్కలు తీస్తుంటారు. **ఏటా నిధుల నిర్లక్ష్యం:** సెప్టెంబర్‌లోనే ఫ్లెమింగో పక్షుల ఆహారానికి 2 లక్షల చేప పిల్లలను వదలాలని అధికారులు ప్రతిపాదనలు తయారు చేసినా నిధుల కేటాయింపు లేదు. ఈ పండుగ కోసం మన రాష్ట్రంతోపాటు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, ఇతర ప్రాంతాల నుంచి ప్రకృతి ప్రేమికులు వస్తుంటారు. తాజాగా జనవరి 1న 16 వేల మంది వచ్చారు. ఈ మూడు రోజుల పండుగకు ఐదు లక్షల మందిపైనే వస్తారని అంచనా.

# స్విస్ లో కూడా బురఖా బ్యాన్

న్యూఢిల్లీ, జనవరి 4: స్విట్జర్లాండ్‌లో బహిరంగ ప్రదేశాల్లో బురఖా ధరించడంపై నిషేధం అమల్లోకి వచ్చింది. ప్రజలు తిరిగే ప్రైవేట్ భవనాల్లో కూడా బురఖా నిషేధించబడుతుంది. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారికి 1,000 స్విస్ ఫ్రాంక్‌లు (రూ. 96,947) జరిమానా విధించబడుతుంది. ఈ నిర్ణయాన్ని ముస్లిం సంస్థలు, హక్కుల కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. 2021లో జరిగిన దేశవ్యాప్త ప్రజాభిప్రాయ సేకరణలో, 51 శాతం మంది బురఖా నిషేధానికి అనుకూలంగా ఓటు వేశారు. ఈ నిర్ణయాన్ని అక్కడి పార్లమెంట్ కూడా ఆమోదించింది. దాదాపు 8.85 మిలియన్ల జనాభా కలిగిన స్విట్జర్లాండ్‌లో, ముస్లింలు 5 శాతం ఉన్నారు. ఈ కొత్త చట్టం ప్రకారం, బహిరంగ ప్రదేశాల్లో ముఖాన్ని కప్పి ఉంచడం నిషేధించబడింది, ఈ నిబంధనను ఉల్లంఘిస్తే వెయ్యి స్విస్ ఫ్రాంక్‌ల (దాదాపు రూ. 96 వేలు) జరిమానా విధించబడుతుంది. స్విట్జర్లాండ్‌లో 2021 ప్రజాభిప్రాయ సేకరణలో ఆమోదించబడిన ఈ నిషేధాన్ని ముస్లిం సంస్థలు విమర్శించాయి. విశేషమేమిటంటే, 2009లో దేశంలో కొత్త మినార్ల నిర్మాణాన్ని నిషేధించిన గ్రూపునే బురఖాపై నిషేధం విధించింది.2021లో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో స్విట్జర్లాండ్‌లో 51.21 శాతం మంది ప్రజలు ఈ నిషేధానికి మద్దతుగా ఓటు వేశారు. మితవాద స్విస్ పీపుల్స్ పార్టీ దేశంలో బురఖా నిషేధాన్ని ప్రతిపాదించింది, ఇది దేశ సాంస్కృతిక విలువలు, ప్రజా భద్రతను కాపాడుతుందని వాదించింది. దీని తరువాత, 2022 సంవత్సరంలో దేశ జాతీయ కౌన్సిల్ ఈ చట్టాన్ని ఆమోదించింది. దీని ప్రకారం, బహిరంగ ప్రదేశాలు, కార్యాలయాలు, దుకాణాలు, రెస్టారెంట్లలో మహిళలు తమ ముఖాలను పూర్తిగా కప్పి ఉంచడం నిషేధించబడింది.బురఖా నిషేధానికి సంబంధించి స్విస్ ప్రభుత్వం విమానాల్లో లేదా దౌత్య, కాన్సులర్ ప్రాంగణాల్లో బురఖా నిషేధం వర్తించదని స్పష్టం చేసింది. ఇది కాకుండా, మతపరమైన ప్రదేశాలు, ఇతర పవిత్ర ప్రదేశాలలో ఒక వ్యక్తి తన ముఖాన్ని కప్పుకోవడానికి కూడా అనుమతించబడతారు. ఆరోగ్యం, భద్రతా కారణాలు, సాంప్రదాయ ఆచారాలు లేదా వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఫేస్ కవర్లు అనుమతించబడతాయని ప్రభుత్వం తెలిపింది. కళాత్మక లేదా వినోద కారణాలతో పాటు ప్రకటనల ప్రయోజనాల కోసం వారికి ఈ ఆమోదం మంజూరు చేసింది.సెప్టెంబరు 2022లో కొంతమంది ముస్లిం మహిళలు ధరించే బురఖా వంటి ముఖ కవచాలను నిషేధించాలని స్విట్జర్లాండ్ పార్లమెంటు దిగువ సభ ఓటు వేసింది. జాతీయ కౌన్సిల్ ఈ చట్టానికి వ్యతిరేకంగా 29 ఓట్లతో పోలిస్తే 151 ఓట్లతో ఆమోదించింది. అనేక ముస్లిం సంస్థల అభ్యంతరాలు ఉన్నప్పటికీ రైట్-వింగ్ స్విస్ పీపుల్స్ పార్టీ ఈ చట్టం కోసం ముందుకు వచ్చింది. ఇలా చేయడంలో స్విట్జర్లాండ్ మొదటి దేశం కాదు, ఐరోపాలోని బెల్జియం, డెన్మార్క్, ఫ్రాన్స్ వంటి దేశాలు కూడా ఇలాంటి ఆంక్షలు విధించాయి. అయితే, ఈ యూరోపియన్ దేశాలలో మత స్వేచ్ఛకు సంబంధించి చాలాసార్లు ప్రశ్నలు తలెత్తాయి. ప్రజా భద్రత పేరుతో చేసిన ఈ చట్టాల ద్వారా ముస్లిం మహిళలపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు.

## భూగర్భ జలాల్లో అధిక మోతాదులో నైట్రేట్..

# 440 జిల్లాల్లో ప్రమాద ఘంటికలు

### తెలంగాణలోని రంగారెడ్డి, ఆదిలాబాద్, సిద్దిపేట జిల్లాల్లోనూ అధిక తీవ్రత
### ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం




న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా 440 జిల్లాల్లోని భూగర్భ జలాల్లో నైట్రేట్ అత్యధికంగా ఉన్నట్లు కేంద్ర భూగర్భ జలాల మండలి (సీజీడబ్ల్యూబీ) వెల్లడించింది. 20 శాతం నమూనాల్లో అనుమతించదగినదాని కన్నా ఎక్కువ నైట్రేట్ ఉన్నదని గుర్తించినట్లు తెలిపింది. నైట్రేట్ కాలుష్యం వల్ల పర్యావరణం, ప్రజారోగ్యం దెబ్బతింటాయి. ముఖ్యంగా నైట్రోజన్ ఆధారిత ఎరువులు, పశువుల పెంటలను ఉపయోగించే వ్యవసాయ ప్రాంతాలపై ఈ ప్రభావం తీవ్రంగా ఉంటుంది. 9.04 శాతం నమూనాల్లో ఫ్లోరైడ్ స్థాయిలు సురక్షిత పరిమితి కన్నా అధికంగా ఉన్నట్లు, 3.55 శాతం నమూనాల్లో ఆర్సెనిక్ కాలుష్యం ఉన్నట్లు సీజీడబ్ల్యూబీ విడుదల చేసిన వార్షిక భూగర్భ జలాల నాణ్యత నివేదిక-2024 తెలిపింది. నైట్రేట్ స్థాయిలు 40 శాతానికిపైగా నమూనాల్లో కనిపించిన రాష్ట్రాలు రాజస్థాన్, కర్ణాటక, తమిళనాడు కాగా, మహారాష్ట్రలో 35.74 శాతం, తెలంగాణలో 27.48 శాతం, ఆంధ్ర ప్రదేశ్‌లో 23.5 శాతం, మధ్య ప్రదేశ్‌లో 22.58 శాతం నమూనాల్లో నైట్రేట్ అధికంగా కనిపించింది. ఉత్తరప్రదేశ్, కేరళ, జార?ండ్, బీహార్ రాష్ట్రాల్లో నైట్రేట్ స్థాయి తక్కువగా ఉంది. సురక్షిత పరిమితి పరిధిలో ఉన్న రాష్ట్రాలు అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, గోవా, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్. నైట్రేట్ స్థాయులు మితిమీరితే శిశువుల్లో బ్లూ బేబీ సిండ్రోమ్ వంటి సమస్యలు వస్తాయి. ఈ నీరు తాగడానికి సురక్షితమైనది కాదు. భూగర్భ జలాల్లో నైట్రేట్ అత్యధికంగా ఉన్న జిల్లాలు దేశవ్యాప్తంగా 15 కాగా, వీటిలో తెలంగాణలోని రంగారెడ్డి, ఆదిలాబాద్, సిద్ధిపేటబీ ఏపీలోని పల్నాడు ఉన్నాయి.

# రైతు భరోసా... సెల్ఫ్ డిక్లరేషన్



హైదరాబాద్, జనవరి 4 : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను ఈ నెలలోనే అమలు చేయడానికి సిద్ధమయింది. సంక్రాంతికి రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేయడంతో అందుకు తగినట్లుగా విధివిధానాలను నిర్ణయించే పనిలో ఇటు అధికారులు, అటు మంత్రి వర్గ ఉప సంఘం ఉంది. అయితే ఇప్పటికే కొన్ని విధివిధానాలు ఖరారయ్యాయని చెబుతున్నారు. సంక్రాంతి నుంచి విడతల వారీగా నిధులను జమ చేయడానికి ప్రభుత్వం సిద్ధమవుతుంది. తొలి విడత నిధులను 7,500 రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్లాన్ చేస్తుంది. అయితే సాగు చేస్తున్న రైతులందరికీ రైతు భరోసాను తొలుత విడుదల చేయాలన్న ఆలోచనలో ఉంది.. అదే సమయంలో కొన్ని ముఖ్యమైన నిర్ణయం కూడా తీసుకున్నట్లు తెలిసింది. రైతు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలన్న షరతు విధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. తన భూమిలో ఏ పంటను సాగు చేస్తున్న విషయాన్ని రైతు డిక్లరేషన్ ద్వారా తెలియాచేయాల్సి ఉంటుంది. దీని ఆధారంగానే రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ అయ్యే అవకాశాలున్నాయని చెబుతున్నారు. ఎంత మేరకు రైతు సాగు చేశారో అంత వరకే రైతు భరోసా నిధులు ఇచ్చేలా ప్రభుత్వం నిర్ణయించిందని, మంత్రి వర్గ ఉప సంఘం కూడా ఈ రకమైన ప్రతిపాదనకు ఓకే చెప్పిందన్న వార్తలు వస్తున్నాయి. ఏదో ఒక పంట వేసి భూమిని సాగు చేసే రైతులకు మాత్రమే రైతు భరోసా నిధులను తొలుత జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల జరిగే మంత్రివర్గ సమావేశంలో... అదే సమయంలో మిగిలిన వారి విషయం తర్వాత ఆలోచించవచ్చని తెలిపింది. సాగు కాని భూములకు రైతు భరోసా నిధులు ఇవ్వడం అనవసరమన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. సాగు కాని భూములకు రైతు భరోసా నిధులను జమ చేస్తే అది ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమేనని రేవంత్ రెడ్డి కూడా అభిప్రాయపడుతున్నారు. శాటిలైట్, ఇమేజ్ రిమోట్ సెన్సింగ్ సాయంతో సాగు విస్తీర్ణంపై ఒక క్లారిటీ వస్తుందని, దాని ప్రకారమే నిధులను విడుదల చేయాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు సమాచారం. జనవరి 2 వతేదీన మంత్రి వర్గ ఉప సంఘం సమావేశమై దీనిపై నిర్ణయం తీసుకుంటుంది. ఈ నెల 4వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో రైతు భరోసా విధివిధానాలపై నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలిసింది.

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మృతి



**గుమ్మడిదల :** బాలానగర్ మెదక్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి అడవి శివారు.. బాలానగర్ మెదక్ జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం సమయంలో నర్సాపూర్ వైపు నుంచి వస్తున్న షిఫ్ట్ కారు దాని ఎదురుగా ప్రయాణిస్తున్న ఆటోను, బాలానగర్ వైపు నుండి నర్సాపూర్ వస్తున్న మరో ఆటోను అతివేగంతో ఢీకొట్టింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటనలో మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ కి చెందిన మనీషా, మెదక్ జిల్లా రుస్తుం పేటకు చెందిన దూది ఐశ్వర్య, కుత్బుల్లాపూర్ సూరారం కు చెందిన మరో వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం. మరో ఐదుగురికి తీవ్రంగా గాయాలు అవడంతో నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న గుమ్మడిదల పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## డిఎన్టి హాస్టల్ పునః ప్రారంభానికి చర్యలు తీసుకోవాలి

### మండలంలో మోడల్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేయాలి
### బీసీ బాలికల వసతి గృహ ఏర్పాటు చేయాలి

:దేవనకొండ జనవరి 4: మండలంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి ఒక చర్యలు తీసుకుని విద్యారంగ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు మధు, భాస్కర్ లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం దేవనకొండ కు వచ్చిన ఎంపీ పంచలింగాల బస్తిపాటి నాగరాజును ఏఐఎస్ఎఫ్ మండల ప్రతినిధి బృందం కలిసి విద్యారంగ సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ... మండలంలో విద్యారంగ అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మండలనీలోని 44 గ్రామాలకు కేంద్రబిందువైన దేవనకొండ నందు హాస్టల్ వసతి లేక విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే దుస్థితి దాపురించిందని అన్నారు. జిల్లాలోని అన్ని మండలాలలో మోడల్ స్కూల్ ఉన్నప్పటికీ దేవనకొండలో ఇప్పటివరకు మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేయలేదన్నారు. మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తే మెరుగైన విద్య ఇక్కడ ప్రాంత పేద విద్యార్థులకు అందుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలో బాలిక విద్య ప్రోత్సహించడంలో భాగంగా బీసీ బాలికల వసతిగృహాన్ని ఏర్పాటు చేసి బాలిక విద్యకు పెద్దపీట వేయాలన్నారు.

# విద్యకు విఘాతం



దేశంలో నూరుశాతం అక్షరాస్యత సాధించటంపై పాలకులు ఏళ్ల తరబడి ఘనంగా మాట్లాడుతున్నా- ఇప్పటికీ కోట్లాదిమందికి విద్య అందని ద్రాక్షగానే ఉంది. పాలకుల చిత్తశుద్ధి లేమి, పోతపోసిన నిర్లక్ష్యం సామాన్యులకు చదువుని దూరం చేస్తున్నాయి. ఎప్పటికప్పుడు ఈ సత్యాన్ని అనేక అధ్యయనాలూ, గణాంకాలూ వెల్లడి చేస్తున్నా కట్టుదిట్ట కార్యాచరణ చేపట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాయి. పట్టుదలతో పనిచేస్తున్న రాష్ట్రాల్లో తప్ప మిగతా అన్నిచోట్లా బడికి దూరమవుతున్న పిల్లల సంఖ్య పెరుగుతోంది. తాజాగా వెలువడ్డ ఒక అధ్యయనంలో- కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలు విద్యాభివృద్ధిలో ఉన్నత స్థానంలో ఉండగా, ఎన్డీఏ పాలనలోని బీహార్, అసోం, గుజరాత్, హర్యానా అట్టడుగున ఉన్నాయి. కేరళలో బాలురు, బాలికలు ప్రాథమిక విద్యలో ఎంతమంది చేరితే అంతమందీ మాధ్యమిక విద్యను పూర్తి చేస్తున్నారు. బీహార్లో 100 మందిలో 40.3 మంది మాత్రమే మాధ్యమిక విద్యను దాటుతున్నారు. హర్యానా, గుజరాత్, అసోం వంటి రాష్ట్రాలు 2019తో పోలిస్తే 2024 నాటికి దిగజారినట్టు గణాంకాలు చెబుతున్నాయి.

ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థానం వైపు నడిపించే సాధనంగా విద్య తోడ్పడుతుంది. ఈ అవగాహన సమాజంలోని అన్ని తరగతుల్లోకి ప్రభవించినా- అనేకమందికి ఇప్పటికీ సామాజిక, ఆర్థిక కారణాలు విద్యను అందుకోవటానికి ఆటంకంగా ఉన్నాయి. వాటిని నిర్ద్వంద్వంగా దూరం చేసి, 14 ఏళ్ల లోపు పిల్లలందరికీ నిర్బంధ విద్యను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. కానీ, చిత్తశుద్ధి లేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉదారవాద ఆర్థిక విధానాలను అవలంబించి, విద్యారంగాన్ని ప్రైవేటు బాట పట్టించాయి. నలభై ఏళ్ల క్రితం నిర్మించుకున్న ప్రభుత్వ విద్యారంగాన్ని ఏమాత్రం విస్తరించకుండా, ఉన్న విద్యాసంస్థలను నిర్వీర్యం చేశాయి. ఏళ్ల తరబడి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా, మౌలిక వసతులు కల్పించకుండా సర్కారు బడులను బలహీనపర్చిబీ ప్రయివేటు, కార్పొరేటు విద్యాసంస్థల ఎదుగుదలకు కారణమయ్యాయి. అధ్యయన కమిటీలు, కమిషన్లు చేసిన సిఫార్సుల మేరకు కొన్ని కంటితుడుపు చర్యలు చేపట్టినా- బలహీనపర్చే కుట్రను కొనసాగిస్తూనే ఉన్నాయి. గత ముప్పరు ఏళ్లుగా ఏలికలు అనుసరించిన సంస్కరణలు యావత్తూ ప్రభుత్వ విద్యారంగానికి పాడె కట్టే దిశగానే సాగాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఏడాదికేడాది విద్యార్థి ప్రవేశాలు తగ్గిపోతుండడం నిర్వీర్య పర్వానికి ఆనవాలు. ఈ ఏడాది 1 %-% 10 తరగతుల మధ్య రెండు లక్షల మంది విద్యార్థులు బడికి దూరమయ్యారన్న లెక్క ఆందోళన కలిగించే పరిణామం. ప్రాథమిక పాఠశాలల్లోని 3 పైబడిన తరగతులను హైస్కూళ్లలో విలీనం చేయడం, ఉన్న ఫళాన ఆంగ్ల మాధ్యమాన్ని రుద్దటం, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయకపోవటం వంటి చర్యలన్నీ ఈ డ్రాపౌట్లకు కారణం. అంతకంతకూ పెరుగుతున్న కుటుంబ జీవన వ్యయాన్ని అందుకోవటానికి అల్పాదాయ కుటుంబాల్లోని 13 ఏళ్లు దాటిన పిల్లలు పనుల్లోకి మళ్లటం కూడా ఈ మధ్యకాలంలో ఎక్కువగానే కనిపిస్తోంది. బహుశా ఇలాంటి కారణాల వల్లనే మన రాష్ట్ర పాఠశాలల్లో సగటున రోజువారీ గైర్హాజరు 24.3 శాతంగా ఉంటోంది. నాలుగో వంతు విద్యార్థులు రోజూ బడికి రాలేని పరిస్థితి ఉన్నదంటే- మన విద్యాప్రమాణాల స్థాయి ఏమేరకు ఉన్నదో అర్థం చేసుకోవొచ్చు! మన రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో 2021 %-% 22లో 45 లక్షల మంది విద్యార్థులు ఉంటే- ఆ సంఖ్య ఈ విద్యాసంవత్సరం 38 లక్షలకు పడిపోయింది.

చదువుకోవటం అనేది ఆర్థికంగా కానీ, సామాజికంగా కానీ భారంగా మారినప్పుడు ఆ ప్రభావం ఎక్కువగా బాలికా విద్యపైనే పడుతోంది. దేశంలో ప్రతి ఐదుగురు అమ్మాయిల్లో ముగ్గురు మాత్రమే ఇంటర్మీడియట్‌లో అడుగు పెడుతున్నారు. వందమందిలో 40 మంది బాలికలు పదో తరగతితోనే చదువు ఆపేసి, పనుల్లో చేరటమో, వివాహబంధంలోకి వెళ్లటమో జరుగుతోంది. పాలకులు భేటీ బచావో అని నినాదాలతో హోరెత్తించటం కాదుబీ అమ్మాయిలను విద్యావంతులను చేయాలి. అందరికీ చదువు అందించటం తమ కనీస బాధ్యతగా గుర్తెరగాలి. 1966లోనే కొఠారి కమిషన్ సిఫార్సు చేసినట్టు జాతీయాదాయంలో ఆరు శాతాన్ని విద్యారంగానికి కేటాయించాలి. ఉదారవాద విధానాలకు స్వస్తి చెప్పి, ప్రభుత్వరంగ విద్యాసంస్థలను బలోపేతం చేయటం ద్వారానే అందరికీ విద్య అన్న విధానం ఫలిస్తుంది.

Crime News దీ క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

# ముల్లంగితో రుచి రుచిగా

ముల్లంగిని దక్షిణభారత దేశంలో కన్నా ఉత్తర భారత దేశంలో ఎక్కువగా తింటారు. శీతాకాలంలో పండే ఈ దుంప చూడటానికి చాలా అందంగా ఉంటుంది. ఈ వారం ముల్లంగితో చేసే కొన్ని వంటలు నేర్చుకుందాం...

### ముల్లంగి కూర

**కావాల్సిన పదార్థాలు**

ముల్లంగి కోరు– రెండు కప్పులు, తరిగిన టమోటా ముక్కలు– ఒక కప్పు, జీలకర్ర– ఒక చెంచా, ఆవాలు– ఒక చెంచా, శనగపప్పు– ఒక చెంచా, మినపప్పు– ఒక చెంచా, కరివేపాకు– ఒక చెంచా, తరిగిన కొత్తిమీర– ఒక చెంచా, పల్లిల పొడి– నాలుగు చెంచాలు, నువ్వులు– రెండు చెంచాలు, పచ్చిమిరపకాయ ముక్కలు– ఒక చెంచా, వెల్లుల్లి రెబ్బలు– రెండు, ఇంగువ– తగినంత, ఉప్పు– తగినంత, పసుపు– అరచెంచా, కారం– అర చెంచా, నూనె– నాలుగు చెంచాలు, నీళ్లు– తగినన్ని.

**తయారీ విధానం**

ఒక మూకుడులో నూనెను వేడి చేసి జీలకర్ర, ఆవాలు, శనగపప్పు, మినపప్పులను వేయించాలి. అవి వేగిన తర్వాత కరివేపాకు, పచ్చిమిరపకాయ ముక్కలను కూడా వేసి వేయించాలి.

ఆ తర్వాత టమోటా ముక్కలు, ఇంగువ, కారం కలిపాలి. టమోటా ముక్కలు పచ్చి వాసన పోయే దాకా వేగనివ్వాలి.

ఈ మిశ్రమంలో ముల్లంగి కోరును వేయాలి. ఈ మిశ్రమం దగ్గర పడిన తర్వాత పల్లీల పొడి, నువ్వులు, ఉప్పు కలపాలి.

మూకుడు మీద నుంచి కిందకు దింపే ముందు కొత్తిమీర వేయాలి.

**జాగ్రత్తలు**

పచ్చి ముల్లంగికి కొద్దిగా వాసన ఉంటుంది. కానీ ముల్లంగి కోరును వేయిస్తే పోతుంది.

హైబ్రీడ్ టమోటాల కన్నా దేశవాళి టమోటాలను వాడితే బావుంటుంది.

పల్లీల పొడి బదులుగా కొబ్బరి కోరును కూడా వాడవచ్చు.

### ముల్లంగి సలాడ్

**కావాల్సిన పదార్థాలు:**

ముల్లంగి ముక్కలు– ఒక కప్పు, ఉడికించిన బీన్స్– ఒక కప్పు, పళ్ల ముక్కలు– ఒక కప్పు, నిమ్మకాయ రసం– రెండు చెంచాలు, ఆవపిండి– ఒక చెంచా, తేనె– ఒక చెంచా, సోయా సాస్– ఒక చెంచా, మిరియాల పొడి– ఒక చెంచా, ఆవ నూనె– పావు చెంచా, ఉప్పు– తగినంత

**తయారీ విధానం**

ఒక గిన్నెలో ముల్లంగి ముక్కలు, ఉడికించిన బీన్స్, పళ్లముక్కలను బాగా కలపాలి.

మిశ్రమంలో నిమ్మకాయ రసం, ఆవపిండి, సోయా సాస్ వేసి కలపాలి.

దానిపై మిరయాల పొడి, ఆవ నూనె, ఉప్పు వేసి కలపాలి. ఈ సలాడ్ సూప్‌లో బావుంటుంది.

**జాగ్రత్తలు**

కొందరు ముల్లంగి ముక్కలను నూనె లేదా నెయ్యిలలో వేయిస్తారు. దీని వల్ల ఈ ముక్కలు దోరగా అవుతాయి.

కొందరు సలాడ్‌లో బూందీ మిక్సర్‌ను కలుపుతారు. దీని వల్ల అదనపు రుచి వస్తుంది.

### ముల్లంగి పచ్చడి

**కావాల్సిన పదార్థాలు**

ముల్లంగి ముక్కలు: ఒక కప్పు, ఎర్ర ఉల్లిపాయ ముక్కలు– అరకప్పు, తెల్ల వెనిగర్: ఒక కప్పు, పంచదార– అర కప్పు, ఆవాలు– ఒక చెంచా, మిరియాల పొడి– ఒక చెంచా, లవంగాలు– ఆరు

**తయారీ విధానం**

ఒక మూకుడులో తెల్ల వెనిగర్, పంచదార, ఆవాలు, మిరియాల పొడి వేసి– పంచదార కరిగే దాకా వేడిచేయాలి.

ఆ తర్వాత ఆ మిశ్రమంలో ముల్లంగి ముక్కలు, ఉల్లిపాయ ముక్కలు వేయాలి. ఒక నిమిషం తర్వాత దింపేయాలి.

ఈ మిశ్రమం బాగా చల్లారిన తర్వాత ఒక గ్లాస్ జార్‌లో వేయాలి. దానిలో లవంగాలు వేయాలి.

**జాగ్రత్తలు**

ముల్లంగి, ఉల్లిపాయ ముక్కలను ఎక్కువ వేడి చేయకూడదు. ఎక్కువ వేడి చేస్తే చెడు వాసన వచ్చే ప్రమాదం ఉంది.

ఈ పచ్చడి బాగా చల్లారిన తర్వాత కానీ ఫ్రిజ్‌లో పెట్టకూడదు. ఇది రెండు వారాల దాకా నిల్వ ఉంటుంది.

# మనసారా మంచి కోసం



తండ్రి ఆస్తిపాస్తులకే కాదు... ఆయన ఆశయాలకు కూడా వారసురాలిగా నిలిచింది సారా డూల్కర్. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమార్తెగా ఆమె ప్రపంచానికి సుపరిచితురాలు. కానీ నాన్న నీడలో కాకుండా స్వశక్తితో ఎదిగి... తనదైన బాటను నిర్మించుకొంటోంది. ప్రముఖ బ్రాండ్లకు ప్రచారకర్తగా వ్యవహరిస్తున్న సారా... మోడల్‌గానే కాకుండా సామాజిక సేవ వైపూ అడుగులు వేస్తోంది. 'సచిన్ టెండూల్కర్ ఫౌండేషన్' డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి... ఆపన్నులకు అండగా నిలుస్తోంది.

క్రికెట్ దేవుడు సచిన్ కుమార్తె సారా టెండూల్కర్ ఇప్పుడు ఇంటర్నెట్ సంచలనం. షార్ట్ రీల్స్, ఫేస్‌బుక్, యూట్యూబ్... రోజూ ఎక్కడో అక్కడ కనిపిస్తూనే ఉంటుంది. భారత క్రికెట్ స్టార్ శుభ్‌మన్ గిల్ ప్రేయసి అంటూ 27 ఏళ్ల సారా గురించి కొన్ని మాధ్యమాలు ఊదరగొడుతున్నాయి. అందులో వాస్తవం ఎంతనేది పక్కన పెడితే... దీనివల్ల ఆమెకు ఊహించని ప్రచారం లభించింది. కోట్ల మంది అభిమాన తార అయింది. ముంబయిలో పుట్టి పెరిగిన సారా... 'ధీరూభాయ్ అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్'లో చదివింది. 2018లో యూకేలోని 'యూనివర్సిటీ కాలేజీ లండన్' (యూసీఎల్) నుంచి బయోకెమికల్ సైన్స్ పట్టా పొందింది. అదే కాలేజీలో క్లినికల్ అండ్ పబ్లిక్ హెల్త్ న్యూట్రిషన్‌తో 2023లో ఎంఎస్సీ పూర్తి చేసింది. తరువాత భారత్‌కు తిరిగివచ్చింది. యూకే 'అసోసియేషన్ ఫర్ న్యూట్రిషన్'లో రిజిస్టర్డ్ న్యూట్రిషనిస్టు. పోషకాహార నిపుణురాలిగా కొనసాగాలన్నది ఆమె నిర్దేశించుకున్న లక్ష్యాల్లో ఒకటి. తమ్ముడు అర్జున్ టెండూల్కర్ క్రికెటర్. అమ్మ అంజలి వైద్యురాలు.

**అదే ఆమె ఆకాంక్ష...**



సచిన్ నీడలో కాకుండా... స్వయంకృషితో ఎదిగి, తనదైన ముద్ర వేయడానికి సారా తాపత్రయపడుతోంది. ఎక్కడకు వెళ్లినా టెండూల్కర్ కూతురుగా కాకుండా తనను తనుగా గుర్తించాలనేది ఆమె ఆకాంక్ష. అందుకే తనకు నచ్చినట్టు కెరీర్‌ను మలుచుకొనే ప్రయత్నం చేస్తోంది. అందుకు ఆమె తల్లితండ్రులు కూడా పూర్తి స్వేచ్ఛనిచ్చారు. ఏదికావాలన్నా సమకూరుస్తున్నారు. ఆ క్రమంలోనే ఇన్‌స్టాలోకి అడుగపెట్టిన సారాకు ఆరంభంలోనే మంచి స్పందన లభించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఇప్పుడామెకు 75 లక్షలకు పైగా ఫాలోవర్స్ ఉన్నారు. అందుకే బడా బ్రాండ్లు సారా వెంట పడుతున్నాయి. తన దైనందిన జీవిత విశేషాలు, కుటుంబం, స్నేహితులు, సన్నిహితులతో కలిసి విహార యాత్రల్లో ఆస్వాదిస్తున్న మధుర క్షణాలకు సంబంధించిన చిత్రాలు, చిన్న చిన్న వీడియోలను ఆమె ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తుంటుంది. వాటితోపాటు 'సచిన్ టెండూల్కర్ ఫౌండేషన్' (ఎస్‌టీఎఫ్) చేపట్టే కార్యక్రమాలు, దానితో కలిసి పని చేస్తున్న పలు సంస్థల వివరాలు, తను ప్రచారకర్తగా వ్యవహరిస్తున్న ప్రకటనలను అక్కడ పంచుకొంటోంది.

**ఫిట్‌నెస్ తరువాతే ఏదైనా...**

ఎంత పని ఒత్తిడిలో ఉన్నా సారా జిమ్‌కు వెళ్లడం మాత్రం మానదు. ఆమెకు ఫిట్‌నెస్ తరువాతే ఏదైనా. సెలవు రోజుల్లో అయినా, ఇతర ప్రాంతాల్లో పర్యటిస్తున్నా... దగ్గర్లోని జిమ్‌కు వెళ్లి వ్యాయామాలు చేస్తుంది. ఇటీవల తమ్ముడు అర్జున్‌తో కలిసి విహార యాత్రకు దుబాయ్ వెళ్లిన ఆమె... ఫిట్‌నెసను మాత్రం మరిచిపోలేదు. ఉదయం లేవగానే కొంత సమయం కసరత్తులకు కేటాయించింది. ఆహార విషయంలో కూడా ఎన్నో జాగ్రత్తలు తీసుకొంటుంది. చర్మసంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుంది. పలు చర్మసౌందర్య ఉత్పత్తుల ప్రకటనల్లో కూడా నటించింది. భారతీయ సంప్రదాయ వంటలతో పాటు ఇటాలియన్ రుచులంటే ఆమెకు ఇష్టం. బాలి, ఇటలీ నచ్చిన పర్యాటక ప్రాంతాలు. సారా జంతు ప్రేమికురాలు కూడా. పిల్లులు, అరుదైన చేపలు పెంచుకొంటోంది. రెండు మేలు జాతి కుక్కలు కూడా ఇంట్లో ఉన్నాయి.

**సామాజిక చైతన్యం...**

మనం ఎదగడమే కాదు... మనం జీవిస్తున్న సమాజం గురించి కూడా పట్టించుకోవాలనేది సారా అభిమతం. ఇటీవల తండ్రి నెలకొల్పిన 'సచిన్ టెండూల్కర్ ఫౌండేషన్'కు డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి, ఆ దిశగా తొలి అడుగు వేసింది. 'ఈ కొత్త పాత్రలో సారాను చూస్తుంటే నాకు గర్వంగా ఉంది. ప్రజలకు, సమాజానికి చేయూత అందించడంలో తను ఎప్పుడూ ముందుంటుంది. మా ఫౌండేషన్‌ను మరో ఎత్తుకు తీసుకెళుతుందన్న నమ్మకం నాకు ఉంది. వైద్య రంగంపై ఉన్న పరిజ్ఞానం సమాజ సాధికారతకు మరింతగా తోడ్పడుతుంది' అంటూ ఈ సందర్భంగా సచిన్ తన ట్వీట్ చేశారు.

'మా నాన్న చేపట్టిన ఈ అద్భుతమైన పనిలో భాగమై, సమాజంలో మార్పు తీసుకురావడానికి నేను కూడా దోహదపడుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది' అంటూ బాధ్యతలు స్వీకరించిన అనంతరం సారా పేర్కొంది. మారుమూల పల్లె ప్రాంతాల్లోని పిల్లలకు వైద్య సేవలు అందిస్తూ, పోషకాహార లోపాన్ని అధిగమించేలా ఈ ఫౌండేషన్ కార్యక్రమాలు చేపడుతుంది. క్రీడలు, విద్య, ఆరోగ్య సంరక్షణ ద్వారా వారిని సమున్నతంగా నిలిపేందుకు కృషి చేస్తోంది.

**ప్రత్యేక సమయం...**

ఎస్‌టీఎఫ్ డైరెక్టర్‌గా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడానికి సారా ప్రత్యేక సమయం కేటాయిస్తోంది. మోడల్‌గా, న్యూట్రిషనిస్టుగా తన కెరీర్‌కు సంబంధించిన అంశాలతో పాటు ఫౌండేషన్ కార్యక్రమాలు కూడా చూసుకొంటోంది. తరచూ మారుమూల గ్రామాలకు వెళ్లి, అక్కడి పిల్లలతో మమేకం అవుతోంది. ఈ మధ్య తల్లితో కలిసి రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని గ్రామానికి వెళ్లింది. 'అక్కడి అణగారిన వర్గాలకు చెందిన చిన్నారులను కలిశాను. వారి ఆరోగ్య సంరక్షణకు క్లినిక్స్ నెలకొల్పాం. పోషకాహారం అందించేందుకు తగిన ఏర్పాట్లు చేశాం. ఆ పర్యటన అర్థవంతంగా ముగిసినందుకు సంతృప్తిగా ఉంది' అంటూ తన సంతోషాన్ని పంచుకుంది. మరింతమంది చిన్నారుల ఆరోగ్యం, అభివృద్ధికి తన వంతు సహకారం అందించే దిశగా భవిష్యత్తు ప్రణాళికలు రచించే పనిలో సారా నిమగ్నమైంది.

మనం ఎదగడమే కాదు... మనం జీవిస్తున్న సమాజం గురించి కూడా పట్టించుకోవాలనేది సారా అభిమతం. ఇటీవల తండ్రి నెలకొల్పిన 'సచిన్ టెండూల్కర్ ఫౌండేషన్'కు డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి, ఆ దిశగా తొలి అడుగు వేసింది.

# వ్యాపారం

## నేడే ఏథర్ 450 నయా వెర్షన్ రిలీజ్.. ఆకట్టుకునేలా సూపర్ ఫీచర్లు



భారతదేశంలో ఈవీ మార్కెట్ రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. ముఖ్యంగా ఈవీ స్కూటర్ల కొనుగోలుకు మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో అన్ని కంపెనీలు సరికొత్త అప్‌డేటెడ్ ఫీచర్స్‌తో ఈవీ స్కూటర్లను లాంచ్ చేస్తున్నాయి. ఇటీవల అమ్మకాల్లో ఆదరణ పొందిన ఏథర్ తన 450 మోడల్ అప్‌డేటెడ్ వెర్షన్ స్కూటర్‌ను శనివారం రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించింది. భారతదేశంలోని ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ 2025 ఏథర్ 450 ఎలక్ట్రిక్ స్కూటర్‌ను భారత మార్కెట్లో విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆ బ్రాండ్ సీఈఓ, సహ–వ్యవస్థాపకుడు తరుణ్ మెహతా సోషల్ మీడియాలో ప్రకటించారు. శనివారం జరగనున్న ట్రాక్ అటాక్ ఈవెంట్‌లో ఈ ఈవీ ప్రారంభమవుతుందని ప్రకటించారు. ఏథర్ 450 ఎలక్ట్రిక్ స్కూటర్‌ను భారతదేశంలో మొదటిసారిగా 2018లో విడుదల చేశారు. ఆ తర్వాత అంటే దాదాపు ఆరేళ్ల తర్వాత ఈ స్కూటర్‌కు అప్‌డేటెడ్ వెర్షన్‌ను రిలీజ్ చేస్తున్నారు. అయితే తరుణ్ మెహతా 2025 ఏథర్ 450 సిరీస్ పొందబోయే అప్‌డేట్‌ల గురించి కీలక విషయాలు చెప్పారు. ముఖ్యంగా ఈ స్కూటర్‌లో 'మ్యాజిక్ ట్విస్ట్' ఫీచర్‌ను జాబితాలో చేర్చింది. ఈ ఫీచర్ ఏథర్ 450 అపెక్స్‌లో ప్రవేశపెట్టారు. అలాగే ఏథర్ 450 అప్‌డేటెడ్ వెర్షన్‌లో బ్రేకింగ్ కోసం థొరెటల్ ట్విస్ట్‌ని కూడా ఉపయోగించింది. ఈ ఫీచర్ ద్వారా వేగాన్ని సౌకర్యంగా నియంత్రించవచ్చని ఆయన పేర్కొన్నారు. అలాగే సోషల్ మీడియాలో ఏథర్ విడుదల చేసిన వీడియో ప్రకారం ఒక రేస్ ట్రాక్‌లో ఐసీఈ మోటార్‌సైకిళ్లు, స్కూటర్‌లతో పోటీపడుతున్న ఈవీ స్కూటర్‌ను వీడియోను షేర్ చేసింది. ముఖ్యంగా పనితీరును మెరుగుపరిచే లక్ష్యంతో ఈవీకు సంబంధించిన పవర్‌ట్రెయిన్‌లో మార్పులను సూచిస్తుంది. ముఖ్యంగా స్కూటర్ ఇంటీరియర్ ఫీచర్స్‌లో చాలా మార్పులు వచ్చాయని నిపుణులు చెబుతున్నారు. యూజర్ల భద్రత కోసం అధునాతన ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్‌ను కూడా నయా ఏథర్ 450లో అందిస్తున్నారు. దీన్ని బ్రాండ్ స్కిడ్ కంట్రోల్ అని పిలుస్తున్న ప్రస్తుత ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్‌కి అప్‌గ్రేడ్ చేసిన వెర్షన్ అని భావిస్తున్నారు. ఏథర్ స్టేక్–6 సాఫ్ట్‌వేర్‌తో ప్యాకేజీలో భాగమైన సాఫ్ట్‌వేర్‌లో కూడా మార్పులు ఉంటాయని నిపుణులు అంచనావ వేస్తున్నారు. అయితే ఇంత అప్‌డేటెడ్ ఫీచర్స్‌తో వస్తున్న ఏథర్ 450 ధర భారీగా పెరగుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం, ఏథర్ 450 రూ. 1.15 లక్షల (ఎక్స్–షోరూమ్) ధరలో అందుబాటులో ఉంది. ఈ స్కూటర్ ప్రస్తుతం 2.9 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్, 3.7 కేడబ్ల్యూ బ్యాటరీ ప్యాక్ ఎంపికలతో ఆకట్టుకుంటుంది.

## రెనాల్ట్ కార్లపై లక్ష కిలోమీటర్ల వారంటీ.. కస్టమర్లకు ఇక పండగే..!



మన దేశంలో కార్ల వినియోగం క్రమంగా పెరుగుతోంది. సంపన్నులతో పాటు మధ్య తరగతి కుటుంబాలు కూడా వీటిని కొనడానికి ఆసక్తి చూపుతున్నాయి. ప్రజల ఆదాయం పెరగడంతో పాటు కార్ల ధరలు కూడా అందుబాటులోకి రావడం దీనికి ప్రధానం కారణం. వివిధ కంపెనీలు ఆధునిక ఫీచర్లతో కార్లను తయారుచేసి మార్కెట్ లోకి విడుదల చేస్తున్నాయి. కొనుగోలుదారులను ఆకర్షించడానికి వివిధ ఆఫర్లు ప్రకటిస్తున్నాయి.

ప్రముఖ కార్ల తయారీ సంస్థ రెనాల్ కూడా కొత్త ఆఫర్ తీసుకువచ్చింది. 2025 జనవరి ఒకటి తర్వాత తన వాహనాలను కొనుగోలు చేసిన వారికి మూడేళ్లు, లేదా లక్ష కిలోమీటర్ల వారంటీ ఇస్తోంది. రెనాల్ట్ కంపెనీకి మన దేశంలో మంచి మార్కెట్ ఉంది. ఈ సంస్థ ఉత్పత్తి చేసిన వాహనాలను కొనుగోలు చేయడానికి ప్రజలు ఇష్టపడతారు. ప్రస్తుతం దేశంలో ఈ కంపెనీకి చెందిన కైగర్, క్విడ్, ట్రైబర్ కార్లు అందుబాటులో ఉన్నాయి. రెనాల్ట్ డస్టర్ మోడల్ త్వరలో విడుదల కానున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో కైగర్, క్విడ్, ట్రైబర్ కార్లపై రెనాల్ట్ ఆఫర్లు అమలు చేస్తుంది. వీటికి మూడేళ్లు లేదా లక్ష కిలోమీటర్ల వారంటీ అందజేస్తుంది. దీనికి అదనంగా కొత్త వారంటీ ప్యాకేజీలను తీసుకువచ్చింది. నాలుగేళ్లు లేదా లక్ష కిలోమీటర్లు, ఐదేళ్లు లేదా 1,20,000 కిలోమీటర్లు, ఆరేళ్లు లేదా 1,40,000 కిలోమీటర్లు, ఏడేళ్లు లేదా అపరిమిత కిలోమీటర్ల వరకూ ఇవి వర్తిస్తాయి.


రెనాల్ట్ కంపెనీ ప్రకటించిన ఆఫర్ కస్టమర్లకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మూడేళ్లు లేదా లక్ష కిలోమీటర్ల వారంటీతో వాహనంలోని మెకానికల్, మెటీరియల్, తయారీ లోపాలు, ఎలక్ట్రికల్ వైఫల్యాలకు సంబంధించి అన్ని సమస్యలను అదనపు ఖర్చులు లేకుండా పరిష్కరిస్తారు. అలాగే రోడ్డుసైడ్ అసిస్టెన్స్, యాక్సిడెంటల్ టోయింగ్ కవరేజీ తదితర సౌకర్యాలు కల్పిస్తుంది. తర్వాత కస్టమర్లు తమ వారంటీని పైన చెప్పిన విధంగా 4, 5, 6, 7 ఏళ్ల వరకూ పొడిగించుకోవచ్చు. రెనాల్ట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, కంట్రీ సీఈవో ఎం.వెంకటరామ్ మాట్లాడుతూ తమ కస్టమర్ల నమ్మకాన్ని మరింత పెంచుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దానిలో భాగంగా మూడేళ్లు, లక్ష కిలోమీటర్ల వారంటీ తీసుకువచ్చినట్టు తెలిపారు. దీని వల్ల ఖాతాదారులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, కార్లపై విశ్వాసం ఏర్పడుతుందన్నారు.

ప్రస్తుతం నగరాల్లో స్థిరపడటానికి ప్రజలు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. దీంతో వాటి శివారు ప్రాంతాల్లో ఇళ్లు, అపార్టుమెంట్లు వెలిశాయి. ఈ నేపథ్యంలో రాకపోకలకు కారు తప్పనిసరి అవసరంగా మారుతోంది. కుటుంబంలో సుమారు నలుగురు సభ్యులంటే కారు కొనుగోలు చేయడానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. అలాగే సురక్షితంగా, వేగంగా, సౌకర్యంగా ప్రయాణం చేయడానికి కార్లు చాలా ఉపయోగపడతాయి. నేటి బీజీ జీవితంలో కార్ లేకపోతే వేగంగా పనులు చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది.

## క్రెటా ఈవీతో పెట్రోల్ ఖర్చుకు టాటా.. 473 కిలోమీటర్ల మైలేజ్‌తో నయా వెర్షన్

దేశంలోని రహదారులపై ఎలక్ట్రిక్ కార్లు జోరు విపరీతంగా పెరిగింది. ఎక్కడా చూసినా ఇవి పరుగులు పెడుతూ కనిపిస్తున్నాయి. ఆధునిక సాంకేతికత, మెరుగైన ఫీచర్లతో రూపొందించిన వీటిని కొనుగోలు చేయడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. పెరుగుతున్న పెట్రోలు, డీజిల్ ధరల నుంచి ఉపశమనంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రిక్ కార్లు దోహదపడతాయి. ఈ నేపథ్యంలో వివిధ కంపెనీలకు ఎలక్ట్రిక్ కార్లు మార్కెట్ లో సందడి చేస్తున్నాయి. మెరుగైన ఫీచర్లు, బెస్ట్ రేంజ్ తో ఆకట్టుకుంటున్నాయి.

ప్రముఖ కంపెనీ హ్యుందాయ్ నుంచి క్రెటా ఈవీ జనవరిలో విడుదల కానుంది. సింగిల్ చార్జింగ్ పై 473 కిలోమీటర్లు పరుగులు తీయడం ఈ కారు ప్రత్యేకత. ఈ ఏడాది జనవరిలో భారత్ మెబిలిటీ ఎక్స్ పో జరగనుంది. దీనిలో హ్యుందాయ్ క్రెటా ఈవీని ప్రదర్శించనున్నారు. దీని ధర, ఇతర ప్రత్యేకతలు అప్పుడే పూర్తిస్థాయిలో వెల్లడిస్తారు. ఈ కారుతో మాస్ ఎలక్ట్రిక్ ఎస్ యూవీ మార్కెట్ లోకి హ్యుందాయ్ ప్రవేశించనుంది. ఈ కారు ఫీచర్లు, ఇతర ప్రత్యేకతల గురించి సోషల్ మీడియాలో పోస్టులు చక్కర్లు కొడుతున్నాయి. వాటితో పాటు విశ్వసనీయ సమాచారం ప్రకారం క్రెటా కారు ప్రత్యేకతలు తెలుసుకుందాం.



క్రెటా ఈవీ 42, 51.4 కేడబ్ల్యూహెచ్ అనే రెండు రకాల బ్యాటరీ ప్యాక్ లతో అందుబాటులోకి రానుంది. మొదటి బ్యాటరీపై 390, రెండో బ్యాటరీ 473 కిలోమీటర్ల రేంజ్ వస్తుంది. దీని పవర్, టార్క్ అవుట్ పుట్ వివరాలను కంపెనీ వెల్లడించలేదు. ఈ కారు కేవలం ఏడు నుంచి ఎనిమిది సెకన్లలోనే సున్నా నుంచి వంద కిలోమీటర్ల వేగం అందుకుంటుంది. ఎఫ్ డబ్ల్యూడీ సెటప్, సింగిల్ మోటార్ కాన్ఫిగరేషన్ ఉంటుందని భావిస్తున్నారు. కారును డీసీ ఫాస్ట్ చార్జర్ తో 58 నిమిషాల్లోనే దాదాపు 80 శాతం వరకూ చార్జింగ్ చేసుకోవచ్చు. అలాగే 11 కేడబ్ల్యూ స్మార్ట్ కనెక్టెడ్ వాల్ బాక్స్ చార్జర్ తో నాలుగు గంటల్లో సున్నా నుంచి వంద శాతం చార్జింగ్ చేసుకునే అవకాశం ఉంటుంది. హ్యుందాయ్ కంపెనీ షేర్ చేసిన వీడియోలో కొత్త ఈవీ డిజైన్ ఆకట్టుకుంటోంది. ఐసీఈ వెర్షన్ కారు మాదిరిగా కనిపించినా, ప్రత్యేక మైన లుక్ తో కనిపిస్తోంది. సంప్రదాయం గ్రిల్ స్థానంలో పియానో బ్లాక్ ప్యానెల్ ఏర్పాటు చేశారు. బంపర్లను వెండి ట్రిమ్ ముక్కలతో తీర్చిదిద్దారు.

కారు ఇంటీరియర్ కూడా బాగా ఆకట్టుకుంటుంది. దీనిలో అనేక ఫీచర్లు ఏర్పాటు చేశారు. పనోరమిక్ సన్ రూఫ్, డ్యూయల్ హెచ్ డీ స్క్రీన్లు, ఎలక్ట్రిక్ పరికరాలను చార్జింగ్ చేసుకునేందుకు వెనుక సీట్ల మధ్య ప్రత్యేక పోర్ట్ , ఇక హైటెక్ ఫీచర్లపై ఫిఫ్ట్ బై వైర్ టెక్నాలజీ, వన్ పెడల్ డ్రైవింగ్ ఫీచర్ ఆకట్టుకుంటున్నాయి.

## కేటీఆర్‌పై కావాలనే తప్పుడు కేసులు

**రైతు భరోసా ఎగ్గొట్టేందుకే ఏసీబీ కేసు : జగదీశ్‌రెడ్డి**



**సూర్యాపేట, జనవరి 4 :**
రైతు భరోసాను ఎగ్గొట్టేందుకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేశారని కాంగ్రెస్ ప్రభుత్వంపై సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు. దేశంలో అతి చెత్త కేసుల్లో మాజీ మంత్రి కేటీఆర్‌పై నమోదైన కేసు తప్ప మరొకటి లేదన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. బడే బాయ్, చోటే బాయ్ కలసి ఏం పనులు చేస్తున్నారో ప్రజలు గమమనిస్తున్నారు. అయినా వీళ్లకు భయపడే ప్రసక్తే లేదన్నారు. ఇచ్చినోడు తెలుసంట.. తీసుకున్నోడు తెలవదంట.. ఇది ఏం కేసో రేవంత్ రెడ్డికే తెలియాలి. తీసుకున్నోడు వచ్చి రేవంత్ రెడ్డిని కలిసిండు కాబట్టి ఆయనపై కేసు లేదు.. ఇందులో మొదటి నేరస్థుడు రేవంత్ రెడ్డి అందులో ఎలాంటి సందేహం లేదని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. రైతు భరోసా ఎగ్గొట్టడానికి, రైతులను పక్కదారి పట్టించేందుకే కేటీఆర్‌పై పెట్టిన కేసును ముందుకు తీసుకువస్తున్నాడని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. రుణమాఫీ జాబితాను ఫైనాన్స్ సెక్రటరీ సంతకం పెట్టి విడుదల చేయాలి. రుణమాఫీ కోసం రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి మాత్రం అందరికీ రుణమాఫీ చేశామని చెబుతుండు. వరంగల్ డిక్లరేషన్‌లో రైతు రుణమాఫీకి ఎలాంటి నిబంధనలు పెట్టలేదు.. ఇప్పుడు నిబంధనలు పెడుతున్నారు. రుణమాఫీ విషయంలో రూ. 46 వేల కోట్లు అని చెప్పి రూ. 36 వేల కోట్లు కేటాయించి, రూ. 26 వేల కోట్లు క్యాబినెట్లో ఆమోదించి రూ. 18 వేల కోట్లను విడుదల చేసి 12 వేల కోట్లను మాత్రమే మాఫీ చేశారని జగదీశ్ రెడ్డి గుర్తు చేశారు. కేసీఆర్ తెచ్చిన ప్రతి అప్పుకు ఆస్తి ఉందని, సంవత్సర కాలంలో మీరు తెచ్చిన రూ. 1,28,000 కోట్లతో ఎక్కడైనా ఒకచోట ఒక్క ఆస్తి నిర్మాణమైన చేశారా చెప్పాలి.. కొత్త పథకం ఏమైనా ఇచ్చారా చెప్పాలని జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఏ పథకానికి ఒక రూపాయి ఇవ్వకుండా ఢిల్లీకి కొన్ని, మీరు కొన్ని పంచుకొని రాష్ట్ర ప్రజల నెత్తిన అప్పు వేస్తున్నారు. రెండు లక్షల ఉద్యోగాలు అని చెప్పి ఒక ఉద్యోగం ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్న ప్రజాప్రతినిధులను ప్రతి వర్గం నిలదీయాల్సిన అవసరం ఉంది అని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.

## బెదిరించి టీడీపీ సభ్యత్వాలు నమోదు



**- గుడివాడ అమర్నాథ్**

**విశాఖపట్నం, జనవరి 4 :**
టీటీడీ సభ్యత్వ నమోదుపై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పలు విమర్శలు గుప్పించారు. ముచ్చెర్ల గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదుపై అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. బెదిరించి, మభ్యపెట్టి ప్రజల నుంచి టీడీపీ సభ్యత్వాన్ని నమోదు చేశారని వ్యాఖ్యలు చేశారు. ఆ గ్రామంలో టీడీపీ తప్ప వేరేపార్టీలు లేవా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యత్వంపై దొంగలెక్కలు చెబుతున్నారని అన్నారు. ప్రజలకు తెలియకుండానే వారి ఆధార్ కార్డులు తీసుకుని సభ్యత్వాలు నమోదు చేశారని విమర్శించారు. ముచ్చెర్ల గ్రామంలో వందకు వంద శాతం టీడీపీ సభ్యత్వం నమోదు అనేది పచ్చి అబద్ధం అని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. గ్రామంలో 1400 మంది ప్రజలు టీడీపీ సభ్యత్వం నమోదయిందని చెప్తున్నారని.. కొన్ని చోట్ల బెదిరించి సభ్యత్వం నమోదు చేశారని ఆరోపించారు. ముచ్చెర్ల గ్రామంలో వైఎస్ఆర్సీపీ బలంగా ఉంది..ఈ గ్రామంలో వైసీపీతో పాటు జనసేన, బీజేపీ పార్టీలు లేవా అని ప్రశ్నించారు. ముచ్చర్ల గ్రామంలో సర్పంచ్, ఎంపీటీసీ వైసీపీ గెలుచుకుందన్నారు. సంక్షేమ పథకాలు ఇస్తామని చెప్పి టీడీపీ నేతలు ప్రజలు వద్ద నుంచి ఆధార్ కార్డులు తీసుకొని టీడీపీ సభ్యత్వం నమోదు చేశారని వ్యాఖ్యలు చేశారు. 100 శాతం సభ్యత్వం జరిగిందని మంత్రి లోకేష్ ముచ్చెర్ల గ్రామానికి ఎలా వస్తారని ప్రశ్నించారు. ముచ్చెర్ల గ్రామంలో 600 ఎకరాల భూమిని తెలుగుదేశం పార్టీ నాయకులు కొట్టేసే ప్రయత్నంలో భాగంగా సభ్యత్వంపై దొంగ లెక్కలు చెబుతున్నారంటూ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు టీటీడీ లెటర్ అమ్ముకునే స్థితికి హోంమంత్రి అనిత పేషి చేరుకుందని విమర్శించారు అమర్నాథ్. సనాతన ధర్మం గురించి మాట్లాడే నాయకులు టీటీడీ లెటర్ గురించి ఏమీ చెపుతారని ప్రశ్నించారు. మంత్రులు నెల వారీగా వసూళ్లు చేస్తున్నారని గుడివాడ అమర్నాథ్ ఆరోపణలు గుప్పించారు.

## కార్టర్ మరణంతో 30 రోజులు జెండా అవనతం

**బైడెన్ నిర్ణయాన్ని తప్పు పట్టిన ట్రంప్**

**న్యూయార్క్,జనవరి4 :**
అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ ఇటీవల కన్నుమూసిన నేపథ్యంలో 30 రోజుల పాటు జాతీయ జెండాను అవనతం చేయాలని ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ ఆదేశించారు. ఈ నిర్ణయాన్ని కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తప్పుబట్టారు. అంతేకాక దీనిపై అమెరికన్లు సంతోషంగా లేరని వ్యాఖ్యానించారు. ఈమేరకు ఆయన ట్రూత్ సోషల్ వేదికగా పోస్ట్ చేశారు.'నేను అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే సమయంలో జాతీయజెండా అవనతం చేసి ఉంటుంది. ఇది చాలా గొప్ప విషయంగా వారు భావిస్తున్నారు. ఎందుకంటే వాస్తవంగా వారికి దేశం అంటే ప్రేమ లేదు. అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మరణం కారణంగా.. కాబోయే అధ్యక్షుడి ప్రారంభానికి జెండా అవనతమై ఉండటం బహుశా ఇది మొదటిసారి కావచ్చు. ఎవరూ దీన్ని చూడాలని అనుకోరు. ఈ నిర్ణయంపై ఏ అమెరికన్ సంతోషంగా లేరు' అని ట్రంప్ రాసుకొచ్చారు. మరోవైపు.. తమ నిర్ణయాన్ని పునఃపరిశీలించే ఆలోచన లేదని వైట్‌హౌస్ ప్రతినిధి కరీన్ జిన్ పియర్ పేర్కొన్నారు. ఇక, ట్రంప్ జనవరి 20న అధికార బాధ్యతలు చేపట్టనున్నారు. జిమ్మీ కార్టర్ అనారోగ్య కారణాలతో జార్జియాలోని ప్లెయిన్స్‌లో తుదిశ్వాస విడిచినట్లు ఆయన తనయుడు జేమ్స్ ఇ.కార్టర్ 3 తెలిపారు. 1977-1981 మధ్య కాలంలో అగ్రరాజ్యానికి 39వ అధ్యక్షుడిగా కార్టర్ పని చేశారు.

# అన్నదాతలను ఆదుకోని ప్రభుత్వాలు !



**న్యూఢిల్లీ,జనవరి3 :**
వ్యవసాయ సంక్షోభాన్ని అధ్యయనం చేసి, అన్నదాతలను గట్టెక్కించే ప్రయత్నాలు ఏవీ ముందుకు రావడం లేదు. హామీలన్నీ అటకెక్కుతున్నాయి. ఎన్నికల ముందు అన్ని పార్టీలు అన్నదాతల గురించి, వారి సమస్యల గురించి చర్చిస్తారు. అందమైన అబద్దాలను ఇంపుగా చెబుతారు. గద్దెనెక్కాక యధావిధిగా మర్చిపోతున్నారు. అందుకే దేశంలో వ్యవసాయరంగం లాభసాటిగా లేకుండా పోతోంది. రైతులకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కిస్తున్నాయి. మద్దతు ధరల విధానం సక్రమంగా అమలు కావడం లేదు. దగాపడుతున్న అన్నదాతను ఆదుకునే ప్రయత్నాలు కేవలం కంటితుడుపు చర్యగానే ఉన్నాయి. సకాలంలో ఎరువుల అందవు. విత్తనాల కొరత యధావిధిగా ఉండనే ఉంటుంది. ఎరువులు, నకిలీ విత్తనాలు, మార్కెట్లో మోసాలను తట్టుకుని మనకు అన్నం పెడుతున్న రైతన్న విషయంలో ఏ ప్రభుత్వం అయినా న్యాయం చేయడం లేదు. నిలదీస్తే వారిని నిలువరిస్తున్నారు. దేశంలో గత మూడు దశాబ్దాల్లో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఇటీవల సుప్రీంకోర్టు తనకందిన అధికారిక నివేదిక నుంచి పేర్కొంది. నివేదికలకెక్కని చావులను కూడా పరిగణన లోకి తీసుకుంటే ఈ ఆత్మహత్యల లెక్క ఏడు లక్షలకు పైబడే ఉంటుందని పరిశీలకుల అంచనా. వ్యవసాం ఒక ప్రధాన జీవన రంగంగా సాగుతున్న దేశంలో రైతుల పరిస్థితి ఇంత దుర్భరంగా ఉండడం చాలా బాధాకరం. కేంద్ర ప్రభుత్వం రైతుల కష్టాలను తీర్చకపోగా ఎరువుల ధరలను పెంచి, సహకార వ్యవస్థలను, మార్కెట్టు యార్డులను నిర్వీర్యపర్చి మరిన్ని ఇక్కట్లకు గురి చేస్తోంది. కేంద్రంలోని బిజెపి తాను అమలు చేస్తామని అనేకసార్లు వల్లించిన కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి తదితర 11 డిమాండ్లతో ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల ఆందోళన కొనసాగుతోంది. రైతు నాయకుడు జగ్జిత్‌సింగ్ దల్లేవాల్ నవంబరు 26వ తేదీన నిరాహార దీక్ష చేపట్టి నెలరోజులు గడిచిపోయినా కేందప్రభుత్వ పెద్దల్లో కనీస చలనం లేకపోవటం శోచనీయం. ఎండనక వాననక ఆరుగాలం చెమటోడ్చి కష్టించే అన్నదాతలకు ప్రకృతి వైపరీత్యాలతో ఎదురయ్యే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. వాటికి అదనంగా దళారుల మోసాలు, మార్కెట్ ధర పతనాలు, రవాణా భారాలూ చేరి, కష్టాలూ కన్నీళ్లే దిగుబడులుగా వ్యవసాయాన్ని వ్యయభరితంగా మార్చేశాయి. ఈ దుర్భర స్థితి నుంచి రైతును రక్షించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కష్టాలను మరింత పెంచుతు న్నాయి తప్ప, భరోసాగా నిలవటం లేదు. మోసకారి విధానాలతో అన్నదాతల ఉసురు పోసుకోవటం పాలకులకు పరిపాటిగా మారింది. రైతు దేశానికి వెన్నెముక అంటూ ఉపన్యాసాలు ఊదరగొట్టే ప్రభుత్వాలు ఆ వెన్నెముకను కర్కశంగా విరిచేసే చేతలకు తెగిస్తున్నాయి. చేసిన శ్రమకు, ఉత్పత్తికి కనీసంలో కనీసంగా ఖరీదు కట్టటం అనేది ఒక సాధారణ న్యాయం. కానీ, ఈ సాధారణ న్యాయం దశాబ్దాల తరబడి రైతులకు అందటం లేదు. పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్న అంశానికి చట్టబద్ధత కల్పించటం ఇంకా ఎండమావిగానే ఉంది. వ్యవసాయరంగం సంక్షోభం నుంచి బయటపడటానికి గతంలో స్వామినాథన్ కమిషన్ కొన్ని సిఫార్సులు చేసింది. పంటలకు మద్దతు ధరను ఇవ్వాలని, సింగిల్ యూనిట్ ప్రాతిపదికన పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని, రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని, మార్కెట్ సదుపాయాలు పెంచాలని సూచనలు చేసింది. దశాబ్దం క్రితం వరకూ అధికారంలోకి రాక ముందు బిజెపి బలంగా వినిపించిన ఎన్నికల వాగ్దానాల్లో ఇవన్నీ ఉన్నాయి. గద్దెనెక్కాక ఆ హామీలను ఆవలకు విసిరేసి, రైతులకు పంగనామాలు పెట్టే పనికి సమాయత్తమైంది! ఉన్న రాయితీలను తీసేసి, మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి, కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే దుస్సాహసానికి ఒడిగట్టింది. వాటిని వెనక్కి తీసుకోవాలని లక్షలాదిమంది రైతులు నెలల తరబడి, ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక పోరాటం చేశారు. తప్పని పరిస్థితుల్లో మోడీ క్షమాపణలు చెప్పి, ఆ చట్టాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ, ఆ తరువాత ఈ మూడేళ్లలో రైతులను ఉద్ధరించే చర్య ఒక్కటంటే ఒక్కటీ చేపట్టలేదు. ఏడాదికి మూడు విడతలుగా విదిల్చే రూ.6 వేల సహాయాన్నే గొప్ప ఉపకారంగా మోడీ పరివారం చెప్పుకుంటోంది. అలాంటి అరకొర విదిలింపులతో దేశ వ్యవసాయ రంగానికి ఒరిగేది ఏమీ ఉండదు. రైతు సమస్యలపై అధ్యయనం చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇటీవల విడుదల నివేదిక కూడా దీనినే స్పష్టం చేస్తోంది. కనీస మద్దతు ధరకు గ్యారంటీ, రుణమాఫీ, పిఎం కిసాన్ నిధుల రెట్టింపు, బ్జడెట్లో వ్యవసాయరంగ వాటా పెంపు వంటి ప్రతిపాదనలు చేసింది. మోడీ ప్రభుత్వం తాను చెప్పుకుంటున్నట్టు రైతులకు ఇప్పటికే చాలా మేళ్లు చేసివుంటే- కొత్తగా ఈ ప్రతిపాదనలు ఎందుకు? రైతాంగం పట్ల కత్తి కట్టినట్టు వ్యవహరించే ధోరణికి బిజెపి ప్రభుత్వం ఇకనైనా స్వస్తి పలకాలి. రైతుల న్యాయమైన డిమాండ్లను తక్షణం నెరవేర్చాలి.భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే ఉదారవాద ఆర్థిక విధానాలను విడనాడాలి. రైతు నిశ్చింతగా ఉండటానికి, వ్యవసాయ రంగం నిలబడటానికి ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలి. వీటి విషయంలో ఖచ్చితమైన నిబంధనలు రావాలి. అప్పనంగా రైతుల న ఉంచి భూములను లాక్కోవడం, వారికి అరకొరగా విదిల్చడం చేస్తున్నారు. మద్దతు ధరలు, ఎరువుల విధానం, మార్కెట్ల బలోపేతం వంటివన్నీ సక్రమంగా జరగాలి. భూములను అప్పనంగా గుంజుకునే విధానం పోవాలి. లాఠీఛార్జీలు చేయడం, వారిని రోడ్డెక్కించే బరితెగింపు పనులు ఇకముందు సాగకుండా చూడాలి. పారిశ్రామిక వేత్తలకు భూములు కావాలంటే బహిరంగ వేలంలో కొనుగోలు చేసుకునేలా కఠిన చట్టాలు తీసుకుని రావాలి. ఇలా చేస్తే తప్ప అన్నదాత మనుగడ సాగదు.

# ఇది 'కోతల' ప్రభుత్వం



***ఎకరాకు 15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పుతారా?***

***అసలు కాంగ్రెస్ రైతులకు అదనంగా చేసిన సాయమేముంది?***

***ఎడాదిపాటు ఎగ్గొట్టిన రైతు భరోసా సొమ్ముతో పోలిస్తే ఇంకా రైతులు నష్టపోయినట్లే కదా?***

***రుణమాఫీ, రైతు భరోసా సహా రైతులకు ఇచ్చిన హామీల అమలులో అన్నీ కోతలేనా?***

***ఆర్థిక పరిస్థితి తెలిసే పుట్టెడు హామీలిచ్చారు కదా?***

***ఇందిరమ్మ పాలనంటే ఇంటింటా మోసం చేయడమేనా?***

***కేబినెట్ నిర్ణయాలపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఫైర్....***

**హైదరాబాద్ జనవరి 04:**
"ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పేరుతో రైతులకు ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం దుర్మార్గం. దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం, ఆ తరువాత ప్రజలను దారుణంగా మోసం చెయ్యడం కాంగ్రెస్ డీఎన్ఏ లోనే ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో "కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం" పేరుతో విడుదల చేసిన మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలకు, నేడు ముఖ్యమంత్రి చేసిన ప్రకటనకు పొంతనే లేదు. ప్రతి రైతుకు, కౌలు రైతుకు ఎకరానికి రూ.15 వేలు చొప్పున, వ్యవసాయ కూలీలకు రూ.12 వేల చొప్పున రైతు భరోసా సొమ్ము చెల్లిస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. కానీ నేడు అందుకు భిన్నంగా రూ.12 వేలు మాత్రమే ఇస్తానని ప్రకటించడమంటే రైతులను దగా చేయడమే.
ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. అయినప్పటికీ ఏడాదిపాటు రైతు భరోసా చెల్లించకుండా ఎగ్గొట్టారు. ఆలస్యమైనా ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటారని, గత ఏడాది చెల్లించాల్సిన బకాయి కూడా చెల్లిస్తారని ఆశించిన రైతులకు పూర్తి నిరాశే ఎదురైంది. 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పేరుతో రైతు భరోసా బకాయి చెల్లించకపోగా, ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన రైతు భరోసా హామీకి సైతం తూట్లు పొడిచి ఇందిరమ్మ అభయ హస్తమంటే... భస్మాసుర హస్తమని నిరూపించారు.
నేడు రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను పరిశీలిస్తే... కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అదనంగా నయాపైసా కూడా సాయం చేయలేదని తేటతెల్లమైంది. ఎందుకంటే ఎగ్గొట్టిన ఏడాది రైతు భరోసా బకాయి మొత్తాన్ని విభజించి ఏటా రెండేసి వేల రూపాయల చొప్పున రాబోయే నాలుగేళ్లకు జోడించి చెల్లించాలనుకుంటున్నారే తప్ప రైతులకు అదనంగా ఒరగబెట్టిందేమీ లేదు. ఇంకా చెప్పాలంటే గతంతో పోలిస్తే కాంగ్రెస్ పాలనలో ఎకరాకు మరో రూ.2 వేల రూపాయలు రైతులు నష్టపోయినట్లయింది.
కౌలు రైతులకు, భూమిలేని వ్యవసాయ కూలీలకు సైతం రైతు భరోసా ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి వ్యవసాయ కూలీలను పూర్తిగా విస్మరించడం అన్యాయం. 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఎంత మంది రైతులకు ఎంత మొత్తాన్ని చెల్లిస్తారు? అట్లాగే ఎంత మంది కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు రైతు భరోసా సొమ్ము చెల్లిస్తారో ప్రకటించకపోవడం విడ్డూరం. సీఎం ప్రకటనను చూస్తుంటే.... 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పేరుతో రైతు బంధు లబ్దిదారుల సంఖ్యలో భారీగా కోత విధించాలనుకుంటోంది. ఇప్పటికే రుణమాఫీ పేరుతో కోతలు పెట్టారు. అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని, సన్న వడ్లకే బోనస్ ను పరిమితం చేశారు. అది కూడా కొంత మంది రైతులకే బోనస్ చెల్లించారు. 46 లక్షల మంది రైతులకు 'రుణమాఫీ' చెల్లిస్తామని 22 లక్షల మందికిపైగా రైతులకు ఎగ్గొట్టారు. రైతు సంక్షేమ ప్రభుత్వమంటే కోతలు విధించడమేనా? ఇందిరమ్మ పాలనంటే ఇచ్చిన మాట తప్పడమేనా?
100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఏడాదిపాటు తూట్లు పొడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండో ఏడాదిలోనైనా వాటిని పూర్తిస్తాయిలో అమలు చేయకపోవడం అన్యాయం. మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు నెలనెల రూ. 2500 రూపాయలు, తులం బంగారం, స్కూటీ ఇస్తామని తెలంగాణ ఆడబిడ్డలను నిండా ముంచారు. వృద్దులు, వితంతవులకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామని చెబితే ఏడాదిగా ఎదురుచూస్తున్న అవ్వాతాతల నోట్లో మట్టికొట్టారు. రూ.5 లక్షల భరోసా కార్డు ఇస్తారని ఎదురుచూస్తున్న విద్యార్థులకు ఎగనామం పెట్టారు. నెలానెలా రూ.4 వేల భృతి ఇస్తారని, 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తారని ఎదురు చూస్తున్న నిరుద్యోగులను నడిరోడ్డున పడేశారు. ఇల్లులేని పేదలందరికీ జాగా తోపాటు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చి పేదల బతుకులను బజారున పడేశారు.
ఓట్ల కోసం అందరినీ వాడుకుని అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రైతులకు ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా సొమ్ము ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో అతి త్వరలోనే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి గారి నాయకత్వంలో ఆందోళన కార్యక్రమాలను ఉధ్రుతం చేసి కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచుతాం.



## ఆ క్యారెక్టర్‌లో జీవించాలన్నది నా డ్రీమ్ : మీనాక్షి చౌదరి

'పోలీస్ క్యారెక్టర్‌లో నటించాలన్నది నా డ్రీమ్. ఎప్పటి నుంచో అవకాశం కోసం ఎదురుచూస్తున్నా. కెరీర్ ఆరంభంలోనే ఇలాంటి పాత్ర లభించడం ఆనందంగా ఉంది' అని చెప్పింది మీనాక్షి చౌదరి. అనతికాలంలోనే తెలుగు అగ్ర కథానాయికల్లో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ నటించిన తాజా చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. వెంకటేష్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్ రాజు నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకొస్తున్నది. ఈ సందర్భంగా శుక్రవారం మీనాక్షి చౌదరి పాత్రికేయులతో మాట్లాడింది. తాను ఇప్పటివరకు కామెడీ జోనర్ సినిమా చేయలేదని, తొలిసారి ఈ తరహా పాత్రలో నటించడం కొత్త అనుభూతినిచ్చిందని తెలిపింది. ఇందులో తాను యాక్షన్ సీక్వెన్స్ కూడా చేశానని, ఆ ఎపిసోడ్స్‌ను ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తారని చెప్పింది. 'పోలీస్ పాత్ర కోసం ఎలాంటి రిఫరెన్స్ తీసుకోలేదు. మా నాన్న ఆర్మీ ఆఫీసర్ కాబట్టి వారి బాడీ లాంగ్వేజ్, మేనరిజమ్స్ మీద అవగాహన ఉంది. నేను కూడా లేడీ పోలీసుల తాలూకు కొన్ని విషయాలను సేకరించాను' అని చెప్పింది. వెంకటేష్ వంటి సీనియర్ నటుడితో కలిసి నటించడం ఆనందంగా ఉందని, ఆయన ఎప్పుడూ ప్రశాంతగా కనిపిస్తారని, కామెడీ టైమింగ్ అద్భుతంగా ఉంటుందని మీనాక్షి చౌదరి పేర్కొంది. గత ఏడాది సంక్రాంతికి 'గుంటూరు కారం'తో ప్రేక్షకుల్ని పలకరించానని, ఈ ఏడాది 'సంక్రాంతికి వస్తున్నాం'లో భాగమయ్యానని, ఈ పండగ తనకు కలిసొచ్చిందని ఆనందం వ్యక్తం చేసింది. ప్రస్తుతం నవీన్ పొలిశెట్టితో ఓ సినిమా చేస్తున్నానని, మరో రెండు చిత్రాలను త్వరలో ప్రకటిస్తానని మీనాక్షి చౌదరి తెలిపింది.




## బ్రిటీష్ అవార్డులకు భారతీయ సినిమా

భారతీయ దర్శకురాలు పాయల్ కపాడియా దర్శకత్వంలో వచ్చిన 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్' చిత్రం ఇప్పటికే పలు అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్‌లో సత్తాచాటిన విషయం తెలిసిందే. ఇప్పటికే కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌తో పాటు గోల్డెన్ గ్లోబ్స్ పురస్కారాలకు నామినేట్ అయిన ఈ చిత్రం తాజాగా బాఫ్టా (బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్) అవార్డులలో కూడా సత్తా చాటింది. బాఫ్టా 2025లో ఉత్తమ దర్శకుడి విభాగంతో పాటు బెస్ట్ ఒరిజినల్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ ఫిల్మ్ నాట్ ఇన్ ఇంగ్లీష్ విభాగాల్లో ఈ చిత్రం నామినేట్ అయ్యింది. ఈ విషయాన్ని బాఫ్టా అధికారికంగా ప్రకటించింది. విజేతల జాబితాను ఈ నెల 15న వెల్లడించనున్నారు అకాడమీ నిర్వహాకులు. ముంబయి నర్సింగ్ హెూమ్‌లో పనిచేసే కేరళకు చెందిన ఇద్దరు నర్సుల కథ ఆధారంగా వచ్చిన ఈ చిత్రం గతేడాది జరిగిన ప్రతిష్ఠాత్మక 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక గ్రాండ్ ప్రిక్స్ అవార్డును గెలుచుకుంది. మరోవైపు ఈ సినిమాను చూసిన అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ప్రశంసలు కురిపించాడు. మరోవైపు ఈ చిత్రం డిస్నీ ం హాట్ స్టార్ వేదికగా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది.



## త్రివిక్రమ్‌తో తరువాత ఆ దర్శకుడితో అల్లుఅర్జున్..?

పుష్ప-2'తో బాక్సాఫీస్ రికార్డులన్నింటినీ చెడుగుడు ఆడేశాడు బన్నీ. త్రివిక్రమ్‌తో చేయబోయే ఆయన నెక్స్ట్ సినిమాపై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ఈ ఏడాది మిడిల్‌లో ఈ సినిమా మొదలు కానున్నదని చిత్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ ప్రకటించారు. ఇదిలావుంటే.. ఈ సినిమా తర్వాత మరో సినిమాను కూడా ఓకే చేసే పనిలో ఉన్నారు అల్లు అర్జున్. ఇటీవలే దర్శకుడు కొరటాల శివ.. బన్నీని కలిసి ఓ కథ వినిపించారని విశ్వసనీయ సమాచారం. త్రివిక్రమ్‌తో చేయబోయే సినిమా వచ్చే ఏడాది చివర్లో విడుదల అంటున్నారు. ఇక కొరటాలకు 'దేవర-2' ఉండనే ఉంది. ఈ రెండు సినిమాలు పూర్తవ్వగానే ఈ నయా ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుందని సమాచారం. మరి బన్నీ కోసం కొరటాల ఎలాంటి కథను తయారు చేశారో, ఈ సినిమా నిర్మించేదెవరో.. తదితర విషయాలు తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే..



## హృతిక్ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్..!

ఎన్టీఆర్ ప్రస్తుతం బాలీవుడ్‌లో 'వార్ 2' చేస్తున్న విషయం తెలిసిందే. హృతిక్ రోషన్‌తో కలిసి ఆయన నటిస్తున్న ఈ చిత్రాన్ని అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్నది. ఇదిలావుంటే.. ఈ సినిమాపై బీటౌన్‌లో ఆసక్తికరమైన ఓ వార్త చక్కర్లు కొడుతున్నది. వివరాల్లోకెళ్తే.. ఈ సినిమాలో తారక్ ద్విపాత్రాభినయం చేస్తున్నారట. ఎన్టీఆర్ రెండు పాత్రలూ ఒకదానితో ఒకటి పోరాడతాయని తెలుస్తున్నది. ఈ కథలో ఇదే హైలైట్ అని సమాచారం. కథ రీత్యా ఇందులో హృతిక్ కంటే ఎన్టీఆర్‌కే ఎక్కువ ప్రాధానత్య ఉంటుందని బాలీవుడ్ కోడై కూస్తున్నది. అయితే.. బాలీవుడ్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాలో తమ హీరోని తక్కువ చేసుకోవడం జరిగే పనికాదని, అలాగని తెలుగు రాష్ట్రాల్లో తారక్ వల్ల వచ్చే భారీ బిజినెస్‌ని కూడా తక్కువ అంచనా వేయకూడదని బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇందులో నిజానిజాలు తెలియాలంటే ఈ ఏడాది ఆగస్ట్ 14 దాకా ఆగాల్సిందే.



## శ్రీవారిని దర్శించుకున్న జాన్వీకపూర్

### లడ్డూ తింటున్న ఫొటోలు వైరల్

అలనాటి అందాల తార శ్రీదేవి తనయ, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్‌కు దైవభక్తి ఎక్కువన్న విషయం తెలిసిందే. ఖాళీ సమయం దొరుకుతే చాలు తిరుమలలో వాలిపోతుంటుంది. ముఖ్యంగా పుట్టినరోజు, సినిమా రిలీజ్‌లు, పండుగలు వంటి ప్రత్యేక సందర్భాల్లో వెంకన్న ఆశీస్సుల కోసం తిరుమల కొండకు వెళుతుంది. స్నేహితులు, బంధువులతో కలిసి ఏడుకొండలవాడిని దర్శించుకుంటుంది. తాజాగా ఇవాళ కూడా జాన్వీ వెంకన్నను దర్శించుకుంది. కొత్త ఏడాది సందర్భంగా స్నేహితుడు శిఖర్ పహారియాతో కలిసి శనివారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో శ్రీవారి సేవలో పాల్గొంది. ఆలయానికి చేరుకున్న జాన్వీ కపూర్‌కు తితిదే అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి దర్శనం సందర్భంగా జాన్వీ కపూర్ సంప్రదాయ లంగాఓనీలో ఎంతో అందంగా కనిపించింది. తిరుమల విజిట్‌కు సంబంధించిన ఫొటోలను జాన్వీ తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేసింది. అందులో తిరుమల లడ్డూను తింటున్న ఫొటో ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.



## ఎటెళ్లాలో అర్థం కాక...రుక్మిణి వసంత్

కథానాయిక రుక్మిణి వసంత్‌కు సంబంధించిన ఆసక్తికరమైన వార్త ఒకటి శాండిల్‌వుడ్‌లో బాగా హల్‌చల్ చేస్తున్నది. వివరాల్లో కెళ్తే.. ఈ ముద్దుగుమ్మ ఇటీవలే ఎన్టీఆర్-ప్రశాంత్‌నీల్ సినిమాకు సంబంధించిన అగ్రిమెంట్‌లో సంతకం చేసింది. తమ సినిమా పూర్తయ్యేంతవరకు మరో సినిమా చేయకూడదని ఒప్పందం సారాంశం. ఇదిలావుంటే.. దీనికంటే ముందే 'కాంతార-2'కు కూడా సైన్ చేసింది. ఈ సినిమా అయ్యేంతవరకూ మరో సినిమా చేయకూడదని రిషబ్‌శెట్టి ఒప్పందం. దానిక్కూడా ఓకే అనేసి, అడ్వాన్స్ అందుకుంది. ఈ రెండు సినిమాలకే కాక, చిన్నాచితకా సినిమాలక్కూడా ఓకే చెప్పిందట. ఈ సినిమాలన్నీ ఈ ఏడాదే షూటింగ్స్ జరుపుకోనున్నాయి. దాంతో తీసుకున్న డబ్బుల్ని వెనక్కి ఇవ్వలేక, ఎటెళ్లాలో అర్థం కాక, బోనులో చిక్కుకున్న ఎలుకలా ఉక్కిరిబిక్కిరి అవుతున్నదట ఈ అందాల భామ. ఓ ప్లానింగ్ లేకుండా అగ్రిమెంట్లపై సంతకాలు చేసినందుకు అటు ప్రశాంత్‌నీల్, ఇటు రిషబ్‌శెట్టి ఈ ముద్దుగుమ్మపై కోపంగా ఉన్నారట. మరి ఈ సమస్యల నుంచి రుక్మిణి ఎలా బయటపడుతుందో చూడాలి. ప్రస్తుతం ఈ వార్త కర్ణాటక సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com